

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ గురువారం 23-7-87 సంపుటం : 74 సంచిక : 113 పుటలు : 8 వెల : 90 పైసలు



ముందు మీ సంగతి తేల్చండి : ఎన్టీఆర్‌కు జలగం డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 22:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తనపై వచ్చిన అశ్రితపక్షపాతం, అధికార యంత్రాంగ దుర్వినియోగం అరోపణలు అసత్యాలని నిరూపించుకోవటానికి దర్యాప్తును ఎదుర్కోవాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు కోరారు.

లోపాలు, యితర రక్షణ వ్యవహారాం అరోపణలలో ప్రధాని శ్రీ రాజీవ్ తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని శ్రీ ఎన్టీఆర్ చేసిన డిమాండ్ తనకు ''హాస్యాస్పదం''గా కనిపించిందని శ్రీ జంగం అన్నాడు.

''ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జరుగుతున్న చర్చలను గమనిస్తున్న వారెవరికైనా శ్రీ ఎన్.టి.ఆర్. తెలుగుదేశం ప్రభుత్వం ఎంత ''స్వచ్ఛం''గా వున్నాయో తెలుస్తుంది. తె.దే. ప్రభుత్వంపై అశ్రిత పక్షపాతం, కులతత్వం, అనీతిఅరోపణలులేకుండా ఒక్కరోజు గడవటం లేదు''. అని ఆయన అన్నాడు.

రాష్ట్ర శాసనసభ సభ్యులు పంపకాలు పెట్టిన ఒక ప్రకటనలో తెలుగుదేశం ప్రభుత్వం ఒక ప్రత్యేక ''కులం'' పట్ల పక్షపాతంతో వ్యవహరించిన సందర్భాలు, ప్రయోజనం పొందిన వారి పేర్లు, వారు పొందిన లాభాలు బయట పెట్టారని శ్రీ వెంగళరావు అన్నారు.

అలాగేఒక 'ప్రత్యేకకులం' ప్రయోజనంకోసం అధికార దుర్వినియోగానికి పాల్పడిన సందర్భాలను కూడా వారు వెల్లడించారని రాష్ట్ర పి.సి.సి. (ఐ) అధ్యక్ష పదవికూడా నిర్వహిస్తున్న శ్రీ జలగం తెలిపాడు.

''శ్రీ ఎన్టీఆర్ తన, తన కుటుంబ సభ్యుల ప్రయోజనంకోసం హైదరాబాద్‌లో పెద్దఎస్టేట్ కొనుగోలు చేయటం, తన స్టూడియోలు, సినిమా హాళ్ళకు ప్రయోజనాలు కలిగించటం కోసం నియమ నిబంధనాలను మార్చటంలో 'రికార్డు' సృష్టించాడు.

శ్రీఎన్టీఆర్ తన అధికార నివాసాల కోసం 'కుటీరాలు' నిర్మించటం, వాటిలో సౌకర్యాల కోసం లక్షల కొద్దీ రూపాయల ప్రభుత్వధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడు. ఈ తతంగం అంతా ''కుటీర పరిశ్రమ''లా సాగుతోందని ఆయన పేరు పొందారు''అని శ్రీ జంగం అన్నాడు.

''కేంద్ర ప్రభుత్వం యిచ్చిన లైసెన్సులతో రాష్ట్రంలో పరిశ్రమలుస్థాపించదలచిన పారిశ్రామికులలోఒక 'ప్రత్యేక కులం' వారు మాత్రమే లాభంపొందుతున్నారు'' అని శ్రీ జలగం అరోపించాడు.

పక్షపాతం విడనాడి సభాసంఘాన్ని నియమించండి

హైదరాబాద్, జూలై 22 :

నీరుకొండ సంఘటనపై సభా సంఘ నియామకానికి అంగీకరించిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్ దౌచవరం సంఘటనపై సభాసంఘ నియామకానికి తిరస్కరించటం పక్షపాత ధోరణిని వ్యక్తంచేస్తోందని రాష్ట్ర జనతా అధ్యక్షుడు, ఎం. పి. శ్రీ బాబుల్‌రెడ్డి విమర్శించారు.

దౌచవరం సంఘటనలో జోక్యం కలదనే అరోపణలున్న డా. శివప్రసాదరావును హోంమంత్రిగా నియమించినందున సి.బి.సి.ఐ.డి దర్యాప్తు నిష్పాక్షికంగా జరగటం సాధ్యంకాదనియూ సంఘటనపైగూడా సభా సంఘ నియామకానికి అంగీకరించాలనిశ్రీ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్‌ను ఒక ప్రకటనలో కోరాడు.

300 మంది రైలు ప్రయాణీకుల దోపిడీ

దన్‌బాద్, జూలై 22 :

ముసుగులు వేసుకున్న 30 మంది బందిపోటుల ముఠా 300 మంది రైలు ప్రయాణీకులను నిలువు దోపిడీ చేసింది.

రివాల్వర్లు, యితర ఆయుధాలు ధరించిన బందిపోట్లు జార్ఖండ్ మౌర్య ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. రైలు ధంతాద్, రాదాగావ్ మధ్య వుండగా అలారమ్ చైను లాగి అపివేశారు. దరిమిలా బయటకు దుముకుతూ పాపన నాలుగు సెకండ్ క్లాస్ బోగీలోకి, ఒక ఫస్టుక్లాస్ బోగీలోకి ప్రవేశించి 30 నిముషాలసేపు ప్రయాణీకుల వద్ద వున్న నగదూ నట్రా యథేచ్ఛగా దోచుకున్నారు. ఇంతలో కొందరు బందిపోట్లు రైలు ఇంజనులోకి ఎక్కి డ్రయివరును, అసిస్టెంట్ డ్రయివర్లను క్రిందకు త్రోసివేశారు. వారిని గార్డు ఎస్.ఆర్. గల్హాట్రాను రివాల్వర్‌కు గురిపెట్టి బెదిరించి నేలపై ఒక చోట నిలబెట్టారు.

దొంగలను ప్రతిఘటించిన 50 మందికి పైగా ప్రయాణీకులు గాయపడ్డారు.

రాష్ట్రంలో 'వజ్రాలవేట'

హైదరాబాద్, జూలై 22 :

రాష్ట్రంలో వజ్రాలు దొరికే అవకాశాలను పరిశీలించటానికి యత్నాలు ప్రారంభమైనాయి.

అనకతపురం జిల్లా వజ్రకరూర్, లక్కచరం, కర్నూలు జిల్లా బనగానిపల్లె, రాచెర్ల, అలియాబాద్, గుంటూరు కృష్ణా జిల్లాలలోని కృష్ణానది గర్భాలలోనూ వజ్రాలు దొరికే అవకాశాలపై పరిశీలనలు జరిపిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, గనుల మంత్రి శ్రీ వర్సెగౌడ అసెంబ్లీలో చెప్పాడు. వీటికోసం వాణిజ్యపరంగా గనుల లీజు యివ్వలేదని ఆయన అన్నాడు. 'జాతీయ వజ్ర పథకం' క్రింద పరిశోధనలో కొద్దిపాటిసంఖ్యలో రాష్ట్రంలో వజ్రాలు దొరికాయని ఆయన తెలిపాడు.

జైల్‌సింగ్ మారనున్న ఇల్లు

న్యూఢిల్లీ, జూలై 22 :

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ యీనెల 25న పదవీ విరమణచేశాక నెం. 4 సర్క్యులర్‌రోడ్‌పై వున్న బీహారు ఎం.పి. మాదురిసింగ్ భవనంలోకి మారుతారని తెలిసింది. అది చాణక్యపురి ప్రాంతంలో వున్నది.

అది రెండతస్థుల భవనం. చాణక్యపురి పోలీసు స్టేషను సమీపాన వున్నది. ఒక మూలమలుపులో అప్రోచ్‌రోడ్డున అనుకొని ఉన్నది. భద్రతదృష్ట్యా కూడా యిది వీలుగా వుంటుందని భావిస్తున్నారు. ఆయన పొడుగున వుంటున్న బాడు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ షీలాదీక్షిత్, విదేశాంగ శాఖ మాజీకార్యదర్శి శ్రీ వెంకటేశ్వరన్ శ్రీమతి మాధురి సింగ్ కూడుకు పెండ్లి యీ నెల ప్రారంభంలో జరిగింది. అప్పుడు రాష్ట్రపతి కూడుకు వెళ్లింది. భవనం చూసి ముచ్చట పడింది. త్యాగరాజ్ మార్గ్‌లోని ఒకే అంతస్థు భవనం కంటే యిదే బాగుందని అభిప్రాయపడింది. అది నాలుగు పడక గదుల బంగళా.

శ్రీమతి సింగ్ యిక త్యాగరాజ్ మార్గ్‌లో నెం. 11 బంగళాకు మారుతారు అమె కుమార్తె శ్రీమతి సోనియా సింగ్ ఇంతవరకు తమకు అధికార వర్తమానం రాలేదని చెప్పారు. రాష్ట్రపతి యిక్కడకు వస్తారని మాత్రం తెలిసివచ్చాయి. అయితే 25 తేదీకి త్యాగరాజ్ మార్గ్‌లో వున్న భవనానికి మారుతున్నట్లు చెప్పారు.

''ఇది మార్చిడి'' అని ఆమె చెప్పింది. 1980నుంచి సర్క్యులర్ రోడ్ భవనంలోనే శ్రీమతి మాధురి సింగ్ వుంటున్నారు.

ఈ భవనంపక్క కేంద్ర పి.డబ్ల్యు.డి. ఇంజనీర్లు హడావిడిగా నిర్విరామంగా పనులు సాగిస్తున్నారు. మేడగులు దిద్దుతున్నారు. వరండాలపక్క, కాపిడర్‌లపక్క పెయింటింగ్ చేయిస్తున్నారు.

ప్రహరీ గోడల ఎత్తు పెంచుతున్నారు. దాని మీద తీగెలతో కంచె వేయిస్తున్నారు. త్యాగిరాజ మార్గ్ భవనం పక్క కూడా పనులు జోరుగా సాగుతున్నాయి. రెండేళ్ల క్రితం ఎం. పి. శ్రీమతి మియామూనా సుల్తాన్ భవనం ఖాళీ చేసి వెళ్లాక ఎవరూ అందులో పుల్లీ ప్రవేశించలేదు. అది పాతకాలపు మూడు బెడ్‌రూంల బంగళా. ఆఫీసు పనికి ఒక గది విడిగా వున్నది. నీరు, విద్యుచ్ఛక్తి లేవు.

సర్క్యులర్ రోడ్ భవనం నువిరాంపులువనది. చాలా అందంగా వున్నది కూడా. మొదటి అంతస్థుపై మూడుగదులున్నాయి. క్రిందిఅంతస్థులో పడకగది, డ్రాయింగ్, భోజనాలగదులు వున్నాయి. లాన్స్ చాలా పెద్దవి.

పదవీ విరమణ చేశాక రాష్ట్రపతి ఎక్కడుంటారు అనే విషయమై పూహాగానాలు సాగుతూ వచ్చాయి. కర్నాటక, హర్యానా, గోవా తదితర రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ నివాసం యిస్తామన్నారు.

హోం, పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖలతో సంప్రతించాక చాలా పున్నత స్థాయిలో యీ నిర్ణయం జరిగిందని తెలిసింది.

వివాదం విషయంలో రిపైరయ్యే రాష్ట్రపతికి వరుసక్రమ ప్రాధాన్యంలో నాలుగవ స్థానం లభిస్తుంది. పదవిలో వున్నరాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి యీ ముగ్గురికీ వరుసక్రమంలో ప్రాధాన్యం లభిస్తుంది.

నీరుకొండపై సభాసంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

గుంటూరుజిల్లా నీరుకొండ గ్రామంలో ఈ నెల 15న జరిగిన దాడిని గూర్చి పర్యాప్తు జరిపేందుకు సభా సంఘాన్ని నియమించాలన్న ప్రతిపక్షం డిమాండ్‌ను ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తిరస్కరించాడు.

శాసనసభలో బుధవారం సభ నియమావళిలోని 304వ నిబంధన క్రింద వివిధ పార్టీలకు చెందిన 47 మంది సభ్యులు ఈ విషయాన్ని ప్రస్తావించి జరిగిన చర్చకు ముఖ్యమంత్రి జవాబిస్తూ ఈ సంఘటనపై న్యాయ విచారణకు బదులు ఆ గ్రామంలో శాంతి సామరస్యాలను నెలకొల్పి ప్రజలలో విశ్వాసం కలిగించడానికి సభాసంఘాన్ని నియమిస్తామని తెలిపాడు.

ఈ దాడి సందర్భంగా 14మందిలో 12 మందిని అరెస్ట్ చేసి, 302సెక్షను క్రింద కేసుపెట్టారనీ, దొమ్మికేసులో 5గురిని అరెస్ట్ చేశామని ముఖ్యమంత్రి తెలిపాడు.

ఒక వర్గంవారిని పోషించడం తమ ప్రభుత్వ అలవాటు కాదనీ, అన్నివర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని అయన అంటూ, అవకాశం వచ్చింది సమీకరణ అని కులాలపేరుతో అరాచకాలు చేయడం సమంజసంకాదని ఆయన అన్నాడు.

తమ అనుభవం ప్రకారం కేవలం ఒక వర్గంవారు దౌర్జన్యంగా వ్యవహరించారని చెప్పడానికి వీలులేదనీ, ఉభయ పక్షాలలో అన్ని వర్గాలవారు ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పాడు. నేరస్తులంపట్ల ప్రభుత్వం పక్షపాత బుద్ధితో వ్యవహరించదని ఆయన స్పష్టం చేశాడు.

ఆ గ్రామాన్ని సందర్శించిన కొందరు ఊరుకోకుండా ప్రత్యేకంగా కాంప్‌లుపెట్టి విభేదాలను ఎక్కువ చేయడం శోచనీయమని ముఖ్యమంత్రి అన్నాడు.

తాము న్యాయానికి తలవంచుకున్నందు వల్లనే ఈ సంఘటనపై న్యాయ విచారణకు ఆదేశించామని శ్రీరామారావు తెలిపాడు.

సభా నియమావళిలోని 304వ నిబంధన క్రింద ఈ విషయాన్ని సర్వశ్రీ వి. రాంభూపాల్‌చౌదరి, ఆర్. చెంగారెడ్డి, ఎం. ఓంకార్, సి. విఠల్‌రెడ్డి, వి. శ్రీరాములు, ఎ. నరేంద్ర, సి. హెచ్. విద్యాసాగరరావు, బి. బాల్‌రెడ్డి, వి. కైపాల్, వి. ధర్మారావు, బి. దుర్గాప్రసాదరావు, ఎం. బాగారెడ్డి, డి. శ్రీపాదరావు, పి. రామయ్య, పి. వెంకటపతి, ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు, సి.హెచ్. రాజేశ్వరరావు, డి. చినమల్లయ్య, ఎం.బి. చౌహాన్, వి. నారాయణరావు, సి.హెచ్. జయరాంబాబు, షహ్మద్‌ఖాన్, ఎన్. కృష్ణమూర్తి, పై.ఎన్. రాజశేఖరరెడ్డి, బి. అచ్యుతకుమార్, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, డి.కె సమరసింహారెడ్డి, జె. సి. దివాకరరెడ్డి, వి. మోహనరంగారావు, ఎం.వి. మైసూరారెడ్డి, ఎస్.

(మిగతా 2 వ పేజీలో)

స్వార్థబుద్ధితోనే అసమ్మతివాదం : రాజీవ్ ఆగ్రహం

న్యూఢిల్లీ, జూలై 22:

కాంగ్రెస్ (ఐ) పార్టీ అసమ్మతి వాదాన్ని ప్రధాని, పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ తీవ్రంగా దుయ్యబడుతూ కొందరు పార్టీవాదం స్వార్థపరత్వమే దీనికి కారణమని విమర్శించారు.

కాంగ్రెస్ (ఐ) కార్యనిర్వాహకవర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. అట్టడుగుస్థాయిలో పార్టీ చైతన్యరహితమై, ప్రజా సమస్యలను పట్టించుకొని పరిస్థితులు ఏర్పడిన సమయంలో వ్యక్తులలో స్వార్థపరత్వం పెచ్చరిల్లిందని ఆయన అన్నారు.

పార్టీనుండి శ్రీయుతులు వి. పి. సింగ్, అరుణ్‌నెహ్రూ, అరిఫ్ మహమ్మద్‌ఖాన్, వి.పి. శుక్లాలను బహిష్కరించిన విధ్యయాన్ని యీ సమావేశం నిర్ధారించిందని పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు సావల్‌కిషోర్‌శర్మ, జి.కె. మూపనార్ తెలిపారు.

పార్టీ విస్తృత ప్రయోజనాలదృష్ట్యా యీనలుగురు పార్లమెంటు సభ్యులను బహిష్కరణ వాంఛనీయమని సమావేశం ఏకగ్రీవంగా అభిప్రాయపడిందని శ్రీ శర్మ చెప్పాడు.

వీరు నలుగురికి యిప్పటికే అత్యధిక అవకాశాలు యిచ్చారని, వీరిని ఎన్నడో పార్టీనుండి సాగనంపి ఉండవలసిందని సమావేశం అభిప్రాయపడింది.

బహిష్కరణ అనంతరం నలుగురు ఆనుపక్షిత్వం వున్నవైతిరి వల్ల వారి ఉద్దేశాలు స్పష్టంగా బయటపడుతున్నాయని, దేశాన్ని అవ్యవస్థ పాలు చేసే అంతరంగిక శక్తులతోపాటు వీరు కలవుతున్నారనే అనుమానం నిజమైందని కార్యనిర్వాహక సభ్యులు విమర్శించారు.

పార్టీ ఆర్థిక విధానాలను బట్టితంగా అమలుచేయాలని పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ ఏన్నికల కార్యక్రమాన్ని బారుచేసే సంఘం అధ్యక్షుడు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ తన నివేదికను సమర్పించారు.

1988 జనవరి నాటికి పార్టీ ఎన్నికల కార్యక్రమం పూర్తికావాలని ప్రధానితో సహా సభ్యులందరూఅన్నారు. పార్టీ విధానాలు,కార్యక్రమాలపై చర్చ జరగాలని శ్రీ రాజీవ్ సూచించారు.

ఇంతవరకూ శ్రీ వి.పి. సింగ్ బహిష్కరణ పట్ల మౌనంగా వున్న పార్టీ వృద్ధనాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠి యీ సమావేశంలో ఆచర్యను సమర్థించాడు.

అయినా అయన శ్రీ సింగ్ బహిష్కరణ పట్ల అసంతృప్తిగా వున్నట్లు తెలుస్తోంది.

ఈ సమావేశం ముందే జరిగివుంటే తాను యీ బహిష్కరణను వ్యతిరేకించి వుండేవాడినని, అయితే యిప్పుడు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ యీ నిర్ణయాన్ని చేయటం వల్ల దానిని సమర్థిస్తున్నానని శ్రీ కమలాపతి త్రిపాఠి అన్నాడు. శ్రీ రాజీవ్‌కు పూర్తి సహకారం అందించాలని అయన పార్టీ కార్యకర్తలను కోరాడు.

పశ్చిమ బెంగాల్ విభజన ప్రశ్నేలేదు

విడిగా గోర్ఖాలాండ్ ఏర్పాటుకోసం పశ్చిమ బెంగాల్‌ను విభజించే ప్రశ్నే లేదని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ జి.ఎన్.ఎల్.ఎఫ్. ప్రతినిధి వర్గానికిస్పష్టం చేశారు.

శ్రీ పీషింగ్ నాయకత్వాన 45 మంది సభ్యులు గల ప్రతినిధివర్గం శ్రీ రాజీవ్‌గాంధిని కలుసుకుంది. తమ కోర్కెలతో ఒకవినతిపత్రాన్నివారు ప్రధానికి సమర్పించారు.

విడిగా రాష్ట్రమును ఏర్పాటు చేయకుండా మా నిజమైన యిబ్బందులను పరిష్కరించడం సాధ్యమని ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ ప్రతినిధివర్గానికిచెప్పారు. దౌర్జన్యాలను విజ్ఞానవంతంగా అయన వారికి సంతోషకూడా యిచ్చాడు.

జి.ఎన్.ఎల్.ఎఫ్. ప్రతినిధివర్గంలో ప్రధాని సమావేశం జరిపినప్పుడు అక్కడ దేశీయాంగ మంత్రి శ్రీ బూటా సింగ్ కూడా వున్నారు.

ప్రతినిధి వర్గంవారి వినతి పత్రాన్ని కేంద్రం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరిశీలిస్తాయని శ్రీ రాజీవ్ గాంధి హామీ యిచ్చారు.

వినతి పత్రంలోని అంశాలపై దేశీయాంగ శాఖతో విపరమైన చర్చలు జరపవలసిందిగా కూడా అయన ప్రతినిధి వర్గానికి సూచించాడు. జి.ఎన్.ఎల్.ఎఫ్. కోర్కెలలో అభివృద్ధికి సంబంధించిన అంశాలు, రాజకీయ, సాంస్కృతిక విషయాలు వున్నాయి గనుక వాటి పట్లను బెంగాల్ ప్రభుత్వంలో కూడా చర్చలు జరపాలని ప్రధాని అన్నారు. పరిష్కారాన్ని కనుగొనడానికి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు తప్పనిసరిగా అవసరమన్నారు.

దేవరపరం సంఘటనపై అసెంబ్లీలో గలభా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

గుంటూరుజిల్లా దేవరపరం గ్రామంలో జూన్ 26న కాంగ్రెస్ కార్యకర్తలపై జరిగిన దాడినిగూర్చి విచారణ జరిపేందుకు సభా సంఘాన్ని నియమించాలన్న ప్రతిపక్షం డిమాండ్‌ను ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తిరస్కరించాడు.

శాసనసభలో బుధవారం సభ నియమావళిలోని 304వ నిబంధన క్రింద వివిధ పార్టీలకు చెందిన 47 మంది సభ్యులు ఈ విషయాన్ని ప్రస్తావించి జరిగిన చర్చకు ముఖ్యమంత్రి జవాబిస్తూ ఈ సంఘటనపై న్యాయ విచారణకు బదులు ఆ గ్రామంలో శాంతి సామరస్యాలను నెలకొల్పి ప్రజలలో విశ్వాసం కలిగించడానికి సభాసంఘాన్ని నియమిస్తామని తెలిపాడు.

ఈ దాడి సందర్భంగా 14మందిలో 12 మందిని అరెస్ట్ చేసి, 302సెక్షను క్రింద కేసుపెట్టారనీ, దొమ్మికేసులో 5గురిని అరెస్ట్ చేశామని ముఖ్యమంత్రి తెలిపాడు.

ఒక వర్గంవారిని పోషించడం తమ ప్రభుత్వ అలవాటు కాదనీ, అన్నివర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని అయన అంటూ, అవకాశం వచ్చింది సమీకరణ అని కులాలపేరుతో అరాచకాలు చేయడం సమంజసంకాదని అయన అన్నాడు.

తమ అనుభవం ప్రకారం కేవలం ఒక వర్గంవారు దౌర్జన్యంగా వ్యవహరించారని చెప్పడానికి వీలులేదనీ, ఉభయ పక్షాలలో అన్ని వర్గాలవారు ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పాడు. నేరస్తులంపట్ల ప్రభుత్వం పక్షపాత బుద్ధితో వ్యవహరించదని ఆయన స్పష్టం చేశాడు.

ఆ గ్రామాన్ని సందర్శించిన కొందరు ఊరుకోకుండా ప్రత్యేకంగా కాంప్‌లుపెట్టి విభేదాలను ఎక్కువ చేయడం శోచనీయమని ముఖ్యమంత్రి అన్నాడు.

తాము న్యాయానికి తలవంచుకున్నందు వల్లనే ఈ సంఘటనపై న్యాయ విచారణకు ఆదేశించామని శ్రీరామారావు తెలిపాడు.

సభా నియమావళిలోని 304వ నిబంధన క్రింద ఈ విషయాన్ని సర్వశ్రీ వి. రాంభూపాల్‌చౌదరి, ఆర్. చెంగారెడ్డి, ఎం. ఓంకార్, సి. విఠల్‌రెడ్డి, వి. శ్రీరాములు, ఎ. నరేంద్ర, సి. హెచ్. విద్యాసాగరరావు, బి. బాల్‌రెడ్డి, వి. కైపాల్, వి. ధర్మారావు, బి. దుర్గాప్రసాదరావు, ఎం. బాగారెడ్డి, డి. శ్రీపాదరావు, పి. రామయ్య, పి. వెంకటపతి, ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు, సి.హెచ్. రాజేశ్వరరావు, డి. చినమల్లయ్య, ఎం.బి. చౌహాన్, వి. నారాయణరావు, సి.హెచ్. జయరాంబాబు, షహ్మద్‌ఖాన్, ఎన్. కృష్ణమూర్తి, పై.ఎన్. రాజశేఖరరెడ్డి, బి. అచ్యుతకుమార్, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, డి.కె సమరసింహారెడ్డి, జె. సి. దివాకరరెడ్డి, వి. మోహనరంగారావు, ఎం.వి. మైసూరారెడ్డి, ఎస్. విఠల్‌రెడ్డి-ఎస్.ఇంద్రసేనారెడ్డి సభా నియమావళిలోని 304ఎ నిబంధన క్రింద ప్రస్తావించారు.

అదే జిల్లాలో నీరు కొండ గ్రామం సందర్శించిన ముఖ్యమంత్రి దేవరపరం గ్రామం సందర్శించక పోవడం, కనీసం జిల్లా కలెక్టర్ గూడా ఆ గ్రామం రాక పోవడం పట్ల ఈ అంశంపై చర్చలో పాల్గొన్న సభ్యులు అక్షేపణ తెలిపారు.

ఈ అంశంపై సర్వశ్రీ ఎ. దర్మారావు, కె. వెంకటపతి, వి.హెచ్. రాజేశ్వరరావు, ఎన్. ఇంద్రసేనారెడ్డి, సి. నర్సిరెడ్డి కె. అచెన్న, చర్చలో పాల్గొనగా, సర్వశ్రీ మహమ్మద్‌ఖాన్, జయరాంబాబు, రాఘవరెడ్డి సమరసింహారెడ్డి, బాగారెడ్డి, విద్యాసాగరరావు, రాజశేఖరరెడ్డి అనుబంధ ప్రశ్నలు వేశారు.

హోంమంత్రిపై వచ్చిన కేసులను విచారణ కానివ్వండి అయన దోషి కాదని రుజువు కానివ్వండి. ఆయనపై ప్రభుత్వం కేసులను ఎందుకు ఉపసంహరించుకున్నదు. అని బి.జె.పి నాయకుడు శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు ప్రశ్నించాడు.

ఎవరూ చట్టానికి అతీతులుకారు అని ముఖ్యమంత్రి అన్నాడు.

దేవరపరం సంఘటనను వివిధ పార్టీలకు చెందిన సర్వశ్రీ ఎం. బాగారెడ్డి, ఎ.దర్మారావు, సి.హెచ్. జయరాంబాబు, డి.కె.సిపరసింహారెడ్డి, జె.చిత్తరంజన్‌దాస్ ఆర్.రామయ్య, ఎం.రాజమోహన్‌రెడ్డి, ఆర్.రాంభూపాల్‌రెడ్డి, బి. దుర్గాప్రసాద్‌రావు, ఆర్.బెంగారెడ్డి, పి.నర్సిరెడ్డి, ఎన్.రాఘవరెడ్డి, పి.వెంకటపతి, బి. వెంకటేశ్వరరావు, ఎం.వి.మైసూరారెడ్డి, శ్రీజి.ప్రతాపరెడ్డి- జె.సి.దివాకరరెడ్డి డి.శ్రీపాదరావు, వి. రాంభూపాల్‌చౌదరి, ఎన్. సాంబయ్య, మహమ్మద్‌ఖాన్, కె.అచెన్న, సి.హెచ్.రాజేశ్వరరావు, సి.విఠల్‌రెడ్డి-ఎస్.ఇంద్రసేనారెడ్డి సభా నియమావళిలోని 304ఎ నిబంధన క్రింద ప్రస్తావించారు.

అదే జిల్లాలో నీరు కొండ గ్రామం సందర్శించిన ముఖ్యమంత్రి దేవరపరం గ్రామం సందర్శించక పోవడం, కనీసం జిల్లా కలెక్టర్ గూడా ఆ గ్రామం రాక పోవడం పట్ల ఈ అంశంపై చర్చలో పాల్గొన్న సభ్యులు అక్షేపణ తెలిపారు.

ఈ అంశంపై సర్వశ్రీ ఎ. దర్మారావు, కె. వెంకటపతి, వి.హెచ్. రాజేశ్వరరావు, ఎన్. ఇంద్రసేనారెడ్డి, సి. నర్సిరెడ్డి కె. అచెన్న, చర్చలో పాల్గొనగా, సర్వశ్రీ మహమ్మద్‌ఖాన్, జయరాంబాబు, రాఘవరెడ్డి సమరసింహారెడ్డి, బాగారెడ్డి, విద్యాసాగరరావు, రాజశేఖరరెడ్డి అనుబంధ ప్రశ్నలు వేశారు.

సభా సంఘం ఏర్పాటుకు ఎన్టీఆర్ తిరస్కృతి

నాథాయణరావు సభను అర్థాంతరంగా వేసేటికి, వాయిదా వేశాడు.

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీరామారావు ఈ సంఘటనపై జరిగిన చర్చకు జవాబిస్తూ, ఆ గ్రామంలో అదిమండి ఇంత వరకు జరిగిన సంఘటలన్నింటిని సి.బి.సి.ఐ.డి.చే విచారణ జరిపిస్తామని ప్రకటించాడు. దేవరపరంలో జరిగిన సంఘటన అనంతరం ప్రతిపక్షాల నాయకులు సమావేశమైన తర్వాత శ్రీదాబుల్‌రెడ్డి ఆ పార్టీలో తరపున ప్రభుత్వానికి వ్రాసినలేఖలో ఈసంఘటనపై సి.బి.సి.ఐ.డిచే విచారణ జరిపించమని కోరారనీ, ఆ ప్రకారమే విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి పదేపదే చెప్పాడు.

దేవరపరంలో అగ్రవర్ణాలవారే రెండు వర్గాలుగా చీలిపోయి కక్షలో దాడి జరుపుకొన్నారనీ, ప్రతిపార్టీకి అక్కడ మద్దతుదారులు వున్నారనీ, చెల్లడికావు గనుక శాసనసభాసంఘాన్ని నియమించాలని ప్రతిపక్షంవారు పదేపదే కోరినప్పటికీ ముఖ్యమంత్రి వారి కోర్కెను త్రోసిపుచ్చాడు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. కె. సమరసింహారెడ్డి మాట్లాడుతూ, ఆ గ్రామంలో దెబ్బలుతిన్నవారు గ్రామం విడిచి పారిపోగా, నేరం చేసినవారు దాహాటంగా గ్రామంలో తిరుగుచున్నప్పటికీ ప్రభుత్వం కన్నుమూసుకు కూర్చున్నదని విమర్శించాడు. ఈ దాడిలో నష్టపోయిన అస్తిఎంత? ఈ దాడి కోసం వినియోగించబడుతున్న ఆయుధాలు ఎవరివి? దానిని స్వాధీనంచేసుకొన్నారా? అని శ్రీ రెడ్డి పదేపదే లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి మూటిగా సమాధానం చెప్పకపోవడంతో కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు.

1987 మార్చి 24న కాంగ్రెస్‌వాడు సైవిధంగా విజ్ఞప్తి చేయడం కూడా జరిగింది.

ఒక దశలో శ్రీ పైమూరారెడ్డికి, సభాపతికి మధ్య వాగ్వివాదం జరిగింది. ''మాట్లాడవద్దని'' సభాపతి శ్రీ రెడ్డిని ఆదేశించాడు.

ముఖ్యమంత్రి ఇచ్చిన సమాధానంలో దేవరపరంలో మార్చి 24న గడ్డివాములు తగులబెట్టగా పని కేసులు నమోదుచేసినట్లు చెప్పాడు. 26వ తేదీ సంఘటనలో 11 మందిని అరెస్టుచేశారన్నారు. ఎవరినీ విడుదల చేయడం జరుగలేదని ఆయన చెప్పాడు.

శాసనసభ్యులే మంత్రులుగా ఎన్నకోబడతారనీ, శ్రీ శివప్రసాద్ లష్కరను బట్టి మంత్రి పదవి ఇచ్చామనీ, అయినప్పటికీ ఎవరూ న్యాయానికి అతీతులు కారనీ, న్యాయబద్ధంగా విచారణ జరుగుతుందనీ, ఎవరో కేసులు పెడతారనీ, తీర్పువస్తే ప్రభుత్వం అరోపిస్తుందని అన్నాడు.

ఈ సందర్భంలో ఎం. పి. శ్రీ బాబుల్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ సంఘటనపై సభాసంఘ నియామకానికి అంగీకరించిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్ దౌచవరం సంఘటనపై సభాసంఘ నియామకానికి తిరస్కరించటం పక్షపాత ధోరణిని వ్యక్తంచేస్తోందని రాష్ట్ర జనతా అధ్యక్షుడు, ఎం. పి. శ్రీ బాబుల్‌రెడ్డి విమర్శించారు.

దౌచవరం సంఘటనలో జోక్యం కలదనే అరోపణలున్న డా. శివప్రసాదరావును హోంమంత్రిగా నియమించినందున సి.బి.సి.ఐ.డి దర్యాప్తు నిష్పాక్షికంగా జరగటం సాధ్యంకాదనియూ సంఘటనపైగూడా సభా సంఘ నియామకానికి అంగీకరించాలనిశ్రీ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్‌ను ఒక ప్రకటనలో కోరాడు.

కువైట్ న

విద్యుత్‌బోర్డు బకాయిలు 2 మాసాలలో వసూలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22.

విద్యుచ్ఛక్తి బోర్డు కు రావలసిన బకాయిలను రెండు నెలలలో పరి వసూలు చేయాలని బోర్డును ఆదేశాలు ఇవ్వాలని స్పీకర్ శ్రీజి. నారాయణరావు బుధవారంనాడు శాసనసభలో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎన్. రాజారెడ్డిని ఆదేశించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయం చర్చకు వచ్చినప్పుడు ఆయన ఈవిధంగా ఆదేశించారు. బోర్డుకు వెంటనే ఆదేశాలు ఇస్తామని మంత్రి తెలిపారు.

సి.పి.ఎం. సభ్యుడు శ్రీజి.వెంకయ్య ప్రభృతులు అడిగిన ప్రశ్నకు తొలుత శ్రీరాజారెడ్డి సమాధానం ఇస్తున్నప్పుడు రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి జోక్యం చేసుకుంటూ 1986 డిసెంబర్ వరకు బోర్డుకు 153కోట్ల రూపాయిలు బకాయిలు రావలసి ఉందని చెప్పారు.

ఇందులో 80కోట్ల రూపాయలు బకాయిలు కోర్టు లిటిగేషన్లలో ఉన్నాయని 7 కోట్ల రూపాయలు స్థానిక సంస్థల బకాయిలు అని చెప్పారు.

ఈ బకాయిలు వెల్లింపుకు స్థానిక సంస్థలకు ఆదేశం ఇస్తామని కోర్టు లిటిగేషన్లలోలేని మొత్తాన్ని రాబట్టుకొనేందుకు విద్యుత్ బోర్డుకు రెవెన్యూ రికవరీ చట్టంకింద ఉండే అధికారాలను దత్తం చేశామని తెలిపారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ దాగారెడ్డి అడిగిన ప్రశ్నకు విద్యుత్ మంత్రి శ్రీ రాజారెడ్డి సమాధానమిస్తూ, లక్షకు పైగా బకాయి ఉన్నవారి ఆధారా ప్రకటిస్తామని వారికి విద్యుత్ సరఫరా ఆపు చేస్తామని చెప్పారు.

ఎ.పి. కార్బయిడ్ 16కోట్లు, గరిమిడిలోని పెట్రోఎల్లాయిస్ 3.5 కోట్లు హిందూస్తాన్ జింక్ 15 కోట్లు, ఆంధ్రా షుగర్స్ 5కోట్లు, భద్రాచలం పేపర్ మిల్లు 2.5కోట్లమేరకు బకాయిపడ్డాయని తెలిపారు.

ఈ ప్రశ్న చేసి సంవత్సరమైందని కోర్టు లిటిగేషన్లలోలేని 73 కోట్ల రూపాయల వసూలుకు ఏ చర్యలు తీసుకున్నారని బి.జె.పి. సభ్యుడు శ్రీ నరేంద్ర ప్రశ్నించారు.

మున్సిపల్ ఉపాధ్యాయులకు నూతన వేతనాలు

హైదరాబాద్, జూలై 22 :

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాల్టీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పి.ఆర్.సి. 86 ఘాతన వేతనాలు అమలు చేయుటకుగాను జి.ఓ. 288 నేరా (8)లో తెల్పిన ప్రకారంగా కాట్యుటరీ-నోటిఫికేషన్ విద్యాశాఖనుండి జి.ఓ. 178 విడుదల చేసిందని మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ మాడ్వు దాలకృష్ణమ్మ ఒక ప్రకటనద్వారాతెలియ చేశారు.

మునిసిపల్ ఉపాధ్యాయులు వెంటనే తమ వేతనాలు పొందుటకు మునిసిపల్ కమీషనర్లు సత్వర చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ దాలకృష్ణమ్మ విజ్ఞప్తి చేశారు.

లంచం పుచ్చుకున్న అధికారుల పట్టివేత

హైదరాబాదు, జూలై 22 :

రంగారెడ్డి జిల్లా గడ్డిఅన్నారంలో భూనికల కొందలు శాఖ అధికారులు, రామవరెడ్డి డి. నరసయ్య, అపెండర్ యాదగిరి హైదరాబాదు స్కేల్ మెయింటినెన్స్ సర్వీసెస్ ప్రతినిధి శ్రీ సయిద్ సవీదర్‌రకావద్ద నుంచి లంచాలు తీసుకుంటుండగా ఎ.సి.బి. అధికారులకు పట్టుబడ్డారు.

గుర్తుపెట్టిన నోట్లు వారివద్ద నుంచి రాబట్టారు. వారి ప్రేరేపణ మేరకు 'ఫెనోర్ జాలిన్' పెస్టుచేయగా వారు ఆ నోట్లు తీసుకున్నట్లు తేలింది. వారిని అరెస్టు చేయగా వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలకు వుత్తర్వు చేశారు.

హైదరాబాదులో జాపనీస్ ఫెస్టివల్

హైదరాబాద్, జూలై 22 :

టోకియోకు చెందిన సకాకిదార నృత్య బృందం సెప్టెంబరు 3వ యిక్కడ నృత్య సంగీత ప్రదర్శనలు యిస్తుంది. జపాన్ ఫెస్టివల్ వేడుకలలో యిది భాగం. ఈ విషయం ఫెస్టివల్ సంఘం కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

జపాన్ రాయబారి శ్రీ ఎతిరోనోడా మద్రాసులో కాన్సల్ జనరల్ శ్రీ నోబోరుయమాటా మాజీవిదేశాంగమంత్రి శ్రీ యోషినపరావు యీ పుష్పవాలో పాల్గొంటారు.

నీరుకొండపై సభాసంఘం

(1 వ పేజీ తరువాయి)

సాంబయ్య, కె.పి. కొండారెడ్డి, ఏ. జనార్దనరెడ్డి, మహమ్మద్‌రజబ్‌అలీ, జి. మల్లేష్, జి. బుచ్చెయ్య చౌదరి, ఎ. సత్యనారాయణ, యు. వెంకటేశ్వర్లు, పై. వెంకట్రావు, ఆర్. దామోదరరెడ్డి, సి. నర్సిరెడ్డి, యు.సాంబయ్య ఎన్. నరసింహారెడ్డి, ఎం. ఎస్. ఎస్. కోదేశ్వరరావు, మహమ్మద్ అమానుల్లాఖాన్, ఎన్. ఇంద్రసేనారెడ్డి ప్రస్తావించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ దాగారెడ్డి మాట్లాడుతూ ముందుగా వేసుకొన్న పథకం ప్రకారం ఈ దాడి జరిగిందని ఆరోపించారు. ఈ దాడిలో మాజీ మంత్రి శ్రీకోదేశ్వరరావుకు సంబంధం లేదనీ, ఆయన సోదరులు ఈ దాడికి నాయకత్వం వహించారని ఆక్కడ తమకు చెప్పినట్లు శ్రీ రెడ్డి చెప్పారు. నిందితులు ఆగ్రామంలో తిరుగుతున్నారనీ, ఎవరనీ అరెస్ట్ చేయలేదని ఆయన అంటూ, నిందితులకు శిక్ష పడకుండా ఉండడానికే న్యాయవిచారణ కారణభూతమవుతుందన్నారు.

గత ఆరు సంవత్సరాలుగా ఆ గ్రామంలో విద్వేషాలు ఉండగా ప్రభుత్వ యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిద్రపోయిందని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు ప్రశ్నిస్తూ ఈ సంఘటనపై దర్యాప్తు జరిపేందుకు అఖిల పక్ష సభా సంఘాన్ని నియమించాలని డిమాండ్ చేశారు.

సి.పి.ఎం. నాయకుడు శ్రీ సర్రా రాఘవరెడ్డి మాట్లాడుతూ అరేళ్ళుగా అక్కడ ఘర్షణలు జరుగుచుంటే ఈ దాడి జరక్కుండా నివారించేందుకు చర్యలు తీసుకోవందుకు పోలీసులను ఎందుకు శిక్షించరాదని ప్రశ్నించారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలనీ, ఈ సంఘటన దర్యాప్తుకు సభా సంఘం నియమించాలని ఆయన కోరారు.

హరిజనులు, బలహీన వర్గాలపై జరుగుచున్న దాడులను ఖండిస్తూ ఈ సంఘటనపై దర్యాప్తుకుసభా సంఘాన్ని నియమించాలని బి.జె.పి. నాయకుడు శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు,జనతా నాయకుడు శ్రీ సి. నర్సిరెడ్డి, ఆ మానుల్లాఖాన్(మిజ్లిస్), ఎం. సి. పి. ఐ. నాయకుడు శ్రీ ఎం. ఓంకార్‌డిమాండ్ చేశారు.

శ్రీ కోదేశ్వరరావు మాట్లాడుతూ, తన స్వగ్రామంలో జరిగిన ఈ సంఘటన పట్ల పశ్చాత్తాపం తెలుపుతూ సిగ్గుతో, అవమానంతో క్రుంగిపోయిన్నానన్నారు. 1981లో జరిగిన పంచాయత్ ఎన్నికల నుండి ఆ గ్రామంలో ఒకవర్గంపై మరో వర్గం దాడులుచేసుకోవడం జరుగుతూ వస్తున్నదనీ, ఈ మధ్య జరిగిన దాడితో తమ కుటుంబ సభ్యులకుగానీ, సోదరులకుగానీ ఎటువంటి సంబంధంలేదని చెప్పారు.

ఈ సంఘటనపై సభాసంఘంనియమించాలనీ, ఆ సంఘం అక్కడివివిధ కులాల ప్రజలమధ్య సామరస్య సాధనకు కృషి చేసేదిగా ఉండాలని శ్రీ కోదేశ్వరరావు కోరారు.

ఆర్టీసీలో సమ్మెల నిషేధం

హైదరాబాద్, జూలై 22 :

ఈ నెల 18నుండి 6నెలలపాటు ఆర్టీసీలో సమ్మెలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది.

సభలు-సమావేశాలు

రవీంద్ర భారతిలో సాయంకాలం 6-30కి కిరాయికిట్టాలో - హిందీ నాటిక శ్రీ ఎస్.వి.రావూప్ బృందంచే.

* * *

రెడ్డి మహిళా కళాశాల ఎదురుగా మహర్షి చేతనా జ్ఞాన సంస్థలో సాయంత్రం గం. 6-30 నిలకు భావాతీత ధ్యానంపై ఉపన్యాసం.

పుల్లయ్య నాయుడు మృతికి సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22 :

నగర కాంగ్రెస్ (ఐ) కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. పుల్లయ్యనాయుడు మరణంపట్ల ఏసిసి (ఐ) కార్యదర్శి శ్రీ మండలివెంకటకృష్ణారావుఒకప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శ్రీ నాయుడు పేదలకు సేవ చేసే సాంఘిక కార్యకర్త అని శ్రీ మండలి నివాళులర్పిస్తూ, ఆ ఘన కుటుంబ సభ్యులకు సానుభూతిని ఈ ప్రకటనలో తెలిపారు.

ట్రాఫిక్ డి.సి.పి. నూతన ప్రయోగం

హైదరాబాద్, జూలై 22 :

ట్రాఫిక్ నిబంధనలను ప్రజలకు తెలియజేయడానికి ట్రాఫిక్ డి. సి. పి. శ్రీ వ్యాస్ శనివారం ఉదయం నూతన ప్రయోగం చేశారు.

"రెడ్" మీన్స్ స్టాప్ అని, గ్రీన్ సిగ్నల్‌పడితే పోవచ్చని, డాంట్‌టేక్ ఓవర్ టేక్ అని, హెల్మెట్లు విధిగా ధరించాలనే ట్రాఫిక్ నిబంధనల వ్రాతలున్న అట్టలను పాఠశాల బాలబాలికల చేత ప్రదర్శింపచేశారు. అసెంబ్లీ ఎదుగా గన్‌పార్క్‌వద్ద గల చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ పడిన వెంటనే విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిలిచివున్న మోటారు వాహనాల డ్రయివర్లకు చూపించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్నంతా ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ వ్యాస్ స్వయంగా అక్కడే నిలబడి జరిపించారు.

చౌరస్తా నలువైపులా కూడా చాలాబాలికలు తెల్లని దుస్తులు దరించి నిబంధనలు వ్రాసివున్న అట్టలను ప్రదర్శించారు.

విద్యార్థినీ విద్యార్థులు గీతాంజలి పాఠశాలకు చెందిన వారు. దీనిని అందరూ ఆసక్తిగా గమనించారు.

(కం)

ఉ. 7-30 ఉదయపు ప్రసారాలు
మ. 12.45, 4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా. 6-30 భాగ్యదర్శిని
6-55 మహిళల కార్యక్రమం
7-10 యువజన కార్యక్రమం
7-20 కుటుంబ సంక్షేమం
7-30 వార్తలు
7-40 తప్పు-ఒప్పు-సీరియల్
8-10 చిత్రలహరి

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 ఆమ్రిత-సీరియల్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 వాల్ తోడి గడ్‌వర్డ్
10-20 స్పోర్ట్సు స్పెషల్
11-15 ముఖ్య వార్తలు

ఆర్థిక వ్యవస్థలోని ఉత్పాదనా శక్తులను పటిష్టం చేసుకోవాలి

న్యూఢిల్లీ: జూలై 22 :

"దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో శక్తివంతమయినది. ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నది. క్రమశిక్షణలో దీక్షతో తగు ప్రయత్నాలు చేసి వనరులను వినియోగించుకోవాలి," అని శ్రీ రాజీవ్ గాంధి వుద్బోధించారు.

ఆర్థిక సంపాదకుల మూడు రోజుల సమావేశం ప్రారంభిస్తూ శ్రీ రాజీవ్ మన ఆర్థిక వ్యవస్థలో కొన్ని బలహీనతలు కూడా వున్నాయన్నారు.

"ఆర్థిక వ్యవస్థలోని పుత్పాదనా శక్తులను పునఃపటిష్టం చేసి శక్తివంతము, స్వయంపోషకము అయిన దేశంగా రూపొందించుకొనే మన లక్ష్యాన్ని సాధించవలసి వున్నది. అరవ ప్రణాళిక ప్రారంభ కాలంలో దుర్భర దారిద్రస్థితిలో 48శాతం జనాభా వుండేది. ఏడవ ప్రణాళిక మొదలయ్యేనాటికి యిది 37శాతానికి తగ్గింది. 8వ ప్రణాళికనాటికి 25 శాతం వుంటుందని అంచనా.

ఋణాల వాయిదాల చెల్లింపు ఆందోళన కలిగిస్తున్నది. చాలా వర్ధమాన దేశాలు యిదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయినా మనదేశం ఎలాగో నెట్టుకు రాగలదు".

హాస్టల్ అడ్మిషన్లలో అనవసర జాప్యం

హైదరాబాద్, జూలై 22 :

రాష్ట్రంలోని వివిధ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులను చేర్చుకోవడంలో కారణంలేకుండా విపరీతమైన జాప్యం జరుగుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ అర్. కృష్ణయ్య విమర్శించారు. పాఠశాలలు తెరిచి నెలగడిచినా ఇంతవరకు విద్యార్థులు జాబితాలను తయారు చేసి, వసతి గృహాలకు పంపలేదని ఆయన తెలిపారు. సెలక్షన్ కమిటీని రద్దుచేసి, దరఖాస్తులుపంపిన విద్యార్థులందరినీ హాస్టళ్ళలో చేర్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సకాలంలో అడ్మిషన్లు లభించనందున విద్యార్థులు, విద్యార్థినులు పలు కష్టాలకు లోనవుతున్నారని ఆయన అన్నారు. కొన్ని హాస్టళ్ళలో అధికారులు అడ్మిషన్లు ఇవ్వడానికి వీరి విద్యార్థులను లంచం అడుగుతున్నారని కొన్ని చోట్ల సర్పంచులు తమకు వచ్చిన విద్యార్థులకు హాస్టళ్ళలో వసతి కల్పించి మిగిలిన పేదవిద్యార్థులను అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని హాస్టళ్ళలో అన్యాయాలను అరికట్టాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎరాడి ట్రిబ్యునల్ పరిధి ఉల్లంఘించ లేదు

న్యూఢిల్లీ, జూలై 22 :

పంజాబ్, హర్యానా, రాజస్థాన్, రాష్ట్రాలకు మధ్య రవీ-బియాస్ జలాల పంపిణీకి సంబంధించి ఎరాడి ట్రిబ్యునల్ తన విచారణ పరిధిని అతిక్రమించినట్లుగా వచ్చిన ఆరోపణలను జలవనరుల మంత్రిత్వ శాఖ వర్గాలు ఖండించాయి.

వైద్య విధాన పరిషత్ కమీషనర్‌గా ఎల్.ఎన్.రావు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22 :

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమీషనర్‌గా డాక్టర్ ఎల్. నరహరిరావును నియమించడానికిరాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

వైద్య విధాన పరిషత్ కమీషనర్ పదవికి శ్రీ లక్ష్మణ్‌రావు రాజీనామా చేయడంవల్ల శ్రీ ఎల్. ఎన్. రావును కమీషనర్‌గా నియమించాలని ప్రభుత్వం భావించిందనీ, ఈ మేరకు త్వరలోనే గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుందని తెలిసింది.

ఇటీవల అనుపద్రవ సూపరింటెండెంట్ల బదిలీలు నిరసనగా ఉస్మానియా అనుపత్రి సూపరింటెండెంట్‌గా వున్న డా॥ రావు తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసినదే!



హనుమంతరావు ప్రభృతులపై లాఠీఛార్జి; అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22 :

తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో హరిజనులపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆరోపిస్తూ ముఖ్యమంత్రి నివాసం వద్ద నిరసన ప్రదర్శనజరిపిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావునూ, మరికొందరు యువజనకాంగ్రెస్ కార్యకర్తలను ఆదివ్ పోలీసులు అరెస్టు చేశారు.

పెంచిన మన్నులకు, హెల్మెట్లకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రినివాసంవద్ద శ్రీహనుమంతరావు తన అనుచరుడతోవచ్చి ప్రదర్శన జరిపాడు. పోలీసులు సైతం ఈ అకస్మాత్ ప్రదర్శనను ఊహించలేక పోయాడు. అనేంటనే వారు స్వల్పంగా లాఠీచార్జిజరిపారు.

"ఎన్టీఆర్ డౌన్‌డౌన్" "ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న తెలుగుదేశం డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపిన శ్రీహనుమంతరావుపై, ఆయన అనుచరులపై పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. సుమారు 50 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసికున్నారు.

హనుమంతరావు తదితరుల విడుదలకు ఆందోళన

హైదరాబాద్, జూలై 22 :

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ రామారావు నివాసం ముందు హెల్మెట్ల విషయంలో రర్నా చేస్తున్న కాంగ్రెసు నాయకుడు శ్రీ హనుమంతరావును గన్‌పౌండ్రీ కార్పొరేటర్ డి. మోహన్‌లోపాటు అరెస్టుచేసిన 30 మంది యువజన కాంగ్రెస్(ఐ) కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని లేనట్లయితే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని కాంగ్రెస్ కార్పొరేటర్లు శ్రీ అమర్‌నాథ్, ముఖేష్‌లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

(కం)

పేరేచర్ల ఫాక్టరీ కాలుష్యం: ప్రభుత్వ వైఫల్యంపై ప్రతిపక్షాల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22:

గుంటూరుజిల్లా పేరేచర్లలోకాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకొని జయలక్ష్మి కాటన్ అండ్ అయిల్ ప్రొడక్ట్ ఫాక్టరీపై చర్య తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం గురించి బుధవారంనాడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు నిశితంగా విమర్శించారు.

కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీ సి. హెచ్. జయరాంబాబు ప్రభృతులు అడిగిన ప్రశ్నకు అటవీశాఖమంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు సమాధానం ఇస్తూ ఫాక్టరీనుంచి వెలువడే మురుగు నీరు గుంటూరు కాల్వకు నిర్మించిన కల్వర్టు ఎగువ భాగంలో అప్పుడప్పుడు కలుస్తుందేదని చెప్పారు.

ఈ మురుగునీటి కాల్వనుమూసి వేయాలని కాలుష్యాన్ని తుద్దిచేసే యంత్రాలు పని తీరును మెరుగుపరచడానికి వీలుగా వాటిని ఆధునీకం చేయాలని ఆ ఫ్యాక్టరీని కోరారని చెప్పారు. అయితే కాలుష్య నిరోధక మండలి సలహా ప్రకారం ఫ్యాక్టరీ వారు సూచించిన ఏ చర్యలు తీసుకోలేదని అందువల్ల జల కాలుష్య నివారణ చట్టంలోని 33వ విభాగం కింద మండలి చర్యలు ప్రారంభించిందని వివరించారు. మంత్రి సమాధానం తర్వాత శ్రీ జయరాంబాబు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ఈ విషయం సభలో పావధాన తీర్మానం రూపంలో వచ్చిందని, అయినప్పటికీ ఫ్యాక్టరీపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంటున్నదని అన్నారు. ఈ మడుగునీరు ప్రమాదకరమైనదే అది పారిన చోట గడ్డి కూడా మొలవదని కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ ఎస్. సాంబయ్యఅన్నారు.

ఫ్యాక్టరీపైన ఒకసారి మేజిస్ట్రేట్ కోర్టులో కేసు పెడితే సాంకేతిక కారణాల వల్ల స్వీకరించలేదని మళ్ళీ త్వరలో కేసు పెడతామని మంత్రి తెలిపారు. సభ్యులు ప్రశ్నలకు సమాధానమిస్తూ వాతావరణ కాలుష్య నివారణ చట్టం కింద అధికారాలు కేంద్రానివేనని ముఖ్యమంత్రి పదేపదే ఉత్తరాలురాస్తే చివరకు1986కేంద్రం చట్టం చేసిందని ఈ చట్టానికి సంబంధించిన అధికారాలను రాష్ట్రానికి త్వరలో ఇచ్చే సూచనలు ఉన్నాయని, 1986, 1974 చట్టాలకు రాష్ట్ర స్థాయిలో సవరణ చేసుకోవాలని సూచించారని ఆయన చెప్పారు.

ఈ ఫ్యాక్టరీలోని ముడుగు నీటి వల్ల ఏర్పడుతున్న కాలుష్యంవల్ల పశువులు కూడా చనిపోతున్నాయని గత నాలుగైదేళ్లుగా ఈ సమస్యవుందని సి.పి.ఎం. సభ్యుడు శ్రీ వెంకటపతి అన్నారు. అధికార పార్టీ సభ్యుడు శ్రీ వడ్డె రంగారావు మంత్రి సమాధానంపట్ల అసంతృప్తిని ప్రకటించారు. అధికారాలు లేవని ఉసుకోకూడదని ఉన్న అధికారాల ఆధారంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

కేంద్రం అనుమతిలేనిదే చర్యలు తీసుకోలేం

కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీమహ్మద్ జానీ మాట్లాడుతూ కాలుష్య నివారణకు చర్యలు తీసుకోకపోతే ఈ ఫ్యాక్టరీని మూసివేయిస్తామని ముఖ్యమంత్రి సంవత్సరం కింద అన్నారని ప్రస్తావించారు. అప్పుడే సభలోనికివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ రామారావు కాలుష్య నివారణకు తగిన అధికారాలు ఇవ్వాలని గత రెండేళ్ళుగా కేంద్రాన్ని అడుగుతున్నామని అయినప్పటికీ కేంద్రం అనుమతించడం లేదని అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్నందువల్ల కేంద్రం అనుమతి లేకుండా, ఫ్యాక్టరీకి నీరు, విద్యుత్ సరఫరాను ఆపుచేయలేమని ఇంకేమైనా చర్యలు తీసుకునే విషయం సభకు వివరిస్తున్నామని చెప్పారు.

పరిశ్రమలన్నీ ధనవంతులు చేతుల్లో ఉన్నాయని, కేంద్రం అనుమతి లేక పోవడం వల్ల ఏమైనా చర్యతీసుకుంటే వారు కోర్టులకు వెళుతున్నారని ఆయన అన్నారు.

కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీ మైసూరారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జాబితాలో ఉన్న చట్టాలను రాష్ట్రంలకు కూడా సవరణ చేసుకొనే అవకాశం ఉన్నదని చెప్పారు. చర్యకు కేంద్రం అనుమతి అవసరం అని చెప్పే బదులు మా పార్టీ ఎం.పి. బుర్లారామయ్య ఫ్యాక్టరీనికాబట్టిమేం చేయలేమనిచెబితే సరిపోయేదిగదా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి తిరిగి సమాధానం ఇస్తూ ఈ చట్టానికి సంబంధించిన అధికారాలు 1974లో కేంద్రానికి దత్తంచేశారని ఒక సారి ఇచ్చిన తర్వాత వారి అనుమతి లేనిదే ఏమి చేయలేమని అన్నారు. ఫ్యాక్టరీపైన క్రిమినల్ కేసు పెట్టే అవకాశం ఉన్నందువల్ల అటువంటి చర్య తీసుకున్నారా అని వి. జె. వి సభ్యుడు శ్రీ ఇంద్రసేనా రెడ్డి ప్రశ్నించగా 133 సి. ఆర్. పి. సి కింద న్యూసెన్స్ కేసు పెట్టామని ముఖ్యమంత్రి చెప్పారు.

అతత్వాత ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు అడగడానికి లేచి నిలబడగా స్పీకర్ శ్రీ జి. నారాయణరావు మరో ప్రశ్నను చేపట్టారు.

కళాశాలలకు గ్రాంటుల చెల్లింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 22 :

గ్రాంట్ ఇన్‌ఎయిడ్‌కు అనుమతించిన కళాశాలలకు గ్రాంటుక్రింద ఇవ్వవలసిన డబ్బు చెల్లించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని విద్యామంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి బుధవారంనాడు శాసనసభలో ప్రకటించారు.

కొన్ని కళాశాలలను ప్రభుత్వం గ్రాంట్‌ఇన్‌ఎయిడ్‌కు అనుమతించినసంవత్సరంపైగా గడిచిపోయినా ఇంతవరకు డబ్బుఇవ్వలేదని దీనినివెంటనే చెల్లించేందుకుహామీఇవ్వాలనిప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టినప్పుడు ఆయన ఈ విధంగా తెలిపారు. కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ వి. దర్మారావు ప్రభృతులు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ సహకార గ్రాంట్లకు అర్హత గల పెక్కు ప్రయివేటు జూనియర్ కళాశాలకు డిగ్రీ కళాశాలకు గ్రాంట్లను అనుమతించడం లేదనే మాట వాస్తవమేనని చెప్పారు.

ఈ గ్రాంటును గత కాలానికి వర్తించే విధంగా ఇవ్వాలా లేదా ప్రస్తుత కాలం నుంచి ఇవ్వాలా లేదా వరతులను నెరవేర్చిన తేది నుంచి ఇవ్వాలా అనే కొన్ని అంశాలు ఉత్పన్నమయ్యాయని, ఈ విషయంపై నివేదిక ఇచ్చేందుకు ప్రణాళిక శాఖ కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శితో కమిటిని వేశామని అన్నారు.

కమిటి రిపోర్టు వారం రోజుల్లో వస్తుందని ఆ తర్వాత గ్రాంట్లను అనుమతించే విషయంలో చర్య తీసుకుంటామని చెప్పారు. ఈ అంశాలు తలెత్తినందువల్లనే గ్రాంట్లను అనుమతించిన కళాశాలలకు డబ్బు మంజూరు చేయడంలో జాప్యం జరిగిందని తెలిపారు. జి.వో. విడుదల చేసిన కళాశాలకు డబ్బు ఇచ్చే విషయంలో 15 రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కొత్తగా అనుమతించడానికి సంబంధించి కొద్దిగా జాప్యం జరగవచ్చునని ఆయన అన్నారు. గ్రాంట్ల మంజూరికి సంబంధించిన విధానాన్ని ఈనెల 27వతేది సభలో విద్యాశాఖ పద్దులో వెల్లడిస్తామని చెప్పారు.

శ్రీ దర్మారావు మాట్లాడుతూ ప్రభుత్వం అయా కళాశాలను గ్రాంటు ఇన్‌ఎయిడ్‌కు అనుమతిస్తే అందులో 80శాతం గ్రాంటు యు.జి.సి. నుంచి వస్తుందని అయినప్పటికీ గత పదేళ్లుగా గ్రాంట్ ఇన్‌ఎయిడ్‌కు అనుమతించడం లేదని అన్నారు.

అన్నిఅర్హతలు పూర్తిచేసిన ఏలూరు లా కళాశాలకు అనుమతించడం లేదని చెప్పారు. కొత్తగా ఏర్పాటైన ఉన్నత విద్యా కమీషనరేట్ ఈ విషయం నివేదిస్తామని మంత్రి చెప్పారు.

కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీ డి.కె. సమరసింహారెడ్డి మాట్లాడుతూ పులివెందుల కళాశాలకు 1986లో గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు అనుమతించి రావాల్సిన 10లక్షల రూపాయలు ఇవ్వక పోవడంవల్ల అధ్యాపకులు జీతాలు లేక బాధ పడుతున్నారని అన్నారు.

గ్రాంట్ ఇన్‌ఎయిడ్‌కు అనుమతించిన కళాశాలలకు వెంటనే చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించాలని బి.జె.పి. సభ్యుడు శ్రీ ఇంద్రసేనారెడ్డి కోరారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నంపై ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తోడ్పాటు చేసుకుంటూ ప్రజల డబ్బును జాగ్రత్తగా ఇవ్వాలనేది ప్రభుత్వం విధానమని అన్నారు.

కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ కె. దామోదరరాజు మాట్లాడుతూ అన్ని అర్హతలు పూర్తిచేసిన తమకు ఉమెన్స్‌కళాశాలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు అనుమతిస్తామని ముఖ్యమంత్రి సంవత్సరం కింద ఇచ్చిన హామీ ఏమయ్యిందని అడిగాడు. విద్యామంత్రి సమాధానం చెప్పడానికి లేవగా ముఖ్యమంత్రే చెప్పాలని శ్రీ రాజు పట్టుబట్టారు. ప్రతిదానికి హామీలు ఇచ్చాడు. ఎప్పుడు చేస్తారనే విషయం కాదని ఉన్నతవిద్య కమీషనరేట్ అన్ని విషయాలను పరిశీలించగలదని శ్రీరామారావు చెప్పారు.

ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ

ఆగస్టు 15వతేదీ లోపల అన్ని జిల్లాలలోసెలక్షన్ కమిటీలుఏర్పాటుచేసి ఉపాధ్యాయపదవులకులోగడ ఎంపిక చేసిన అభ్యర్థులను కౌన్సిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శ్రీ ఇంద్రారెడ్డి వెల్లడించాడు.

సెలక్షన్ కమిటీలకు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులుఅధ్యక్షులుగాఉండాలని పి.పి.ఎం. నాయకుడు శ్రీ సర్రారాఘవరెడ్డి ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. తెలుగుదేశం సభ్యుడు శ్రీకె. ఎర్రం నాయుడు ప్రభృతులు అడిగిన ప్రధానప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రవ్యాప్తంగా భాగా ఉన్న స్పెషల్ గ్రేడ్ ఉపాధ్యాయ పదవుల సంఖ్య 505 ఉందని ఆయన వివరించారు.

ప్రత్యేక ఉపాధ్యాయులు మొదలైన వారిని రెగ్యులర్ టైమ్ స్కేలు పదవులలో విలీ

ఆరువందల మంది విద్యార్థులకు ఇద్దరేటీచర్లు

ఆదోని, జులై 22 :

వృత్తి విద్య కోర్సుగల మునిసిపల్ హైస్కూలులో వృత్తివిద్య నేర్పుటనే వారిసంఖ్య దాదాపు 633 వున్నా కోరించేదానికి ఇద్దరు టీచర్లను ఇటీవల నియమించినట్లు తెలిసింది. హైస్కూలు లోని 8 తరగతిలో 4 సెక్షన్లలో 244మంది, 9వ తరగతి 5 సెక్షన్లలో 249మంది, 10వ తరగతి 4సెక్షన్లలో 140 మంది వున్నారు. హైస్కూలులో ఇంగ్లీషు, తెలుగు ఉర్దూ మీడియంలో విద్యాబోధన జరుగుతుంది. టైలరింగు-ఎంబ్రాయిడరీ; ఎలక్ట్రికల్‌వైరింగనే రెండు వృత్తి విద్యలు విద్యార్థులకు నేర్పడం జరుగుతుంది. గత సంవత్సరం ముగ్గురు ప్రకారం6గురుఉపాధ్యాయులు వృత్తి విద్యను నేర్పే వారు. ఒక ట్రేడుకు ఒకే ఉపాధ్యాయుని నియమించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలున్నట్లు తెలిసింది. అయితే వృత్తి విద్య నేర్పే టీచర్లు తెలుగులో బోధించడంవలన, ఇంగ్లీషు, ఉర్దూ మీడియం విద్యార్థులు అర్థం చేసుకోవడంలో కష్టంగా వున్నట్లు తెలిసింది. ప్రతి మీడియంకు ఒక్కొక్క ఉపాధ్యాయుని నియమించాలని ప్రధానోపాధ్యాయులు కోరుచున్నారు.

రెండు కోర్సులకు సంబంధించిన పరికరాల విలువ రు. 1.5 లక్షలకు మించివుంది. అందులో పట్టుమిషన్లు, బట్టలు, కటింగ్‌టేబుల్స్, కత్తెర్లు, దారాలు. ఎలక్ట్రికల్ వైరింగుదగ్గు ఎలక్ట్రికల్ పరికరాలేకాక పెట్రోమాక్సు, స్టవ్స్, సైకిళ్ళు, పంపులు, ఇత్తడిపైపులు, ఫారంమిషీన్‌లు, బల్బులు, ట్యూబ్‌లైట్లు, సీలర్‌కుకర్, హెడ్‌లైట్లు వున్నాయి. లక్షరూపాయలు విలువ చేసే పరికరాలు భద్రంగా ఉంచడానికి తగిన గదులులేవు. వాటికి రక్షణ లేకుండా వుందని హెడ్మాస్టరు అందోళన చెందుచున్నట్లు తెలిసింది. స్కూలుద్వారాలు, కిటికీలు సరిగాలేవు. వెంటనే రిపేరీ చేయించాలని ఎన్నో మార్లు కోరడం జరిగింది. రు. 33వేల ఎస్టిమేటుతో రిపేరికి నిర్ణయం జరిగింది. కాని పని ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియకుండావుందని హెడ్మాస్టరు తెలిపారు. గదుల అవసరత, పరికరాల రక్షణ విషయం సెకండరీ ఎజుకేషన్ డైరెక్టరు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. డైరెక్టరు అదనపు గదులు 4 నిర్మించడానికి సమ్మతించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ఒక వొకేషనల్‌ఇన్‌స్ట్రక్టరును నూరానికి 30 పీరియడ్లు, పని పీరియడ్లు రు. 15 మంచున చెయ్యూపరేషను పరిమితి రు. 600 వరకు విధించడం జరిగింది.

20 కుట్టు మిషన్లు పనిచేస్తున్నప్పుడు వాటిని తనిఖీ చేయడానికి టీచరుకు సాధ్యం కాని పని.

విద్యార్థుల సంఖ్యను సరించి ప్రతి మీడియంకు కనీసం ఒక్కొక్క ఇన్‌స్ట్రక్టరును నియమించాలని పరికరాల రక్షణకు అదనపు గదులు నిర్మించాలని, ఇద్దరు కాపలా మనుష్యులను ఏర్పాటు చేయాలని, స్కూలు గేట్లు, కిటికీలు వెంటనే మరమ్మతు చేయాలని ప్రధానోపాధ్యాయులు శ్రీ నయ్యాజ్ అహ్మద్ సర్మాజ్ అన్నారు.

అరవ తరగతిలో 5 సెక్షన్లయందు 293, ఏడవ తరగతిలోని 6 సెక్షన్లలో 315 మంది వున్నారని, రెండు తరగతులలో ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ మీడియంలో బోధన వుందని అయన తెలిపారు. అయితే 6వతరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో విద్యార్థుల సంఖ్య ఏపరేరంగా వుండటం వలన రూంలు క్రికిక్కిరిసి వున్నాయని అయన చెప్పారు. ఏడవ తరగతి తప్ప మిగిలిన క్లాసులు తెలుగు మీడియం సెక్షన్లలో విద్యార్థుల సంఖ్య ఎక్కువని, సామాన్యంగా హైస్కూలులోని రూంలు 40 మందికి సరిపోతాయని. కాని ఇప్పుడు మండల పరిషత్ విద్యార్థులను తరగతులలో కూర్చోబెట్టడం జరుగుతోందని అయనఅన్నారు కనీసం ఇంగ్లీషు మీడియంలో అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయడాన్కి విద్యాశాఖాధికారి అనుమతి ఇస్తే బాగుంటుందని తన అభిప్రాయం తెలిపారు.

వృత్తి విద్యాకోర్సులు ఆదోనిలో 3 సెకండరీ స్కూళ్ళలో ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలోనే మరికొన్ని స్కూళ్ళలో వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టనున్నట్లుతెలిసింది. (కం)

ఎన్టీఆర్ కవ్వింపువల్లనే హరిజనులపై దౌర్జన్యాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22 :

తెలుగుదేశం మినీ మహానాడులో ముఖ్యమంత్రి చేసిన కవ్వింపు వల్లనే ప్రతి గ్రామంలో హరిజనులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని హరిజనుల యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి అరోపించాడు.

గుంటూరు జిల్లా నీరుకొండ గ్రామాన్ని సందర్శించి వచ్చిన శ్రీ వెంకటస్వామి ఆదివారం పత్రికా వాళ్లతో మాట్లాడుతూ, న్యాయవిచారణ పేరుతో ముఖ్యమంత్రి తప్పించుకొంటున్నారని, ఈ న్యాయవిచారణలపై తమకు నమ్మకంపోయిందని చెప్పాడు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హరిజనులపై అత్యాచారాలు పెరిగిపోయాయనీ, ఇందుకు పాడిరికుప్పం, కారంచేడు, నీరుకొండ గ్రామంలో జరిగిన దౌర్జన్యకర సంఘటనలే నిదర్శనాలని అయన చెప్పాడు.

ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ముఖ్యమంత్రి తనకు అనుకూలమైన వారితో న్యాయవిచారణ సంఘాలు నియమిస్తున్నారనీ, వేలమందిని ఎవరినీ శిక్షించడం జరగడంలేదనీ, అందువల్ల ఈ విచారణ సంఘాలవల్ల తమకు నమ్మకం పోయిందని అయన చెప్పాడు.

నీరుకొండ గ్రామంలో హరిజనులు వెంగళరావు పత్రికల వారితో మాట్లాడుతూ. కాంగ్రెస్ నాయకుడు సర్వశ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కె. రోశయ్య, కోట పున్నయ్య, శ్రీ వెంకటస్వామి, నందరి వెంకటకృష్ణారావు, వి. హనుమంతరావు, నంది ఎల్లయ్య ప్రభృతులు నీరుకొండ, దేవవరం గ్రామాలను సందర్శించి వచ్చారనీ, వారి అనుభవాలను చెబుతారని అన్నారు.

పున్నయ్య ప్రశ్న

హరిజనులపై దౌర్జన్యాలకు పాల్పడిన దోషులను రక్షిస్తుంటే రాష్ట్రంలో నేరాలు తగ్గుతాయా అని ప్రశ్నించారు.

కేవలం హరిజనులపైనే దౌర్జన్యాలు చేస్తూ ఎందుకు భీభత్సంసృష్టిస్తున్నారో తనకు అర్థంకావడం లేదని, దీనివల్ల సమాజానికే ప్రమాదం ఉందని అయన హెచ్చరించాడు. ఎలాచేస్తే అలా సాగుతోందని చేసిన వాడు ఎందరో కాలగర్భంలోకలసిపోయారని శ్రీ పున్నయ్య గుర్తుచేశాడు.

ముగ్గురు తీవ్రవాదుల అరెస్టు

చండీఘర్, జులై 22 :

గురుదాస్‌పూర్ జిల్లాలో ముగ్గురు తీవ్రవాదులను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు.

వెంకట్రామన్‌కు జయవర్ధనే శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జులై 22 :

రాష్ట్రపతిగా ఎన్నికయిన శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే శుభాకాంక్షలు పంపారు.

"మీ దేశానికి మీద దశాబ్దాలుగా చేసిన సేవపట్ల విశ్వాసాన్ని ఉంచి రాష్ట్రపతిగా మిమ్మల్ని ఎన్నుకోవటం పట్ల లంక ప్రజల తరపున తాను శుభాకాంక్షలు తెలుపుతున్నాను" అని శ్రీ జయవర్ధనే శ్రీ వెంకట్రామన్‌కు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

మైత్రి, సహకార భావంతో మీలో మరింత సన్నిహితంగా మెలగాలన్న అకాంక్షను శ్రీ జయవర్ధనే వ్యక్తం చేశాడు.

కాంగ్రెస్ (ఐ)ని బలపరచండి : మస్తీఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 22 :

కాంగ్రెస్(ఐ) నిండొక్కుకోవడానికి సహకరించాలని మంత్రిపదవికి రాజీనామా చేసిన శ్రీమస్తీఖహమ్మద్‌సయిద్ తనను అభినందించడానికి ఇంటికి వచ్చిన ముస్లింలను కోరాడు. తాను ప్రభుత్వంలో వున్నాలేకపోయినాపార్టీని పటిష్టం చేయడానికి యధావిధిగా కృషి చేస్తూనే వుంటానన్నాడు.

మతతత్వాన్ని అణచి వేయాల్సిన అవశ్యకతను శ్రీసయిద్ ఉగ్గడించాడు. మైనారిటీలలో పేరుకుపోయిన భద్రతా లోపాలు తొలగించాలని దాధ్యతా కాంగ్రెస్(ఐ) మీద వుందన్నాడు. సెకులరిజం ధృఢ్ఢం పురిడి, మైనారిటీలను రక్షించగల పార్టీ కాంగ్రెస్(ఐ) ఒక్కటేనని అయన ముస్లింలకు గుర్తు చేశాడు.

ఫ్రాన్స్-ఇరాన్ తెగతెంపులు

పారిస్, జులై 22 :

ఫ్రాన్స్-ఇరాన్ దౌత్య సంబంధాలు తెంచుకున్నాయి. ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌కు సంబంధాలు మెరుగుపర్చుకుని, లెబనాన్‌లో ముస్లిం తీవ్రవాదుల చేతిలో బందీలుగావున్న ఫ్రెంచి జాతీయులను విడుదల చేయడానికి గత 16 నెలలుగా ఫ్రెంచి ప్రధాని శ్రీ జాక్విస్ చిరాక్ చేస్తున్న కృషి ఇలా విఫలమైంది.

గత ఏడాది పారిస్ నగరంలో పలు పర్యాయాలు బాంబింగ్ సంఘటనలు జరిగాయి. ఈ కేసులో సాక్ష్యం చెప్పడానికి పంపిన సమన్లను ఇరాన్ రాయబార కార్యాలయ ఉద్యోగి శ్రీ వహిద్ గార్దజి తిరస్కరించారు. అతను రాయబార కార్యాలయంనుంచి రహస్యంగా వెళ్ళిపోకుండా కార్యాలయ భవనం చుట్టూ పోలీసులు నిఘా వేశారు. ఫ్రాన్సు దౌత్య నిబంధనలను అతిక్రమిస్తున్నారని ఇరాన్ ఆరోపించింది.

చివరకు ఇరాన్‌తో దౌత్య సంబంధాలు తెంచుకుంటున్నట్లు ఫ్రాన్సు శుక్రవారంనాడు ప్రకటించింది.

యు. పి. ముఖ్యమంత్రికి రోజులు దగ్గరపడ్డాయా ?

లక్నో, జులై 22 :

యు. పి. లో కాంగ్రెస్ (ఐ) పార్టీలో అంతః కలహాలు వాటి ధావి పరిణామాలు గురించి కథకథలవార్తలు వదంతులు వ్యాపిస్తున్నాయి. అసెంబ్లీ లాబీలో గుసగుసలు సాగుతున్నాయి. ఏవో కఠిన నిర్ణయాలు త్వరలో జరుగగలవని ప్రతి వాడు ధావిస్తున్నాడు. అయినా దేనికి ఎం జరగనున్నదో తలా వొక విధంగా చెపుతున్నాడు.

శ్రీ వి. పి. సింగ్ రాజీనామా వార్త పట్ల వి. పి. సింగ్ వర్గంవారు సంతోషిస్తున్నారు. సాధించాలి అనే వంతప్తివారిలో సుకపిస్తున్నది. ఇప్పుడు మారినపరిస్థితులతో ప్రత్యర్థివర్గమంత్రుల తొలగింపుకు అనుమతి కూడా ముఖ్యమంత్రి సంపాదించ గలరని అశిస్తున్నాడు వి. పి. సింగ్ వ్యతిరేక వర్గం కొంత తికమకకు గురైనప్పటికీ, పైకి మాత్రం ధైర్యంగా వున్నట్లు కనపిస్తున్నారు.

అధిష్టాన వర్గం ఆదేశంపై ముఖ్యమంత్రి బడ్జెట్‌ను అమోదింప జేసే హడావిడిలో వున్నారని వాడు చెపుతున్నాడు. అది అవగానే ఆయనను తప్పించడం ఖాయమని ఆ పని ఏ రోజునయినా జరగవచ్చని సూచనగా అంటున్నారు.

శ్రీ వి.పి. సింగ్ ఢిల్లీలో వున్నాడు. కానన పలకు 17సి హాజరవలేదు. శ్రీ లోక్‌పాటి త్రిపాఠి, శ్రీ సంజయ్ సింగ్ సహా పెక్కుమంది మంత్రులు కూడా అక్కడే వున్నారు.

ప్రత్యర్థివర్గ ఎం. ఎల్. ఎలు చాలా మంది 16 సాయంత్రానికే న్యూఢిల్లీ చేరుకున్నారు. ప్రధానమంత్రిని కలుసుకుని రాష్ట్ర పరిస్థితిని వివరించదలిచారు. ఎం. ఎల్. ఏలలో అసంతృప్తి ఎంత తీవ్రస్థాయికి చేరుకున్నదో చెప్పగలిగారు. వారిలో పెక్కుమంది ముస్లింలు. రాంజన్మభూమి వ్యవహారంలో వి. పి. సింగ్ పాటించిన వాడు చాలా ఆగ్రహం చెందివున్నాడు. హైదరాబాద్ అల్లర్ల లో వ్యవహరించిన తీరు వారికి నచ్చలేదు.

శ్రీ వి. పి. సింగ్‌కు విధేయులుగా వున్న ఎ. ఎల్.లు ఈ రెండు వర్గాల మధ్య సాగుతున్న గొడవ మూలంగా అసంతృప్తితో వున్నారు. మూడోవర్గం కూడా వున్నది. వారికి మంత్రి పదవులు దొరకలేదు. వచ్చే అవకాశాలు కూడా లేవు.

నాలుగో వర్గం వాడు తమ మంత్రి వర్గంలో సముచిత స్థానం యివ్వలేదని భావిస్తున్నాడు. వారికి చాలా పలుకుబడి శక్తి సామర్థ్యాలు వున్నాయి.

ఇంకా కొందరికి ముఖ్యమంత్రి పదవి మీద ఆశవున్నది. ఇకపోతే వి. పి. సింగ్‌ను నిర్దేశించాలన్న ఎం.పి.లు, ఎం.ఎల్.ఎలు ఒక గ్రూపుగా ఏర్పడ్డారు. వారికికూడా ముఖ్యమంత్రి పదవేకావాలి.

ఈ విధంగా యీ గ్రూపులన్నీ వారం రోజులుగా చాలా చురుకుగా పని చేస్తున్నారు. వి. పి. కి. వ్యతిరేకంగా ఎం.ఎల్.ఎలను కూడదీసుకుంటున్నారు. సంతకాలసేకరణ సాగిస్తున్నారు.

ఇంతకూ పరిస్థితిని రాజీవ్‌గాంధీ ఎలా చక్కదిద్దుతాడు అనే దానిపై అంతా ఆధారపడివున్నది. ప్రత్యర్థి వర్గాలు ఆయన తమవైపు త్రిప్పుకోగలిగితే వి. పి. సింగ్‌కు రోజులు దగ్గర పడ్డాయన్నమాటే! వారు విఫలులయితే యిక వి. పి. సింగ్‌కు ఏలాంటి భయమూవుండదు. ఎందుకంటే బడ్జెట్‌ను పార్లమెంటు అమోదించింది.

సిక్కింలో పౌరసత్వం లేనివారి సమస్య పరిష్కారం

సిలిగుడి, జులై 22 :

1975సంవత్సరం సిక్కిం పౌరసత్వంపట్టు సవరణకు కేంద్రప్రభుత్వం అంగీకరించిందని, దీనితో తమరాష్ట్రంలోని పౌరసత్వంలేని పౌరుల చిరకాల సమస్య త్వరలోపరిష్కారమవుతుందని సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ నరబహదూర్ భండారి చెప్పాడు.

మ్యాదిల్లీనుంచి గాంగ్‌టక్ తెరిగి వెళ్తు మధ్యలో బగ్‌డోగ్రా విమానాశ్రయంలో ఆయన విలేకరులతో మాట్లాడాడు. తమ రాష్ట్రంలో పౌరసత్వం లేనివారి సంఖ్య 54వేలకు పెరిగిందని, కేంద్ర హోంమంత్రి శ్రీ బూటాసింగ్‌తో తాను ఈ విషయం చర్చలు జరిపానని ఆయన చెప్పాడు.

1970 సంవత్సరం ముందు సిక్కిం లో స్థిరపడ్డ వారందరికి పౌరసత్వం ఇవ్వాలని, ఆ తర్వాత వచ్చిన వారికి తగిన 'పర్మిట్' వుంటేనే వుండనివ్వాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ భండారి తెలిపాడు.

కేరళ రాష్ట్ర లాటరీలు

20-7-87న కిల్లన్ జిల్లా, వట్టాడ వద్దగల ప్రభుత్వ ఉన్నతపాఠశాలవద్ద జరిగిన 277వ డ్రా ఫలితాలు

DRS సిరీసులో టిక్కెట్లు

1వ బహుమతి: రూ. 9,00,000/- (తొమ్మిది లక్షల రూపాయలు) టిక్కెట్ నం. S-242990

కన్సోలేషన్ బహుమతులు టిక్కెట్ నంబర్లు Q-242990 R-242990

కన్సోలేషన్ బహుమతి మొత్తం రు. 5000/-

2వ బహుమతి రూ. 1,00,000/- (ఒకలక్ష) టిక్కెట్ నంబర్ Q-357231

దిగువ నంబర్లతో అంతమయ్యే టిక్కెట్లకు

3వ బహుమతి రూ. 5,000/- (అయిదువేలు) 35454, 03925, 25471

4వ బహుమతి రూ. 1,000/- (వెయ్యి) నంబర్లు03815, 29882, 99694, 15456, 07069, 12216.

5వ బహుమతి రూ. 500/- (అయిదువందలు) 7855, 1590, 2187.

6వ బహుమతి రూ. 100/- (వంద) నం. '990'

7వ బహుమతి రూ. 20/- నం. '88'

8వ బహుమతి రు. 10/- నం. '83'

9వ బహుమతి రు. 5/- నం. '3' '8'

1వ మరియు 2వ బహుమతులను పొందిన టిక్కెట్లను అవసరమయిన వివరాలతో డైరక్టరేట్ స్టేట్ లాటరీకు స్వాధీనపరచాలి. రు. 5000/- మరియు అంతకంటే లోపు బహుమతులను పొందిన టిక్కెట్లను, బహుమతి మొత్తాన్ని క్లయిం చేయడంకోసం సంబంధిత జిల్లా లాటరీ కార్యాలయాలలో దాఖలు చేయవలసి వుంటుంది. బహుమతి చీటీలను గెలుచుకొనేటప్పుడు తమ నంబర్లను అఖరుసారిగా కేరళ రాష్ట్ర గజిటీలో ప్రచురితమైన ఫలితాలతో సరిచూసుకోవలసిందిగా కోరడమయినది.

4 లక్షలకు పైగా టిక్కెట్లను కొన్న ఏజంట్లు.

1) ఎం. మొహమ్మద్‌ఖాన్ & బ్రదర్స్, లకీసెంటర్, తిరువనంతపురం.

2) ఎస్.ఎస్. మణియన్ & కంపెనీ, హౌస్ ఆఫ్ లాటరీస్, పాలక్కాడ్.

మా బహుమతి విజేత ప్రా నంబరు తేదీ	బహుమతి మొత్తం	పేరు
274/27-6-87	9 లక్షలు	శ్రీ టి.పి. జోసెఫ్, కడవి వరంబిల్ హౌస్, పార్క్ కన్సిన్

278వ డ్రా 27-7-87 ఉ. 10 గం.లకు (T.U.V. సిరీసులో టిక్కెట్ల అమ్మకం

స్థలం: ఎ.జి.ఖాన్ మెమోరియల్ గవర్నమెంట్ హైస్కూల్ పరిగల్లు, తలయోల పరంబు కొట్టాయం జిల్లా.

సం/-

సి.వి.థామస్ డైరక్టర్ లాట్సులాటరీలు,

వికాస భవన్, త్రివేంద్రం కేరళ - 695 033

ఫోన్: 65230 / 65193

గ్రామ: 'KERLOT'

దక్షిణ మధ్య రైల్వే

'పెన్షన్ అదాలత్'

దక్షిణమధ్య రైల్వే తన "పెన్షన్ అదాలత్-1987ను సికింద్రాబాద్ హుబ్లీ, గుంతకల్లు, మరియు విజయవాడలో 15 అక్టోబర్ 1987నాడు నిర్వహిస్తుంది. సికిందరాబాద్‌వద్ద నిర్వహించబడే "పెన్షన్ అదాలత్" సికిందరాబాద్ ప్రాంతంలోను, సికిందరాబాద్ (బ్రాడ్‌గేజ్) మరియు హైదరాబాద్ (మీటర్‌గేజ్) డివిజన్లలోగల వర్క్‌షాపులలో సహా ఏ కార్యాలయంలోనైనా/యూనిట్లలోనైనా వుద్యోగంలోవుండి పదవీ విరమణచేసిన/చనిపోయిన వుద్యోగులకు చెందిన వారసులవి సమస్యలను పరిష్కరిస్తుంది.

హుబ్లీ, గుంతకల్లు, మరియు విజయవాడలో నిర్వహించే 'పెన్షన్ అదాలత్‌లు' ఆయా డివిజన్ పరిధిలో వున్న డివిజన్లు/యూనిట్లనుండి పదవీ విరమణ చేసిన వుద్యోగుల విషయాలకు మాత్రమే పరిమితం చేయబడింది.

వుద్యోగ విరమణ చేసిన వుద్యోగులు/చనిపోయిన వుద్యోగులకు చెందిన వ్యక్తులు తమకు ఏమైన పిర్యాదులున్న పక్షంలో యీ క్రింద యివ్వబడిన నమూనాలో పూర్తి వివరాలను తెలుపుతూ, ఈ క్రింది అధికారులకు వ్రాయవలెను.

1) సికిందరాబాద్:
అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్ (రిట్స్)
హెడ్‌క్వార్టర్స్ ఆఫీస్, 4వ అంతస్తు,
రైల్ నిలయం, దక్షిణమధ్య రైల్వే,
సికిందరాబాద్-500371.

2) హుబ్లి :
డివిజనల్ పర్సనల్‌ఆఫీసర్,
దక్షిణమధ్యరైల్వే, హుబ్లీ.

3) గుంతకల్లు :
సీనియర్‌డివిజనల్‌పర్సనల్‌ఆఫీసర్,
దక్షిణమధ్య రైల్వే గుంతకల్లు.

4) విజయవాడ:
సీనియర్‌డివిజనల్ పర్సనల్‌ఆఫీసర్
దక్షిణమధ్య రైల్వే, విజయవాడ.

వివాదాంస్పదమైన చెప్పిన అధికారులు 1987 ఆగస్టు 15వ తేదీకి ముందుగా చేరవలెను. ఈ తేదీ దాటిచేరిన వివాదాలు "పెన్షన్ అదాలత్ 1987" నందు పరిష్కరించడం వీలుకాదని తెలియజేయవలెను.

IVవ పే కమీషన్ సిఫారసుల ద్వారా పెన్షన్ సదుపాయాలను తిరిగి లెక్కగట్టడం, చెల్లింపుల పరిష్కారంలో అనగా నియామకంద్వారా నష్టపరిహారం, సంబంధించుటకు వుద్యోగం, కుటుంబ పెన్షన్ మంజూరు, (వుద్యోగి పెన్షన్ కోసం కోరిపొందకపోయిన సందర్భంలో) వగైరాలపంటి వాటికి సంబంధించిన పిర్యాదులు పెన్షన్ అదాలత్ క్రిందికి రావు.

IV పే కమీషన్ సిఫారసులపై ఆధారంగా పెన్షన్ సౌకర్యాలను తిరిగి లెక్కించడం (బకాయిలు-చెల్లింపులో సహా) దశల వారీగా చేయబడుతుంది. దీనికి 1987 జూన్ 30 వరకు (Option date) సమయం వుంది.

నమూనా

1) ఉద్యోగి పేరు, (2) తండ్రి పేరు (3) చివరిగా పనిచేసిన స్థలం, (4) చివరిగాచేసిన ఉద్యోగం గ్రేడు మరియు హోదా, (5) రిటైర్‌మెంటు/ఉద్యోగం వదిలిన తేది (6) పి. పి. వో. నంబరు లేదా పెన్షన్ మంజూరు కాని పక్షంలో ప్రావిడెంటు ఫండు అకౌంటు నంబరు. స్టాఫ్ టిక్కెట్ నంబరు వగైరావంటి యితర వివరాలు. (7) పిర్యాదు స్వభావం రైల్వేలో జరిపిన సంప్రదింపులు ఏమైనా వుంటే వాటిని తెలియజేయండి

చీఫ్ పర్సనల్ ఆఫీసర్
సికిందరాబాద్

PUB : 229/87-88

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 236992 Editorial : 235867

రష్యా సేనల ఉపసంహరణకు షరతు

మాస్కో, జులై 22 :

తమ దేశంలో పరాయి జోక్యం లేకుండా హామీపడుతూ ఒప్పందాలు కుదిరితే సోవియట్ సేనలు ఉపసంహరించుకుంటాయని అఫ్గన్ నాయకుడు శ్రీనజీబుల్లా చెప్పాడు.

ఇలాంటి ఒప్పందాలు కుదిరిన ఎన్నాళ్ళలోగా సోవియట్ సేనలు ఉపసంహరింప బడతాయనే అంశంపై జనీవా చర్చల్లో అఫ్గనిస్తాన్, పాకిస్తాన్ మధ్య తర్జన భర్జన జరుగుచున్నది. మొదట నాలుగేళ్ళ వ్యవధి కావాలని కోరిన అఫ్గనిస్తాన్ ఇటీవల ఈ సమయాన్ని 18నెలలకు తగ్గించింది.

శ్రీ నజీబుల్లా మంగళవారం నాడు అఫ్గన్ రేడియో, టెలివిజన్‌లో ఈతాజా ప్రకటన చేశాడు. పాకిస్తాన్ నుంచి, ఇతర పొరుగు దేశాల నుంచి అఫ్గన్‌స్తాన్ లోకి తిరుగుబాటు దాడుల చొరబాటును నిలుపుచేస్తూ ఒప్పందం కుదిరిన వెంటనే సోవియట్ సేనల ఉపసంహరణ ప్రారంభం అవుతుందని ఈ ప్రకటన అర్థమయితే జనీవా చర్చల్లో ప్రతిష్టంభన తొలగిపోవచ్చు.

పాక్‌కు సహాయాన్ని వెంటనే నిలిపివేయాలి

న్యూయార్క్, జులై 22 :

పాకిస్తాన్ అణుబాంబు నిర్మాణానికి అమెరికా సహాయాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రముఖ అమెరికన్ వార్తాపత్రిక "న్యూయార్క్ టైమ్స్" సంపాదకీయంలో వాదించింది.

గతవారం అణ్వస్త్ర నిర్మాణానికి వుపయోగించే ప్రత్యేక ఉక్కును 'దొంగ రవాణా' చేయటానికి ప్రయత్నించిన పాకిస్తానీయుని అరెస్టు చేసిన సందర్భంగా యీ సంపాదకీయంలో యిలా వ్రాశారు.

"బాంబు నిర్మాణంలో పాకిస్తాన్ విశ్వాసహీనుకత్వాన్ని శిక్షించాలి." అనే శీర్షికతో యీ సంపాదకీయం వ్రాస్తూ "పాకిస్తాన్‌కు సహాయాన్ని తక్షణంనిలిపి వేయటంకన్నా ఏ తక్కువ చర్య తీసుకున్నా అది అమెరికా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక విధానాన్ని కూలద్రోస్తుంది" అని హెచ్చరించారు.

అమెరికా ఎగుమతుల నిబంధనలను ఉల్లంఘించిన పాకిస్తాన్ బాంబునిర్మాణానికి ఎంత తహతహలాడులోందో తెలుస్తోందని దానిలో పేర్కొన్నారు.

"ఈ ఉత్పాతాలకు ముగింపు పలకాలి. అమెరికా డిమాండ్లు క్రియాత్మకంగా రూపొందాలి. సహాయంలో కోత మందరింపులకన్నా ప్రయోజనకరంకాదు. పైగా యితర మార్గాలలో దానికి మూల్యం ఎక్కువ. సహాయం నిలిపివేత ఒక్కచేతిశబ్దం" అని పేర్కొన్నారు.

పాకిస్తాన్ అణ్వస్త్ర నిర్మాణ కార్యక్రమానికి సాక్ష్యాలు కొల్లలుగా వున్నాయని, కేవలం అణ్వస్త్రాలలోనే వినియోగించే ఉక్కు మిశ్రమాన్ని కొనాలని పాకిస్తాన్ యత్నిస్తోందని దానిలో అన్నారు.

"పాకిస్తాన్ నాయకులలో బాధపడటం, హేతువాదం పూర్తయ్యాయి. కఠిన చర్యకు సమయం ఆసన్నమైంది" అని సంపాదకీయం హెచ్చరించింది. "సహాయంలో కోతవల్ల బాంబు కోసం పాకిస్తాన్ పడుతున్న అగ్రత తగ్గించదు. అఫ్ఘనిస్తాన్‌లో రష్యా ఉనికి తగ్గనందని సమ్మకమూలేదు. సహాయం కోతను వ్యతిరేకింపజేయడానికి పాకిస్తానీయులు ఏవో కారణాలు చెపుతూనే వుంటారు" అని న్యూయార్క్ టైమ్స్ నిరసించింది.

పాకిస్తాన్ ఖండన

అణ్వస్త్రాల తయారీకి ఉపయోగించే సామగ్రిని అమెరికా ఎగుమతి నిబంధనలను అతిక్రమించి పొందటానికి తాము ప్రయత్నించామనే ఆరోపణను పాకిస్తాన్ విదేశాంగ ప్రతినిధి ఖండించాడు.

అనేక పారిశ్రామిక ఉపయోగాలకు వినియోగించే యీ ప్రత్యేక ఉక్కును పాకిస్తాన్‌కు ఎగుమతి చేయలేదని ఆయన అన్నాడు.

గతంలో విదేశాల వాణిజ్య చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చిన అనేక మంది పాకిస్తానీయులను నిర్దోషులని తేలిందని ఆయన చెప్పాడు.

పాక్-జపాన్‌ల మధ్య అణు సహకారం లేదా?

గతవారం పాకిస్తాన్ ప్రధాని శ్రీజూనేజో జపాను పర్యటనసమయంలో జపానులో అణుశక్తి, శాస్త్రీయ రంగాలలో సహకారాన్ని ప్రస్తావించిన జపాను స్పందన వ్యతిరేకంగా వుందని తెలుస్తోంది.

జపాను ప్రధాని శ్రీనకసోనే యీ విషయంలో అసక్తి చూపలేదని, చర్చ కొనసాగనీయలేదని తెలుస్తోంది. అయితే తరువాత పాక్ అణుబాంబు నిర్మాణంపై జపాను కొన్ని ప్రశ్నలు వేసింది. పాకిస్తాన్ అధికారులు "అణ్వాస్త్ర తయారీ వంటి ఖరీదైన హాబీ" తమకు లేదని అన్నారు.

అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై పాకిస్తాన్ సంతకాలు చేస్తుందా అని జపాన్ విదేశాంగ మంత్రి శ్రీకుర్నారి ప్రశ్నించాడు.

అలా సంతకాలు చేయని దేశంతో జపాను అణురంగ సహకారం సాధ్యం కాదని ఆయన సూచించాడు. ఈ సంతకాల విషయంలో దారితో ముడి పెట్టుకొని కూచోవటం 'చిన్న పిల్లం చేష్ట'గా జపాను వారిధావన,

సమ్మెకు పాక్ ప్రతిపక్షాల పిలుపు

ఇటీవల పాకిస్తాన్‌లో 70 మందిని పొట్టన పెట్టుకున్న బాంబు ప్రేలుళ్ళ సంఘటనలను నిరసనగా సమ్మె చేయాలని పాక్ ప్రతిపక్షాలు రావీలో పిలుపు యిచ్చాయి. పాక్ అధ్యక్షుడు జియా, ప్రధాని శ్రీజూనేజో రాజీనామా చేయాలని వాట డిమాండ్ చేశారు.

ప్రతి వారం ఒక ప్రత్యేకం!!

జాతీయ అవార్డును అందుకుంటాను అంటోంది ఒక దక్షిణాది కథానాయకి!!

శృంగారంలోనే నా అందాలు!! అంటోంది ఓ బుల్లితార

తుమ్మితే అద్భుతంగా వచ్చిన ఫొటో లతతంగం!!

"ఇరుగు పొరుగు" గురించి అసక్తికరమయిన సంగతులు

ఉత్తరాదిలోని ఒక గ్లామరస్ తార రూటు మార్చిందా!

ముచ్చటయిన ముఖ పత్రం జంట చిరంజీవి- విజయశాంతి ("వసంత ప్రాణం"లో)

ఈ వారం వ్యక్తి - కొత్త శీర్షిక!!

సినిమా రంజని★ ఆంధ్ర పత్రిక సంస్థ నుంచి మరో ఆణిముత్యం!!

నవ చలన చిత్ర వారపత్రిక
సినిమా రంజని
29-7-87 సంచికలో

ఆబాల గోపాలాన్ని అలరించే ఏకైక సచిత్ర సినిమా వారపత్రిక

24 పేజీలు- వెల★ రెండు రూపాయలు!!

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972.

ఒరులయవి యొనరించిన సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

సంచలనం సృష్టిస్తున్న సాక్ష్యం

అమెరికా సంయుక్తరాష్ట్రాలలో ఆలివర్ నార్త్ అనే అధికారి ఇస్తున్న సాక్ష్యం ఆ దేశం అంతటా పెద్ద సంచలనాన్ని సృష్టిస్తోంది. ఇటీవల కొంతకాలం కింద అ.సం.రా. ప్రభుత్వం అధికారులు కొందరు ఇరాన్‌కి ఆయుధాలు అమ్మి, ఆ అమ్మకాల వలన వచ్చే లాభాలని నికరాగువాలో అక్కడి ప్రభుత్వ వ్యతిరేకశక్తులకి ఇస్తున్నట్లు వెల్లడి అయింది. కారణాలు ఏమయితేనేమి ఈ సమాచారం అ.సం.రా.లో ఒక కల్లోలాన్ని లేవదీసింది. ఈ వ్యవహారం విషయమయి జరుగుతున్న విచారణలో శ్రీ నార్త్ సాక్ష్యమే కీలకమయినదని భావించబడుతోంది. శ్రీ రీగన్ కొంతకాలం కింద ఈయనని ఉద్యోగంలో నుంచి తీసివేశారు. "శ్రీ రీగన్‌కి తెలియకుండా ఇదంతా జరిగి ఉంటుందా ?" అన్న ప్రశ్నకి సమాధానం ఎప్పటికయినా బయటపడవచ్చుకాని ప్రస్తుతానికి అంతా అయోమయంగానే ఉంటోంది. అ.సం.రా.లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఉన్నది కనుక అక్కడ అధికారంలో ఉన్నవారు ఎప్పుడు, ఏ విధంగా ప్రజల ఆగ్రహానికి గురి అవుతారో చెప్పటం కష్టం అని కొందరు మేధావులు అంటూ ఉంటారు.

కీ.శే. లిండన్ జాన్సన్, శ్రీ రిచర్డ్ నిక్సన్ జన సామాన్యంలో వచ్చిన అసంతృప్తి ఫలితంగానే పదవులని కోల్పోయారు. ఇప్పుడు శ్రీ రీగన్ వంతు వచ్చిందా ? అ.సం.రా. అధ్యక్షుడు జనసామాన్యానికి బాగా నచ్చే విధంగా మాట్లాడగలిగినవారుగా పేరు పొందారు. ఇప్పుడు శ్రీ నార్త్ ఆయనకి పోటీ వస్తున్నారని కొన్ని పత్రికలు అంటున్నాయి. దేశం కోసం ఏమి చేసినా తప్పులేదన్న వాదానికి శ్రీ నార్త్ ప్రచారం కల్పిస్తున్నారని చెప్పబడుతోంది. అదీ కాకుండా, ఈ అధికారి స్వయంగా చేసినది చాలా తక్కువ. అంతా "పయి వారి" ఆదేశాల ప్రకారమే నడుచుకున్నారు అన్న నమ్మకం అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజలలో కలుగుతోందిట. మొత్తం మీద ఆలివర్ నార్త్ అ.సం.రా.లో ఒకరకం నాయకుడుగా తయారవుతున్నారుట. ఆయన తప్పు చేసినా చెయ్యకపోయినా అన్యాయంగా క్రమశిక్షణకి గురిఅవుతున్నారని నమ్మేవారు, దేశభక్తికి ప్రథమస్థానం ఇవ్వాలని నమ్మేవారు శ్రీ నార్త్‌కి బ్రహ్మరథం పట్టటానికి సిద్ధం అవుతున్నారుట. ఇటువంటి వార్తలు చదివే వారికి భారతదేశంలో తలఎత్తే నేరారోపణలు-విచారణలు పేలవంగా తోచకుండా ఉండవు !

రాష్ట్ర ఆర్థిక మంత్రి హామీ

వచ్చే ఏడాది మార్చిలోగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త పన్నులేవీ విధించదని ఆర్థిక మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ శాసనసభలో ఇచ్చిన హామీ జనసామాన్యానికి కొంత ఉపశమనం కలిగించగలదనటంలో సందేహంలేదు. అమలులో ఉన్న పన్నులను మరింత బాగా వసూలు చేయటం, దుబారా కర్చులను నివారించటం, కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలను వసూలుచేయటం- ఈ చర్యల ద్వారా దాదాపు రు. 600 కోట్లు లభ్యం కాగలవన్న ఆశాభావాన్ని ఆర్థిక మంత్రి వ్యక్తం చేశారు. 1987-88 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి రు. 230 కోట్ల లోటు రాగలదని బడ్జెట్ అంచనాలు తెల్పుతున్నప్పటికీ అదనపు రాబడి ఉంటుంది కాబట్టి కొత్త పన్నులు విధించవలసిన అవసరం ఉండదని ఆ యన హామీ.

1987-88సంవత్సరానికి సంబంధించి మార్చి మాసంలో ప్రతిపాదించిన తాత్కాలిక బడ్జెట్‌లోగాని, ఈ నెలలో సమర్పించిన సాధారణ బడ్జెట్‌లోగాని ప్రభుత్వం కొత్త పన్ను లేవీ విధించకపోయినప్పటికీ ! ఈ రెండు బడ్జెట్‌లకు మధ్య కాలంలో బీరు, డీసెలు, పెట్రోలులపై అమ్మకం పన్ను పెంచడం ద్వారాను, లెవీ చక్కెర, వస్త్రాలు, పొగాకులపై కొత్తగా ప్రవేశపన్ను విధించటం ద్వారాను సాలుసరి రు.80 కోట్ల అదనపు రాబడి సమకూర్చుకున్నది. అంతేకాక వృత్తి పన్ను,హోటళ్లలో గదులఅద్దెలపై పన్ను విధించటం ద్వారా మరో రు. 20 కోట్ల మేరకు వనరులు పెంచుకున్నది. దీనిని బట్టి సాలుసరి రు. 100 కోట్లు వచ్చే కొత్త పన్నుల విధింపు ఇదివరకే జరిగిపోయిందన్నమాట. పోతే వచ్చే మార్చివరకు కొత్త పన్నులు విధించబోమని ఇచ్చిన హామీని శ్రీ మహేంద్రనాథ్ ఎంతవరకు నిల్పుకుంటారో చూడవలసి ఉంది.

కేంద్ర ప్రభుత్వం రూపాయి విలువ తగ్గుదలని అరికట్ట లేకపోయిందని, ధరలను నిలకడగా ఉంచలేకపోయిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి విమర్శించారు. ఇది ఏదో వాదం కోసం చేసిన విమర్శలాగానే ఉన్నది తప్ప సహేతుకమైనదిగా తోచదు. పన్నులు పెరిగినప్పుడు వాటి ప్రభావం ధరల మీద ఉండి తీరుతుంది. కర్చులు పెరిగినప్పుడు ఏ ప్రభుత్వమైనా అదనపు పన్నులు విధించక తప్పదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ప్రభుత్వాలు చౌకబారు ప్రచారం కోసం, జనం మెప్పుకోసం దీర్ఘకాలిక ప్రయోజనాలను గాలికి వదలి ప్రజాధనం దుబారా చేయటం తగ్గించుకుంటే పన్నుల భారం దుర్భరం కావలసిన అవసరం ఉండదు.

నీడువు, నవ్వు—ఈ రెండింటి నడుమ కొనసాగేదే ఈ బతుకు పువ్వు ! (ఫొటో : ఎం. ఎస్ మోహనరావు)

మత్స్యకారులు - కొన్ని సమస్యలు

నిరక్షరాస్యతను బానిసలై అజ్ఞానాంధకారంతో అలమటిస్తూ, మూఢాచారాలతో క్రుస్గుతూ, దుర్భర దారిద్ర్యంతో కడుహీనమైన జీవనాన్ని గడుపుతున్నారు మత్స్యకారులు. పేయికో మీదట్లో అపరిచియున్న ఆంధ్ర, కోస్తాతీరంలో అధికంగాను, తదితర మెట్ట ప్రాంతములో స్వల్పముగా ఉన్న వీరి జనాభా సంఖ్యై లక్షల జీవన వృత్తి కోసం ప్రాణాలను పైతం లెక్కచేయకుండా, అనునిత్యం సముద్రంలో పెనుగులాడుతూ జీవనం కొనసాగిస్తుంటారు.

ప్రభుత్వాలు మారుతున్నా ప్రగతే కానరాని మత్స్యకారుల గ్రామాలు అత్యధికంగా సముద్రం చేరువలో, కాలువకు అనుకొని ఉండటం వలన ప్రగతిపథం వైపు పయనిస్తున్న సభ్య సమాజానికి దూరం చేయక తప్పేదేమీ కాదు. మరికి కూపాలను వేధికగా ఈ గృహ సముదాయాలు ఉండటం వలన తరచు వీరు అనారోగ్యానికి గురి అవుతున్నారు. వీరు గడిపే నలు సూర్యచంద్రుల గమనము కానరాని చీకటి ప్రక్కప్రక్కగా ఉంటాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలలోని మత్స్యకార గృహాలు అధునాతనమైన రీతిలో ఆయా ప్రభుత్వాలు నిర్మాణం చేశాయి. ఆ గృహ సముదాయము ఉంచే తావులలోనే సామాజిక రేడియో కేంద్రము, చేపలు ఎండబెట్టుటకు సౌకర్యం, పేలం పాటలు, ఎగుమతికి సౌకర్యం, పరకు తయారుచేసుకొనుటకు వసతి ఏర్పాటు చేశాయి. అదే సౌకర్యాలు మన రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార గ్రామాలలో చేపట్టవలసిన అవసరం వున్నది.

మత్స్యకార గ్రామాలు ఎక్కువగా తీర ప్రాంతాలలో ఉండటంవలన పట్టణ ప్రాంతాలకు వ్యాపార కేంద్రాలకు రహదారి సౌకర్యం అంతగా లేక పోవడంవలన తమ శ్రమ పరిశ్రమైన చేపలను సకాలంలో మార్కెటు సమయానికి తీసుకొని వెళ్ళడానికి ఇబ్బంది కరంగా ఉన్నది. ఇటీవల రాష్ట్రప్రభుత్వం కొన్ని మత్స్యకార గ్రామాలకు బస్సు సౌకర్యం ప్రవేశపెట్టినా, వర్షాకాలంలో వాటిని నిలిపివేస్తున్నారు. గత ప్రభుత్వంవారు తీర మత్స్యకార గ్రామాలను కలుపుతూ తమ నుండి ఇచ్చాపురం వరకు రహదారి నిర్మాణం చేపట్టే ప్రతిపాదనలుచేసినవి. అది జరిగినాడు ముఖ్యంగా మత్స్యకారులకు మెంతోమేలు జరుగుతుంది. ఈ గ్రామాలకు వచ్చే బస్సులలోని నిబ్బందిఅమాయకులైన మత్స్యకారులను ఏహ్యాభావంతో చూస్తూ, ఏకవచనంతో సంబోధిస్తూలగేజీరూపంలో వారినుండి అత్యధికంగా వసూలు చేస్తుండటమేకాకుండా కూరకూరకై చేపలు ఇమ్మని వేధిస్తుంటారు. ఈ విషయంలో వారిపట్ల నిబ్బంది మానవతా దృక్పథంఅంవర్చుకొనడం అవసరం.

మత్స్యకారుల గ్రామాలలో పరిమైన వైద్య సౌకర్యంలేక, సుదూర ప్రాంతాలలో ఉన్న వైద్యశాలలను చేరుకొనలేక మత్స్యకారులు రోగ్రవిసాకర్యానికి గురిఅవుతున్నారు. ఈ గ్రామములో నీరి అమాయకత్వాన్ని అసరాగా చేసుకొని, కొందరు నాటుసైద్యులు సొమ్ము చేసుకుంటున్నారు. వీరికివైద్య సౌకర్యం ఇంతోధికంగా అందించాలనే దృక్పథంతో తూర్పుగోదావరి జిల్లాలో సంచారవైద్యశాలనుసెంకొల్పాలంటేపై వైద్యనిబ్బంది కాదువలు, సముద్రం చేరువలోని మత్స్యకార గ్రామాలను సందర్శించి, వైద్యసౌకర్యం అందజేసేవారు కాని, ఈ సంచార వైద్యశాల కొంత కాలం తనసేవలందించి, తదనంతరం నిలిపి వేయబడినది. ఇటువంటి సంచార వైద్యశాలను పునరుద్ధరించవలసి ఉన్నది.

అధిక సంతానం దేవుడిచ్చిన వరంగా భావించే వీరు పరిమితిలేని సంతానంతో కుటుంబాన్ని పోషించలేని పరిస్థితిలో నిత్యం దారిద్ర్యానికి గురవుతున్నారు. సినిమాటంటి ప్రచార సాధనాలద్వారా వీరిని కుటుంబనియంత్రణ పట్ల ఆకర్షితులను చేయాల్సి ఉన్నది. దీనికితోడు నిరక్షరాస్యులు అధికంగా గలవారు చిన్నతనంనుండి తమ పిల్లలు సంపాదనపరులుగా ఉండాలని భావిస్తారు. దీని కారణం కుటుంబ ఆర్థిక పరిస్థితులు. రాష్ట్రంలో విరివిగా ఆశ్రమ పాఠశాలలు ప్రత్యేకంగా మత్స్యకార దాంలకు ఏర్పాటుచేసినట్లయితే వీరి తమ పిల్లలను చదువులకు పంపటానికి ఉద్యుక్తులవుతారు. వీరి గ్రామాలలో పాఠశాలలు ఉన్నా హాజరుశాతం బహు స్వల్పం. దానికితోడు ఆయాగ్రామాలలో పనిజేసే ఉపాధ్యాయులు పరిధిలో శ్రద్ధ కనపరచరనేది పెద్దలమాట.

సముద్రంలో పెనుగులాట ప్రాణంలో చెలగాటం. అందువలన తరచు వీరు ప్రమాదాలకు చిక్కుకొనినవలు, వేట పరికరాలు పోగొట్టుకోవడమే కాక, ప్రాణాలను పైతం కోల్పోవడుంటారు. అటువంటి పరిస్థితులలో వీరి నాశ్రయించుకొనిన వారు దిక్కుమాలినవారు కావలసిందే! అందువలన వీరికి వ్యక్తిగత ప్రమాద భీమాపథకము ప్రవేశపెట్టవలసిన అవసరం ఉన్నది. మత్స్యకార సంఘ సభ్యుడు మరణించినపుడు వారసులకు రు. 15,000 అంగవైకల్యం పొందిన ఎడల రు. 7,500 పరిహారం అందించవలసిన అవసరం ఉన్నది. తమిళనాడు, కేరళ, గుజరాత్ రాష్ట్రాల ప్రభుత్వాలు ఇప్పటికే వీటిని అమలు పరుస్తున్నాయి.

జన్మతః మత్స్యకారులను మనం చూస్తున్నాము. కాని ఇటీవల తూర్పు, పశ్చిమగోదావరి, మెదక్, మహబూబ్ నగర్, కరీంనగర్, నల్గొండ జిల్లాలలో హరిజన, గిరిజన మత్స్యకారులు తయారయ్యారు. వీరికి సముద్రము ఎంత లోతు ఉంటుందో, కాలువలు ఎలా ఉంటాయో అవగాహన లేకపోయినా సహకార సంఘాలుగా ఏర్పడి అనవైన మత్స్యకారులు అందవలసిన సౌకర్యాలు, వీరు రాకుండాచేస్తూ, వాటిని వీరు అనుభవించడం శోచనీయం.

గ్రామపరిధిలోని చేపల చెరువులో చేపలను పట్టేహక్కు ప్రభుత్వంవారు కలిగించారు. కాని ఇటీవల ఆ సౌకర్యం వీరికి అందడంలేదు. బహిరంగ వేలం చేస్తున్నారు. ఇది చాలా విచారకరం. ఇది పేద మత్స్యకారులకు కాలువద్దతిప్పి ఇస్తే వారికి కొంతమేలు చేసినట్లవుతుంది.

ప్రభుత్వము పైనమస్యలను కూలంకషంగా సానుభూతితో పరిశీలించి సత్వరచర్యలు చేపట్టినట్లయితే వారి జీవనాలలో నవ వసంతం వెల్లి విరియగలదనుట అతిశయోక్తి కాదేమో!

—అరదాడి లోవరాజు,

నిత్యభారతం

రాజీవుడు ఇమ్మన్నారని
రాజీనామా ఇచ్చారు
రాజుకుని పోయిందని
రాజీకే వచ్చినట్టున్నారు!

రాజకీయాల్లోకి దిగింది
రచ్చకెక్కకుండా ఉండాలని
రాజుగారిని పొగుడుతున్నది
రట్టుకెక్కకుండా గుట్టుదాచాలని!

కథ అడ్డం తిరిగింది
కత్తిమీద సామయింది
మొదటికే మోసం వచ్చింది
మొత్తానికి ఎసరుపెట్టింది!

— శ్రీ రమేశ

లేఖలు

విజ్ఞప్తి

అర్యా, నా సోదరుడు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు విద్యార్థి. మూత్రపిండం పనిచేయక అనుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రోజు విడిచి రోజు డయాలిసిస్ చేస్తున్నారు. అతనికి మూత్రపిండాన్ని తిరిగి అమర్చవలసి ఉంది. మా చిన్నతమ్ముడు ఒక మూత్రపిండాన్ని యివ్వడానికి అంగీకరించాడు.

నేను నాకు ఉన్న డబ్బు అంతా ఖర్చు చేశాను. కిడ్నీ అమర్చడానికి అయే ఖర్చు భరించగల స్థితిలో లేను.

నాకు నెలకు కేవలం రు. 600 మాత్రం ఆదాయం వస్తుంది. నా సోదరుని వైద్యఖర్చులు నా శక్తికి మించినవిగా ఉన్నాయి. మా తల్లిదండ్రులు చాలకాలం క్రితం పోయి ఉండటంచేత సోదరుడు సోదరిది బాధ్యతంతా నేను చూస్తున్నాను.

మూత్రపిండాన్ని తిరిగి అమర్చడానికి రు. 36,600 ఖర్చు అవుతుంది. ధర్మసంస్థలు, ఉదారులు ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. సహాయం ఈ దిగువ అడ్రసుకు పంపగోరుతున్నాను.

ఇట్లు ఎస్. గోవిందరాజులు. 12, మునియప్పచెట్టివీధి, పెరంబూరు, మద్రాసు-600011.

మద్రాస్, 10-7-87.

భూసంస్కరణలేశరణ్యం

అర్యా, ఇటీవల ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాస్తూ భూసంస్కరణలు సత్వరం అమలు జరిగేలా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. అధికారానికివచ్చిన ఇంత కాలానికి ప్రధానమంత్రి మరియు ప్రణాళికా సంఘంవారు భూసంస్కరణలుయొక్క అవశ్యకత గుర్తించారంటే అనందించదగ్గ విషయమేరాజ్యాంగపీఠికలో వ్రాసుకున్న "సామ్యవాదం" ఆ దేశిక సూత్రాల్లో పొందుపరచుకున్న సామాజిక న్యాయం" స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 40 ఏళ్ళు గడిచిన మనం సాధించుకోగలిగామనిః గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సమీప భవిష్యత్తులో వచ్చే అవకాశముందా? మన రాజ్యాంగాన్ని, మనకోసం అపూర్వమైన త్యాగాలుచేసిన మన జాతినేతల ఆశయాన్ని ఎంత దాటుణంగా మోసపుచ్చుతున్నామో ఆలోచించే వాడు ఎందరు? ఈ నాటికూడా గ్రామాల్లో దళవంతులు, భూస్వాములు తమ ఇళ్ళ ముందు "బ్యాండ్ బార్డ్" "జమిందార్" లాంటి బోర్డులను అలంకరించుకొని గుండెలపై చెయ్యివేసుకొని బ్రతుకుతున్నారంటే మనది సోషలిస్టు తరహా ప్రజాస్వామ్యం అని ప్రపంచదేశాలలో ఏ విధంగా గుర్తింపుపొందుతుంది. భూస్వామ్య, ధనికవర్గాల పడగనీడల్లో గ్రామీణ అమాయక ప్రజలు భయం భయంగా కాలం గడుపుతున్నారు. సమాజంలో తీవ్రమైన ఆర్థిక, సాంఘిక అసమానతలు ఉన్నంతకాలంశాంతిభద్రతల సమస్య ఎప్పటికీ కొరగాని కొయ్యలానే ఉంటుంది. ఈ అసమానతలు లాంగిస్తే శాంతిభద్రతల పేరిట ఖర్చు పెరుగుతున్న కోట్ల రూపాయల ప్రజాధనం మరియు దేశాభివృద్ధిని నిర్వీర్యం చేసేవేలకోట్ల రూపాయల సబ్సిడీలు, కంటితుడుపు సంక్షేమ పథకాలకు స్వస్తిచెప్పి ఆ సొమ్మును దేశాభివృద్ధికి వినియోగించుకోవచ్చును.

అనేక యూరప్ దేశాలజాతీయదాయం కంటె మన దేశాన జాతీయదాయం ఎంతో ఎక్కువ, అయితే నేం ప్రపంచ బ్యాంకు దగ్గర అతి ఋణగ్రస్తదేశంగా భారత్ ఘనత వహిస్తోంది. దీనికి ప్రధాన కారణం ప్రథమ రంగమైనవ్యవసాయం, ద్వితీయ రంగమైన పారిశ్రామికరంగం నుండి వచ్చే ఆదాయం కేవలం కొద్దిమంది గుప్పిట్లో కేంద్రీకరించబడి, దేశంలో అత్యధిక శాతం ప్రజలు ఆకలికి, దారిద్ర్యానికి బలైపోతూ జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్నారు. స్వావలంబన, సత్వర అభివృద్ధిమరియు అందరికీ సామాజికన్యాయం లక్ష్యాలుగా గల వర్ధమాన భారతదేశం వీటినిసాధించటానికి భూసంస్కరణలు తప్ప వేరే మార్గమే లేదు.

కె. రాజగోపాలరావు, పొన్నమండ్ర (తూ.గో)

లంచం పుచ్చుకున్నారా! లేదా?...ఏమో తెలీదు!

శ్రీ రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణంలో లంచంపుచ్చుకున్నారా లేదా అన్న విషయంమీద ఒక ప్రముఖ ఇంగ్లీష్ వారపత్రిక ఇటీవలబొంబాయి, మద్రాస్, కలకత్తా, న్యూఢిల్లీనగరాలలో నివసించేప్రజల అభిప్రాయాలతసంబంధించి ఒక నివేదికను ప్రకటించింది.

బోఫోర్స్ వ్యవహారంలో కమీషన్‌గా ఇచ్చింది శ్రీ రాజీవ్‌గాంధీ పుచ్చుకున్నారాఅంటే 41శాతం అవునన్నాడు. 38 శాతం లేదన్నారు. 21 శాతం ఎటూ చెప్పలేమని అన్నాడు.

కమీషన్ శ్రీ రాజీవ్‌గాంధీకాక ఆయన స్నేహితులకు చేరిందా అని అడిగిన ప్రశ్నకు "అవును" అని 67 శాతం బదులుఇవ్వడం ఆశ్చర్యంగానే తోస్తుంది. ఇకపోతే ఈబోఫోర్సుముడుపులు కాంగ్రెస్(ఐ)పార్టీకిచేరి ఉంటుందని 55శాతం అభిప్రాయ పడ్డారు.

తమాషా ఏమిటంటే బోఫోర్స్ గురించి 30 శాతంమంది తెలియనే తెలియదన్నారట.

ఈ నివేదిక వార్తాపత్రికలు చదివే వారికి మాత్రమే పరిమితమైంది. మన దేశంలో ఎక్కువమంది చదువురానివారు. వారికి ఈ పేయిర్‌పాక్స్, బోఫోర్స్, స్విస్‌బాంకు ఖాతాల గురించి తెలిసిఉండే అవకాశం తక్కువ. పలుగా చదువుకున్న వారిలోకూడా గృహిణులు ఎక్కువమంది ఈ రాజకీయాల గురించి పెద్దగా పట్టించుకోరన్నమాట వాస్తవం.

కాబట్టి ఈనివేదికను పూర్తిగా ప్రజాభిప్రాయ వేదికగాభావించడం సబబుకాదు. అలాఅని తోసివేయడం కూడా తగదు.

— వంశీకృష్ణ



(గత సంచిక తరువాయి)

70 కిందకూర్చుని ఉన్న నీలిమని గమనించనట్టే కిష్టమ్మ కెదురుగా ఉన్న మరో సోఫాలో కూలబడింది సరళ. బహుశా అవిశ్రాంతం అదేననుకుందో ఏమో.

నీలిమ గబుక్కున లేచి టివిన్‌డాక్స్ సరళ చేతికిస్తూ "ఇదిగో సరళా, అత్తయ్య ఏవో ఫలహారాలిచ్చింది" అంది. అది సరళ అందుకోబోయేలోపలే భ్రమరాంభ దేగలా వచ్చి వాటి బాక్స్‌ని లాక్కున్నంతపనిచేసి మూతతీసి చూసింది.

"ఏమిటీ. మైసూర్పాకూ కారబ్బూందీనా ? హయ్యారామ. కడుపులోఉండి నెలలు నిండబోతున్న పిల్ల తినాల్సిన తిండేనా ఇది? తెలీకుంటే తెలీనట్టుండకుండదా ?" అంది తన అతి తెలివిని ప్రదర్శిస్తూ.

"అయితే కడుపులో ఉన్నవాళ్ళు తిండి తినగూడదాండీ ?" అమాయకంగా చూస్తూ అడిగింది నీలిమ.

"అహా. తినగూడదు, పస్తులుండాలి" అంది కిష్టమ్మ వెటకారంగా.

"తినటానికేం? గొడ్డు గడ్డితిన్నట్టు తినెయ్యొచ్చుగానీ అరగొద్దా ? ఏవో పళ్ళరసాలూ, హార్లిక్సూ, బిస్కెట్లు లాంటివి కిసుకోవాలగానీ బొరికినకన్నీ తినెయ్యగూడదు" అంది భ్రమరాంబ.

"అలాగాండీ. నాకెలాతెలుస్తాయండీ ఇవన్నీ. మా తెలిసినవాళ్ళమ్మాయొకతె ఉండేది మా ఊళ్ళో. అవిడ నెలలునిండేదాకా ఎప్పుడూ తిండూనే ఉండేది. పొద్దున్నే అరుగంటలకి టిఫినూ కాఫీ, పదిగంటలకి పళ్ళూ ఫలహారాలూ, పన్నెండుకి సుష్టుగా భోజనమూ, మూడుగంటలకి పళ్ళరసమూ, సాయంత్రం బదింటికి టిఫినూ కాఫీ, రాత్రి ఎనిమిదిగంటలకి భోజనంవానిచ్చాక రాత్రి పడుకోబోయే ముందు పెద్ద లోటాడు పాలుతాగేది. ఇంతతిన్నా వాళ్ళత్తయ్య "అయ్యో... ఇదేం తిండే తల్లీ పిచిక తిండి... ఇలా అయితే రేపు నొప్పం కెలా ఓర్చుకుంటావే ?" అంటుండేది. అంది నీలిమ గుక్కతిప్పుకోకుండా.

"అ రాక్షసతిండి తినితిని ఆమె ఏమైందో పాపం" అంది భ్రమరాంబ.

"ఏమీ కాలేదు. మగపిల్లాడిని లక్షణంగా కంది" అంది నీలిమ.

మాట్లాడుతూండేదానీ నీలిమ విమలని గమనిస్తూ తనలోతనే ఆలోచిస్తూకూడా ఉంది. ఎనిమిదోనెల అంటున్నారంతా. కానీ విమలని చూస్తే అలాలేదు. తొమ్మిది నిండుతున్నట్టువిపిస్తోంది. లక్షణాలన్నీ అలాగే ఉన్నాయి. లేకపోతే తప్పైనట్టుంది.

"పిన్నిగారూ. సరళ కెన్నో నెలన్నారూ ?" అంది.

"ఆ సందేహమెందుకొచ్చిందే పిల్లా నీకూ ?" అంది భ్రమరాంబ వింతగా చూస్తూ.

"అహ ఏంలేదులెండి. ఊరికే అడిగాను. ఎన్నోనెలా !"

"ఎనిమిది." అంది క్లుప్తంగా భ్రమరాంబ. ఆ జవాబు చెప్పి నీలిమ జన్మ ధన్యంచేసినట్టు చూస్తూ.

"పెద్ద మినిదానుపత్రి డాక్టర్మేమ్మే చెప్పిందా ?"

భ్రమరాంబ జవాబివ్వలేదు. నీలిమ ఊరుకోలేదు. "కానుపు ఇంట్లోనేనా ?" అడిగింది.

(యింకా వుంది)



సర్గ – 40

అంపకం

తతస్తదవసాంతేషాం ఋక్షవానర రక్షసాం
రాఘవస్తు మహాతేజాః సుగ్రీవమిద మబ్రవీత్

ఋక్షగణం, వానర బలం, రాక్షస బృందం అనందంగా ఉండగా రఘురాముడు సుగ్రీవుణ్ణి ఉద్దేశించి అన్నాడు.

గమ్యతాంసౌమ్య! కిష్కింధాం
దురాధర్షాం సురాసురైః

ఉత్తరకాండ

యామినీపాలవధ్యజాతకావ్యము

పాలయస్వ సహామాత్యైః రాజ్యం
నిహతకంటకమ్ 2

సఖా! సుగ్రీవా! చెప్పు! సురాసురులు కన్నెత్తి చూడలేని కిష్కింధను చేరి మంత్రుల మాటలవాటం పాటిస్తూ నిష్కంటకంగా వానరరాజ్యం పాలించు !

అంగదంచ మహాబాహో !
ప్రీత్యా పరమయాయుతః
వత్స్యత్యం హనుమంతంచ
నలంచ సుమహాబలమ్ 3

చూడు! తుజబలశాలివి నువ్వు. నీకు తోడుగా ఉండదగినవాడే యీ యువరాజు అంగదుడు. పాతకాలం కర మనసులో ఉంచుకోక యీ యువకుణ్ణి అప్యాయంగా చూసుకుంటూ ఉండు అలాగే నీ మేలుకోరే యీ హనుమంతుణ్ణీ, మహాబలుడు నలుణ్ణీ ఆదరంగా చూస్తూ ఉండు.

సుషేణం శ్వశురం వీరం తారం
చందినాం వరం
కుముదం చైవ దుర్ధర్షం నీలంచైవ
మహాబలమ్ 4

నీ మామను సుషేణుణ్ణి బలానికిరూపం యీ తారుణ్ణి, దరిజేరరాని ధీరుడు కుముదుణ్ణి, వానర సేనాధిపతిని నీలుణ్ణి సాదరంగా చూస్తూఉండు !

(సశేషం)

క్రీడా గంజాయి

వెంగ్‌సర్కార్ సమర్థుడు

ఇటీవల జరిగిన పాకిస్తాన్-భారత్ సిరీస్‌లో అద్భుత విజయం పొందిన భారత్‌జట్టు వచ్చే కీలకమైన పోటీలలోపైన న్యూజిలాండ్ జట్టు అత్యంత సమర్థ వంతమైన కెప్టెన్‌గా వ్యవహరించవలసి ఉంది. పాకిస్తాన్ జట్టులో బ్యాటింగ్ ప్రముఖ పాత్రధారి తన్వీర్ తీసుకున్నబౌలింగ్ ప్రతిభలో, యుక్తులలో ఇమ్రాన్‌ఖాన్ జట్టును నడిపించిన తీరు ప్రశంసనీయమైనది. మనజట్టు కెప్టెన్ కపిల్‌దేవ్ స్ట్రాటజీ విషయములో ఇమ్రాన్ వహించిన జాగ్రత్త, యుక్తులు ప్రదర్శించలేక పోయారు. ఇటీవల పోటీలో బ్యాటింగ్ సరాసరిలో అగ్రగామిగా నిలిచిన కర్నల్ వెంగ్‌సర్కార్ కెప్టెన్‌గా సమర్థుడని నా అభిప్రాయం. ఢిల్లీలో జరిగిన ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్‌లో సర్కార్ లేకపోతే భారత్‌జట్టు ఆ సమస్యలు కూడా సాధించి ఉండేదికాదు. కాపున రాబోవు వరల్డ్‌కప్ పోటీలకు కెప్టెన్‌గా కర్నల్ వెంగ్‌సర్కార్‌ను నియమించవలసినదని నా నిశ్చయం. అదేవిధంగా నా అభిప్రాయాలను గౌరవించినందుకు నా కృతజ్ఞతలు.

— కె.యస్.కె. శేఖర్‌బాబు

"రిలయన్స్‌కప్‌కి సారథి" కపిల్‌దేవ్

1987లో భారత్-పాకిస్తాన్ దేశాలు రెండు సంయుక్తముగా నిర్వహించే "రిలయన్స్ కప్"కి భారత జట్టుకు కెప్టెన్సీ బాధ్యత "కపిల్‌దేవ్"కి అప్పగిస్తే బాగా ఉంటుంది. ప్రపంచంలో చేరుకొందిన అతి కొద్ది ఆల్ రౌండర్లలో ఒకరు అయిన భారత్ క్రికెట్‌జట్టు కెప్టెన్ రామ్‌లాల్ నిజంగా కపిల్‌దేవ్" అని ఎన్న వయస్సులో వెయ్యి పరుగులు (1000) చేసి, వంద వికెట్లు (100) తీసుకొని రికార్డు సృష్టించాడు, అప్పటికి కపిల్ వయస్సు 21 సిన్న 27 రోజులు మాత్రమే, ఆ తర్వాత 2 టెస్టు పరుగులు, 200 వికెట్లతో "డబుల్ డబుల్" సాధించాడు. ఇప్పుడు 3 టెస్టు పరుగులు 300 వికెట్లతో "ట్రిబుల్ డబుల్" సాధించాడు. 1983లో 86 పరుగులకు 9 మంది బ్యాట్సుమెన్ పరుగులను కుప్పకూల్చి కపిల్ మరో రికార్డు నెలకొల్పాడు. మరి యితర కెప్టెన్ కూడ ఈ ఘనత సాధించలేదు. ఈ విధంగా ఎన్నో రకాల ప్రయోగాలు చేసి 300 వికెట్లు పడగొట్టి ప్రపంచములో 7వ వాడు. పాకిస్తాన్ చేతిలో ఓడిపోయాడు అని కెప్టెన్సీ బాధ్యత కపిల్‌దేవ్‌కు ఇవ్వకపోవటము నిగ్గుచేటు. 1983లో జరిగినప్పుడు కెప్టెన్సీ కపిల్‌దేవ్ ఇప్పుడు కూడా 1987లో జరుగబోవు రిలయన్స్ కప్‌కి కెప్టెన్సీ బాధ్యత కపిల్‌దేవ్‌కు అప్పగిస్తు "వరల్డ్ కప్" గెలిచే అవకాశాలు ఉన్నాయి. దాన్ధువాడు ఎదుటంటి అవకతవకలు చేయకుండా కెప్టెన్సీ బాధ్యత కపిల్‌దేవ్‌కే ఇస్తారని ఆశిద్దాం.

పులహరి భానోజీ రావు

క్రికెట్‌లోనే మెరుగు

మన దేశంలో క్రికెట్‌కు ఉన్న "క్రేజ్" మరే ఆటకు లేదు. ఎక్కువ మందికి ప్రియమైన క్రికెట్ ఆట అంటే అతిశయోక్తి కాదు. సరైన సదుపాయాలున్నాలేకున్నా క్రికెట్ ఆట అభివృద్ధిచెందకపోవడం అందుకే మిగతా ఆటల్లోకన్నా క్రికెట్‌లోనే భారత దేశం పరిస్థితి మెరుగ్గా ఉంది. వన్ డే పోటీలో భారత్ డే "నెంబర్ వన్" అని చెప్పటంలో సందేహంలేదు. 1986 సంలో భారత్ ఒక్క టెస్టులో కూడా ఓడిపోక పోవడం విశేషం కదా! ఆ ఏడాదిలో భారత్ నాలుగు సీరీస్‌లు ఆడి రెండింటిలో నెగ్గింది. మిగతా రెండు "డ్రా" అయ్యాయి. పదునాలుగు సరీసుల్లో ఒక్క టెస్టు ఓటమి కూడా లేక పోవటం మన భారత క్రికెట్ చరిత్రలో ఇదే ప్రథమం అని చెప్పకోవటం ఎంతో గర్వకారణం మనకి కదా!

తరువాత భారత జట్టు టెస్టుల్లో ఇంత పటిష్టంగా తయారవటానికి కారణం బ్యాటింగ్ బలం. భారత్ జట్టు బ్యాటింగ్‌లో ఇప్పుడు అందరు ఆట గాళ్ళు అరివీరులు. సునీల్ గవాస్కర్ రనరు తాళే పాటి, శ్రీకాంత్ లాంటి డాషింగ్ బ్యాట్సుమన్ మరే జట్టుకూ లేదు. గవాస్కర్ కోసరో సెంచరీలు చేస్తున్నా వెంగసర్కార్, ఎట్టకేలకు తన ప్రతిభను పరుగుల రూపంలో చూపించుకుంటున్న ఆజహరుద్దీన్ వీరందరూ భారత్ బ్యాటింగ్‌కు కొండంతబలం ఇస్తున్నారు.

కపిల్ ఇప్పుడు బౌలింగ్‌లో కన్నా బ్యాటింగ్‌లోనే రాణిస్తున్నాడు. రవిశాస్త్రి, చేతన్ శర్మ, రోజర్ బిన్నీ, మదన్‌లాల్ వంటి ఆటగాళ్ళు ఎన్నదగిన బ్యాట్‌మేన్‌లు. భారత్ జట్టులో ఒకరిద్దరు తప్ప మిగతా ఆటగాళ్ళందరూ బ్యాటింగ్‌లో విపరీతమైన అనుభవ బ్యాట్‌మేన్. భారత జట్టుకు విజయం సాధించి అడుపడుతున్నారు. ప్రపంచంలో అన్ని క్రికెట్ జట్లలోనుఅత్యుత్తమబ్యాటింగ్‌కే భారతజట్టుకే ఉందని చెప్పకోవటంలో సందేహపడ నవసరం లేదు.

— కుమారి పెయ్యేటి చాముండేశ్వరి.

"ముద్దుబిడ్డ" చిత్ర ముహూర్తం

బాలాజీ ఫిలింస్ "ముద్దుబిడ్డ"

నటీనటులు: సూపర్‌స్టార్ కృష్ణ, రజని, సత్యనారాయణ, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, కోట శ్రీనివాసరావు, వేలు, జె.వి. సోమయాజులు, భీమరాజు, వై. విజయ, అన్నపూర్ణ, వల్లం. నరసింహారావు మరియు మాస్టర్ తరుణ్‌కుమార్.

కథ, మాటలు: కొమ్మనాపల్లి గణపతిరావు, పాటలు: ఆత్రేయ, కొమ్మనాపల్లి, సంగీతం: కె.వి. మహదేవన్, కెమెరా: దేవరాజ్, ఎడిటింగ్: అత్మా చరణ్, కళ: పేకేటి రంగా, నృత్యాలు: శ్రీను, ఫైట్స్: సాహుల్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: కె. భ్రమరకుమార్, అసోసియేట్ డైరెక్టర్: దాసరి రామకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్: కె.ప్రభాకర్‌నాయుడు, కో-డైరెక్టర్స్: నాయని చంద్రమోహన్, కృష్ణకిషోర్‌రెడ్డి.

సినిమా వార్తలు

నిర్మాతలు: జి. సత్యనారాయణ, సి.హెచ్. పాపారావు. స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి.

జులై 13 ఉదయం మద్రాస్ బొటానికల్ గార్డెన్స్‌లో షూటింగ్ ప్రారంభం అయింది. క్లాప్: సూర్యనారాయణబాబు, స్విచాన్: రామలింగేశ్వరరావు.

"ముద్దులన్ని ఎన్నిరకాలో
వద్దు నీకు రాని ఇవ్వనా"

అన్న పల్లవిగల ఆత్రేయ పాటను... కృష్ణ-రజనిపై చిత్రీకరించడం ప్రారంభించారు.

షెడ్యూల్స్: జులై 13 నుండి 20 ఆగస్ట్ 14 నుండి 28 సెప్టెంబరు 11 నుండి 22.

— శ్రీనివాస్

అందరికీ న్యాయం

కోర్టుల్లో సాక్ష్యాలు

భారతీయ సాక్ష్యాధినియమం 1878లో అమలులోకి వచ్చింది. కోర్టుల్లో సాక్ష్యాలు ఏ న్యాయసూత్రాలు ప్రకారం చెప్పాలో అందులో నిర్దేశించబడి ఉంది. కోర్టుసిద్ధాంతాల్లో తరచుగా ఉటంకింపబడిన విషయాలు ఆధారంగా సత్యంచెప్పడానికి సాక్ష్యాలిస్తుంది. ప్రతివాది సాక్ష్యాల్లోని సత్యం రాబట్టడానికి న్యాయవాదులు క్రాస్ పరీక్ష చేస్తుంటారు. ఇది కొంతవరకూ న్యాయవాది తెలివిమీద ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. సాక్షి దాచుకుందామనే విషయాలు అడ్డదారులు చెబుతూ తెలియ చెప్పిన సంఘటనల్లోని అంతర్ రహస్యాలు వెలికి చెప్పేందుకడానికి న్యాయవాది జాగ్రత్తగా ఆలోచించి ప్రముఖ ప్రశ్నలు వేయాలి. ముఖ్యంగా ఏ పరిస్థితుల్లో ఓ సంఘటన జరిగింది. దానికి కారణాలు ఫలితాలు తత్ సంబంధితమైన ఇతర సత్యాలు గురించి న్యాయవాదులు ఇడుపటికి ప్రశ్నలు వేస్తూ సత్యం రాబట్టడానికి ప్రయత్నం చేయాలి.

వాది ప్రతివాదులు తమ న్యాయవాదులకు నిజం చెప్పిన ప్రకారం న్యాయవాదులు కోర్టుల్లో వాదిస్తాడు. లేదంటే కొన్ని పరిస్థితుల్లో న్యాయవట్టాం ప్రకారం తమ క్లయింటుకు సహాయం చేయడానికి న్యాయవాదులు చట్టప్రకారం కొన్ని సలహాలు ఇవ్వక తప్పదు.

సాక్ష్యం రెండు రకాలుగా ఉంటాయి. 1) వ్యక్తులద్వారా జరిగిన సంఘటనలు చూసిన సంఘటనలు కోర్టుల్లో చెప్పడానికి సాక్ష్యాన్ని పిలిపిస్తారు. 2) కోర్టుల్లో తగిన పత్రాల ద్వారా ఇతర వస్తువుల ద్వారా సాక్ష్యాలు నిరూపించడానికి ప్రయత్నం చెయ్యవచ్చు. ఏ సాక్షి అయినా తెలిసి అబద్ధం చెప్పినా తప్పు సాక్షిగా కోర్టులో నిలుచున్నా అసంగతి రుజువైతే న్యాయమూర్తి ఆ సాక్షికి తగిన శిక్ష కూడా విధించవచ్చు. కోర్టుల్లో చదరికాస్త సాక్ష్యాలు, గొంతులు సరిపోయినట్లే న్యాయపరమైన సాక్ష్యంగా తీసుకోవచ్చని 1964 లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. భారతదేశంలో కేసు నిర్వహణలో పరస్పరసాక్ష్యాలువాదోపవాదాలు తీర్పులు ఉంటాయేగాని ప్రత్యేకంగా అనధికార న్యాయమూర్తులు (జూరీ) లేరు. న్యాయమూర్తి కేసులోని వాస్తవిక సంఘటనలు పరిశీలించి చట్టపరంగా వున్న సమస్యను పరీక్షచేసి తీర్పు ఇస్తాడు.

సాధారణంగా వాదిప్రతివాది చెప్పే సాక్ష్యాలు తమ మీద్దు కోర్టులూ హక్కులూ గురించివ్యక్తిరేత్తగా చెప్పడం సహజం. కాని వాది చెప్పిన విషయాలు సరిగా ఉన్నాయంటూ పరిపరిచి చెప్పే మరికొందరు సాక్ష్యాలు అవసరం. అలాగే ప్రతివాదికి కూడా, కాని ఆ సాక్ష్యాలు చెప్పేవారు వాది ప్రతివాదులకున్నేహ బంధుత్వాలు లేకుండా నిష్పాక్షిక వ్యక్తులై ఉంటే ఆ సాక్ష్యానికి బలం చేకూడుతుంది. లేకపోతే ప్రతిపక్ష న్యాయవాది ఆ సాక్ష్యాలు బలహీనపరచడానికి బంధుత్వం స్నేహం కారణంగా బలవంతపుసాక్ష్యాలుకోర్టులో ఇస్తున్నారని ఆరోపణ చెయ్యవచ్చు.

ఐతే న్యాయస్థానాలముందుకారుండా ప్రత్యేక ట్రిబ్యునల్స్ ముందు అన్ని హంగులతో ఇదువలలైపు సాక్ష్యాలు తీసుకుని పూర్తిగా కేసు విచారణచేసే పద్ధతులు అవలంబించనక్కర్లేదు. న్యాయమూర్తి సహజ న్యాయసూత్రాలు పాటిస్తూ విచారణ జరిపి తీర్పు చెప్పవచ్చును. అదే విధంగా ఈ సాక్ష్యాలు చట్టం ప్రభుత్వాల రంపెనీలు లేదా ఇతర వ్యక్తులు చేసే విచారణలకు వర్తించదు. ఐతే కార్మిక న్యాయస్థానం ముందు కార్మికులు చెప్పే సాక్ష్యాలు సరిగా ఉన్నట్టుగానే భావించి అని సరిగా లేదనే విషయం రుజువు చేసే బాధ్యత యాజమాన్యాలకు అప్పగించబడుతోంది. ఐతే ట్రిబ్యునల్స్ సాక్ష్యాలు తీసుకుని వాటి ఆధారంగానే తమ తీర్పు చెప్పడానికి ప్రయత్నం చెయ్యాలని 1972 లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

— పోతుకూచి సాంబశివరావు

అత్తిలి వీధులలో వరాహ విహారం

అత్తిలి, జులై 22: ఇక్కడ ఏ సందు వెతికినా- పందులు తారసపడుతూ ఉంటాయి. అన్ని రోడ్లమీద నిర్భయంగా సంచరిస్తూ దాటవాడుతూ అడ్డంపడుతూంటాయి. బురదగుంటల్లోంచి రోడ్లమీదకు వచ్చి పక్క వివిధంచుచుంటూంటే దాటవాడుల బట్టలు పట్టిపాంచుతున్నాయి. పందులవల్ల పరిసరాలు శుభ్రత లేకపోవడమేగాక అశ్యంత ప్రమాదకరమైన పెద్దపులవాపు వ్యాధి సోకుతుందని తెలిసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఒకసారి సుమారు 35 పందుల్ని పంచాయితీవాడుకుతరమార్చారు. అయినా పందుల యజమానులు వాటిని వృద్ధిచేసి మూసమీదకు వదులుతున్నారు.

అత్తిలిలో పందులు ఎక్కువగా జూనియర్ కాలేజి దగ్గర, పాఠశాలలు, కాన్వెంట్ దగ్గర ఉంటున్నాయి. పందులపై కర్య తీసుకుంటే వాటి యజమానులు బయటికి వచ్చి వాటి పోషణభారం వహిస్తారు. ఇటి చివరగా ఉంచి ఆరోగ్య వాతావరణంఏర్పరచడానికి పీలుపుతుంది.

ఏ రాజకీయ నాయకుడైనా ఎన్నికలలో పదవుల కోసం పోటీపడటానికే కాదు ప్రజల ఆరోగ్యం రక్షించేందుకుఅనువైన వాతావరణం ఏర్పరచడానికి కూడా ప్రయత్నించాలి.

పందులు రోడ్లమీదకు వస్తూ అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. రోడ్లన్నీ ఎంత అపరిశుభ్రంగా ఉంటాయో వర్ణించలేం. ప్రత్యక్షంగా చూడలేనంత దాదుణంగాను, దుర్వాసనతోను ఉంటుంది వాతావరణం. అధికారులు పరిసరపరిశుభ్రత కోసం పందులపై కర్య తీసుకుంటే బాగుంటుంది. (వి)

బదిలీ వ్యతిరేక సదస్సు

ఖమ్మం, జులై 22: ఉపాధ్యాయుల మూకుమ్మడి బదిలీల ఉత్తర్వును వెంటనే రద్దు చేయాలని ఇక్కడి గుమస్తాల సంఘ భవనంలో జరిగిన బదిలీల వ్యతిరేక సదస్సు తీర్మానించింది. వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఈ సదస్సును నిర్వహించాయి. ఎస్.టి.యు నాయకుడు శ్రీ బి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించాడు. యు.టి.ఎఫ్ నాయకుడు శ్రీ జి. లక్ష్మయ్య, పి.ఆర్.టి.యు. నాయకుడు శ్రీ సి. హెచ్. దాబూరావు ప్రసంగించారు. ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులందరూ ఐక్యంగా పోరాడాలని వక్తలు కోరారు. ఏయిడెడ్ ఉపాధ్యాయులకు 1980 వే స్కేలును వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సి.ఐ.టి.యు. జిల్లా కార్యదర్శి శ్రీ ఎస్. రామచంద్రరావు, డి.వై.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎం. గుజ్జారావు ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి శ్రీ వెంకట్‌లు ప్రసంగిస్తూ, ఉపాధ్యాయులకు మద్దతు తెలిపారు.

శంకరరావు విమర్శ

ఉపాధ్యాయులను డివిజన్ నుండి డివిజన్‌కు బదిలీ చేయబూనటం ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని జిల్లా జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ గోపగాని శంకరరావు విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులపై వందల మారిగా కక్ష సాధింపు చర్య చేపడుతున్నదని, ఉపాధ్యాయులు. నాన్ గెజిటెడ్ ఆఫీసర్లు గెజిటెడ్ ఆఫీసర్ల సమ్మె చేయడం శ్రీ యన్.టి. రామారావు ప్రభుత్వంలో పరిపాటి అయిందని, ఈ నిర్ణయంతీసుకునే ముందు ఆయా సంఘాలకు చెందిననాయకులను మరియు సీనియర్ రాజకీయవేత్తలను సంప్రదిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి తన హుందా తనాన్ని ప్రదర్శించాలని శ్రీ శంకరరావు విజ్ఞప్తి చేశారు. (వి)

ఖమ్మం జిల్లాలో సేద్యపు బావులు

ఖమ్మం, జులై 22: ఈ ఆర్థిక సంవత్సరంలో ఖమ్మంజిల్లా పెద్దాయిలాం సహకారసంస్థ ఆశ్చర్యంలో రు. 180లక్షల వ్యయంతో హరిజనులకై 600 సూక్ష్మ సేద్యపుబావులు నిర్మించనున్నట్లు జిల్లాకలెక్టర్ శ్రీ ఐ. వై. ఆర్. కృష్ణారావు తెలిపారు. ఖమ్మం డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు యిక్కడ జరిగిన అధికారుల సమావేశంలో సమీక్షించారు.

సాంఘిక అటవీ పెంపకం కార్యక్రమాన్ని ముమ్మరం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మండల కేంద్రప్రధానంలో బండోన వర్గంవారి ప్రయోజనార్థం దుర్గాణాల సముదాయాన్ని నిర్మించనున్నట్లు జిల్లా పెద్దాయిలాం సహకారసంస్థ కార్య నిర్వాహకాధికారి శ్రీ బి. జకయ్య కోరారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ ఎన్. విశ్వేశ్వరరావు జిల్లాపరిషత్ అధికారి శ్రీ కె. దామోదరరావు, జిల్లా ప్రణాళికాధికారి శ్రీ పుల్లారెడ్డి, రెవిన్యూ అదనపు అధికారి శ్రీ ఎ. వి. సూర్యారావు పలువురు అధికారులు పాల్గొన్నారు. (వి)

భీమవరం ఇంజనీరింగ్ కాలేజీలో కొత్తకోర్సులు

భీమవరం, జులై 22: భీమవరంలోని సాగి రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ అనే కొత్త కోర్సులను ప్రారంభించుటకు యూనివర్సిటీ త్రిసభ్య సంఘం సూత్రప్రాయంగా అంగీకరించినదని కళాశాల పాలకవర్గ కార్యదర్శి శ్రీ సాగి అద్యుతరామరాజు తెలిపాడు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ విభాగముల లోని సీట్ల సంఖ్యను 300కు పెంచాలని కోరామనీ; పాలిటెక్నిక్ డిప్లమా హోల్డర్స్ కోసమని నడుపుతున్న మూడేళ్ళ డిప్లోమా కోర్సులో ఈ ఏడాది నుంతి అనంగా సివిల్ ఇంజనీరింగ్ కోర్సుకూడా ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జనార్దనరెడ్డి తెలిపాడు.

అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌కు లక్ష రూపాయల వ్యయంతోను, క్లాసు రూములను అదనంగా లక్షల రూపాయల వ్యయంతో బస్ షెల్టర్ నిర్మిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి తెల్పారు.

ఈ కళాశాల ప్రయివేట్ యాజమాన్యంలో నడపబడుతూ 30 ఎకరముల విస్తీర్ణంలో నెలకొల్పబడి, కోటి రూపాయిల విలువగల భవన సముదాయంతో అన్ని లేబరేటరీ సౌకర్యములతో నిర్వహింపబడుతూ యూనివర్సిటీ అధికార బృందంచే ప్రశంసింపబడిందని ప్రిన్సిపల్ శ్రీ రెడ్డి పత్రికల వారికి చెప్పారు. (వి)

బుట్టాయిగూడెం గణపవరం రోడ్డు దుస్థితి

గణపవరం, జులై 22: గణపవరం మీదుగా కామయ్యపాలెం చేరుకునే బుట్టాయిగూడెంరోడ్డు గత 6,7 సంవత్సరాలుగా అంతాపాంతాలేని స్థితిలో గోతులతో నిండిఉన్నదని గణపవరం ప్రాంతీయులు తెలిపారు.

అనేక సందర్భాలలో రోడ్డు బాగాలేక బస్సులు రద్దుచేస్తున్నారని, ఉన్న ఒకే బస్సుకూడరాకపోయినపరోజున గ్రామాంతర్యానికి వెళ్ళవలసినవారు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని పలువురు మహిళలు వివరించారు.

ఈ రోడ్డులో బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం డిపో డిపోనడిపే ఆర్.టి.సి బస్సులుకూడా గణపవరం వరకే ప్రస్తుతం నడుస్తున్నాయని, రోడ్డు రిపేరు జరిగితే ఆ బస్సులు కామయ్యపాలెం వరకూపొడిగించగలమని ఆర్.టి.సి. అధికారులు హామీ ఇచ్చారని గణపవరం గ్రామస్తులు కొందరు తెలిపారు.

రోడ్డు ప్రస్తుతం పంచాయితీరాజ్‌శాఖ క్రింద ఉండటంవల్ల గిరిజన ప్రాంతాలలో గిరిజనాభివృద్ధి సంస్థ నిధులు ఉన్నా రోడ్డు వేసేందుకు పంచాయితీరాజ్‌శాఖ అనుమతి కోరలేదని, పంచాయితీరాజ్ అధికారులు ఈ రోడ్డును ఐ.టి.డి.పికి అప్పగించివేసేస్థితిలోఉన్నదనిగణపవరం గ్రామానికి చెందిన శ్రీ పి. ఉదయ ధాన్యకరరావు తెలిపారు.

ఈ రోడ్డును వెంటనే బాగుచేసి ప్రజలకు సౌకర్యం కలుగ చేయాలని గిరిజనులు, గిరిజనేతరులు అభిధిష్టున్నారు.

ఆకివీడు లైన్స్ క్లబ్ కార్యవర్గం

ఆకివీడు, జులై 22 స్థానిక లైన్స్ క్లబ్ వారు 87-88కి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

డా॥ వి.వి. ప్రతాప్ సుహాస్ అధ్యక్షులు, శ్రీ వానపల్లి బాబూరావు కార్యదర్శి, శ్రీ చుల్లారెడ్డి వెంకటరామారావు కోశాధికారి, ఈ కార్యక్రమాన్ని శ్రీ వి. లక్ష్మీపతి నిర్వహించారు.

తదుపరి కార్యదర్శి శ్రీ వానపల్లి బాబూరావు, క్లబ్‌కు అయిదు లక్షల ఖర్చుతో నూతన భవనాన్ని నిర్మించుటకు నిధులు సేకరిస్తున్నామని, ముఖ్యదారులు ముందుకు వచ్చి లక్షరూపాయలు బూరి విరాళం ఇస్తే భవనానికి వారి పేరుపెట్టుటకు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని, ఈ అనుకూలాన్ని దాతలు ఉపయోగించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. (వి)

స్వయంప్రతిపత్తి కాలేజీలో కొత్తకోర్సులు

భీమవరం, జులై 22: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌వారు ఇటీవల స్థానిక డి.యన్.ఆర్. కళాశాలకు స్వయం ప్రతిపత్తిని కలుగచేశారు. ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రాంతీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్రొత్తగా మరో ఆరు కోర్సులు ప్రారంభించాలని కళాశాల పాలకవర్గం అధ్యక్షులు శ్రీ గోకరాజు రంగరాజు, కార్యదర్శి శ్రీ ముదునూరి రామరాజు పత్రికలవారికి తెల్పారు. అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, పెట్రో కెమికల్ ఇంజనీరింగ్, ఫిషరీస్, కంప్యూటర్ సైన్స్ ఎలక్ట్రానిక్స్ లైబ్రరీ సైన్సు కోర్సులు నూతనంగా ప్రారంభించబడతాయని, స్వయం ప్రతిపత్తి కేవలం డిగ్రీ తరగతులకు మాత్రమే వర్తిస్తుందని, ఇంటర్మీడియట్, పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు, పాదుం కళాశాల విభాగాలకు యీ స్వయం ప్రతిపత్తి వర్తించదని వారు వివరించారు.

రాష్ట్ర మొత్తంమీద 25 కళాశాలలకు స్వయం ప్రతిపత్తి కల్పించగా, ఆంధ్ర విశ్వ విద్యాలయ పరిధిలో 7 కళాశాలున్నాయని, అయితే మన రాష్ట్రంలోనే గల యితర విశ్వ విద్యాలయం పరిధిలోని కళాశాలల్లో గల పోస్టు గ్రాడ్యుయేట్ విభాగాలకు కూడా, కేవలం ఆంధ్ర విశ్వ విద్యాలయ పరిధిలో గల ఏడు కళాశాలలకు ఆ అవకాశం లేకుండా చేశారని వారన్నారు. ఈ కళాశాలలో గల పోస్టు గ్రాడ్యుయేట్ విభాగానికి కూడా స్వయం ప్రతిపత్తి కల్పించారని వారు అభ్యర్థించారు.

ఈ స్వయం ప్రతిపత్తి కళాశాలలోని విద్యా విషయాల పరీక్షల నిర్వహణల వంటి వ్యవహారాలను గూర్చి పత్రికల వారికి వివరీకరిస్తూ శ్రీ రామరాజు, ఈ కళాశాలలో పాఠ్యప్రణాళిక తయారీ పరీక్ష పేపర్లు దిద్దటం లాంటి పనులను విశ్వ విద్యాలయానికి బదులు స్వయం ప్రతిపత్తి గల విద్యా సంస్థలే నిర్వహించుకుంటాయని తెలిపారు. ఇటువంటి గురుతరమైన బాధ్యతలు నిర్వహించడంలో అవకతవకలు గాని పొరపొచ్చాలు గాని తొర్లకుండాపటిష్టవంతమైనచర్యలు తీసుకునేటందుకై తమికనాడులోనికోయంబత్తూరులోని ఒక స్వయం ప్రతిపత్తిగల కళాశాల పని విధానాన్ని పరిశీలించే నిమిత్తమై ఒక అధ్యయన బృందాన్ని అక్కడకు పంపించాడమని వారు తెలిపారు. కళాశాలను అయిదు సంవత్సరాల కాలం సమర్థవంతంగా నిర్వహించి విద్యా ప్రమాణాలను పెంచేందుకై కాయిదు కృషి చేయనున్నట్లు తదనంతరం ఈ కళాశాలను డీమ్డ్ యూనివర్సిటీగా ప్రకటిస్తారని వారు తెలిపారు.

ఈ స్వయం ప్రతిపత్తి కళాశాల పరిపాలన వ్యవహారాలను గూర్చి శ్రీ రంగరాజు, శ్రీ రామరాజు వివరీకరిస్తూ, కళాశాల పాలన బాధ్యతలను మూడు సంఘాలు నిర్వహిస్తాయని వారంలో బోర్డు లవ్ స్టడీస్, అకడమిక్ కౌన్సిల్, బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ త్వరలో ఆవిర్భవిస్తాయనివారన్నారు. అయితే ఈ కమిటీలలో యాజమాన్యం ప్రాధాన్యం కేవలం నామ మాత్రమే! కళాశాల ప్రిన్సిపాల్‌లో కాలు అధ్యాపక వర్గం, విద్యార్థి వర్గం, యు. జి. సి. విశ్వవిద్యాలయం ప్రతినిధులు, విద్యావేత్తలు ఈ కమిటీలో సభ్యులుగావుంటారని వారన్నారు

లకు ఏడాదికి 2 లక్షల చొప్పున యు. జి.సి. అందుకు సంబంధించిన అంద చేస్తుందని, కళాశాలలో ప్రవేశానికి ప్రస్తుతం అమలులో గల రిజర్వేషన్ నిబంధనలు పాటిస్తాయని, యీ స్వయం ప్రతిపత్తిని సంతరించుకున్న కళాశాలల్లో సకాలంలో పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెంటనే ప్రకటించే అవకాశం ఉంటుందని, తద్వారా విద్యా సంవత్సరం వృథా కాగల ప్రమాదాన్నినివారించవచ్చునని, ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రణాళికకు ఛోటిక్ విధానికి 180రోజులపాటు బోధన, విద్యార్థినీ విద్యార్థులు 30రోజులు ఫీల్డ్‌వర్క్‌కు హాజరు కావల్సి వుంటుందని వారుతెలియలూ తెలిపారు.

అయితే, ప్రస్తుతం అమలులోగల పాఠ్య ప్రణాళికతో యీ సంవత్సరం ప్రారంభింపబడ గలదని, వచ్చే విద్యా సంవత్సరం నుండి క్రొత్త పాఠ్య ప్రణాళిక అమలు జరుపబడ గలదని, కళాశాల విస్తరణలో భాగంగా ఏడు లక్షల రూపాయల వ్యయంతో భవన సముల నిర్మాణం చేపట్టామని కళాశాల పాలక వర్గం అధ్యక్షులు శ్రీ రంగరాజు, కార్యదర్శి శ్రీ రామరాజు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వి. వి. ఎ. నరసింహరాజు కూడా పాల్గొన్నారు. (వి)

పాఠశాల దుస్థితి

తాళ్ళపూడి, జులై 22: తాళ్ళపూడి ఉన్నత పాఠశాలావరణములో నున్న మండల ప్రజాపరిషత్ యాజమాన్యంలో గల ప్రాథమిక పాఠశాల ఒక పాకలో నడుస్తోంది. అందు 150 మంది వరకు పనిచేయు విద్యార్థులు చదువుకుంటున్నారు. పేరుకు విద్యార్థిసంకాని అక్కడ ఆ పనివాడు ఎంచకెండి వానకు తడుస్తున్నారు.

ఆ పాకపై తాటి ఆకులు లేవు. వెదురుతో కట్టిన ఆకారం మాత్రం పాకను గుర్తుచేస్తుంది. పిల్లలకు కూర్చొనుటకు బల్లలులేవు. ఉపాధ్యాయులకు కూడా కుర్చీలు లేవు. నుంచొని పాఠాలు చెప్పడం కనిపించింది. పిల్లలు మట్టినేలపైనే కూచుంటారు. వర్షంవస్తే అంతా మట్టికనుక బురదై పోతుంది. ఆ పాక కూడా మం. ప్ర. పరిషత్తువారు కట్టించినది కాదని, ఆ గ్రామస్తులు కట్టించారని చెప్పుచున్నారు.

వెంటనే దానిని మరమ్మత్తులు చేయించి పిల్లలకు, ఉపాధ్యాయులకు కూర్చొనుటకు బల్లలు, కుర్చీలు వేయాటు చేయాలి. లేదిలో పాఠశాల ఆశయము దిశలపై దానిపై చేయు గుర్రం తాబ్రుడిదలో పోసిన పన్నీరౌతుంది. (వి)

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* పి. రియజ్‌ఖాన్ - భర్తపురం
తులారాశిలో జన్మించినందు 1988 నుండి జీవితం బాగుంటుంది.

* పి. శ్రీనివాసులు - భర్తపల్లి
ప్రస్తుతం మంప్రదశా బుధాంతరం బాగానే వుంటుంది. 1988 నుండి గోచారరీత్యా మరికొంత బాగుపడుతుంది.

* పి. మైథిలి - జగ్గయ్యపేట
ఇంతవరకు కాకపోతే 1991 మార్చి 4 నుండి 1993 జూలై 28 వరకుగల రాహుదశలో సర్వాంతరంలో వివాహయోగం.

* పి. వెంకటలింగం - యిప్పటి దశాశేషం తప్పుగా వ్రా

టీచర్ల రాలీ

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, జులై 22 :
సొంత రెవెన్యూ డివిజన్ నుంచి మరో డివిజన్‌కు బదిలీ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ పంచాయతీరాజ్ శాఖ ఉపాధ్యాయులు సోమవారం నాడు అసెంబ్లీ వద్ద నిరసన ప్రదర్శన జరిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన 20వేల మంది పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు జరిపిన ఈ ప్రదర్శనకు రాష్ట్ర ఉపాధ్యాయుల సమాఖ్య చైర్మన్ శ్రీ డి. సత్యనారాయణరాజు నాయకత్వం వహించారు. అనంతరం ఉపాధ్యాయ నాయకులు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావుకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించి ఆ ఉత్తర్వును రద్దు చేయమనికోరారు.

ఏజెంట్లు కావలెను

వాటర్ ప్రూఫ్ బార్జాలను, ఫిల్టర్ క్లాత్‌ను హెచ్చు కమీషన్‌పై అర్హత్ పేరరించు ఏజెంట్లు కావలెను, దరఖాస్తు చేయండి.
M/s. Chemiprcof Corporation
P.O. Box 7785,
Mulund,
Bombay-400 080.

నోటీసు

జిల్లా మునిసిఫ్ వారికోర్టునందు
కల్వకుర్తి, జిల్లా : మహబూబ్‌నగర్
O.S. No. 46/1986
Between :
కెనరాబ్యాంకు, కర్నూల్ బ్రాంచి-వారి
మరియు
జిల్లా అమ్రిత్‌సాగర్‌రెడ్డి మరియు ఇతరులు —ప్రతివాదులు
To,
1) జిల్లా అమ్రిత్‌సాగర్‌రెడ్డి, తండ్రి పి. రంగారెడ్డి, వయసు: 32 యేండ్లు, వృత్తి: వ్యవసాయం, R/o చల్లానువల్లి, గ్రామం, పోస్టు. కర్నూల్, తా॥ కల్వకుర్తి, జిల్లా: మహబూబ్‌నగర్
2) దారియా బంగయ్య తండ్రి బి. రామయ్య, వయసు: 50 యేండ్లు, వృత్తి: వ్యవసాయం, R/o మహేశ్వరం, తా॥ మహేశ్వరం, జి॥ రంగారెడ్డి

పైన చెప్పిన బ్యాంకు మీ నుండి రూ. 6843-90లను దావా వేసిన తేదీ నుండి దావా పరిష్కారం అయ్యేవరకు సంవత్సరానికి 11.5% భవిష్యత్ వడ్డీతోపాటు వసూలుచేసికొనుటకు దావా వేసిందనియు, మీ హాజరు నిమిత్తం 30-7-1987 నాటికి వాయిదా వేయబడిందని యిందు మూలంగా తెలియజేయడమైనది. పైన చెప్పిన తేదీనాడు కోర్టుకు హాజరుకాని పక్షంలో మీ పక్షంలో విచారించబడి మీకువ్యతిరేకంగా ఎక్స్‌పార్టీ డిక్రీ యివ్వబడునని తెలియజేయడమైనది. కోర్టు ఉత్తర్వుతో
జి. సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి
అడ్వొకేటు

నోటీసు

జిల్లా మునిసిఫ్ వారి కోర్టులో
కల్వకుర్తి, మహబూబ్‌నగర్ జిల్లా
O.S. No. 33/1986
Between :
కెనరాబ్యాంక్, కర్నూల్ బ్రాంచి-వారి
మరియు
బి. కె. ప్రభాకర్ మరియు మరొకరు —ప్రతివాదులు.
To,
1) జెనారి బొనాలి ప్రభాకర్ తండ్రి బొనాలి, వయసు: సుమారు48 యేండ్లు, వృత్తి బోనల్ ఆఫీస్, ఎ.పి.డి.డి.సి. ముషీరాబాద్, హైదరాబాద్, యొక్క మార్కెటింగ్ సెక్షన్‌లో వుద్యోగి
2) బిందియా బంగయ్య తండ్రి బి. రామయ్య, వయసు: 50 యేండ్లు, వృత్తి: వ్యవసాయం, R/o మహేశ్వరం, తా॥ మహేశ్వరం, జి॥ రంగారెడ్డి

పైన చెప్పిన బ్యాంకు మీనుండి రూ. 1500/-లను దావా వేసిన తేదీ నుండి సంవత్సరానికి 12.95%రేటున దావా పరిష్కారం అయ్యేవరకు భవిష్యత్ వడ్డీతోపాటు వసూలుచేయుటను దావా వేసినారనియు, మీ హాజరు నిమిత్తం 30-7-87నాటికి వాయిదా వేయబడిందనియు యిందుమూలంగా తెలియజేయడమైనది. పైన చెప్పిన తేదీనాడు మీరు కోర్టునకు హాజరుకానిపక్షంలో మీ పక్షంలో విచారించబడి, ఎక్స్‌పార్టీ డిక్రీ మీకువ్యతిరేకంగా యివ్వబడునని తెలియజేయడమైనది. కోర్టు ఉత్తర్వుతో
జి. సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి
అడ్వొకేటు

24న దుకాణాల సిబ్బంది నాయకుని నిరాహారదీక్ష

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, జులై 22 :
దుకాణాల గుమస్తాలు దుర్భర జీవితాలను మెరుగుపరుస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు పరచాలని డిమాండ్‌చేస్తూ ఆంధ్రప్రదేశ్ షాప్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ నందిరాజు శ్రీహరిరావు ఈనెల 24వ తేదీన ముఖ్యమంత్రి నివాసంముందు నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించినట్లు షాపు వర్కర్స్ యూనియన్ జంట నగరాలశాఖ అధ్యక్షుడు శ్రీ ఎన్. రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

షాపు గుమాస్తాలు ఉద్యోగాలపై భద్రత కలిగించే ఏర్పాట్లు చేయాలని షాపు చట్టాలను కచ్చితంగా అమలు జరపాలని కనీస వేతనాలను అమలు పరచాలని, ప్రతి గుమాస్తాకు ఉద్యోగ నియామక పత్రాలను ఇప్పించాలని, తదితర డిమాండ్ల సాధనకు ఈ నిరాహారదీక్షను చేయనున్నట్లు ఆయన తెలిపారు.

హెచ్.ఇ.సి అధికారులకు యాజమాన్యం ఆదేశం

రాంచి, జులై 22 :
లాకౌట్‌లో వున్న హెవి ఇంజనీరింగ్ కార్పొరేషన్ యాజమాన్యం దాదాపు 4000 మంది అధికారులను, సూపర్‌వైజర్లను ఇటీవల తీయించుకున్న షో లోతో వచ్చి విధినిర్వహణకు హాజరు కావాలని ఆదేశించింది.

లాకౌట్ ఎత్తివేయగానే పని ప్రారంభించటానికి వీలుగా యంత్రాలను సరైన స్థితిలో వుంచటానికి యీ చర్య తీసుకున్నారు. ఇదిలా వుండగా సంస్థ సాధారణ కార్యకలాపాలకు భంగకరంగా ఘెరావ్, దాడులు, అవాంఛనీయ విధానాలను అవలంబించారనే ఆరోపణతో 115 మంది ఉద్యోగులను తిన్నిన్ చేశారు.

ఇరాన్ దౌత్యాధికారిపై ఫ్రెంచి పోలీసుల దాడి

లండన్, జులై 22 : జెనీవా నుంచి పారిస్‌కు వెళుతున్న తన దౌత్యాధికారిని ఫ్రెంచి పరిధిలోపల పోలీసులు గత శనివారం నాడు చిరక దాడారని, అరెస్టు అన్నట్లుగా చేశారని ఇరాన్ ఏర్పాడు చేసింది.

ఈ సంఘటన వల్ల నిరసన తెలిపేందుకు టెహరాన్‌లోని ఫ్రెంచి దౌత్యవేత్తకు నిరసన ఇరాన్ విదేశాంగశాఖ అధికారులు తెలిపించారు. తమ నిరసనకు సంతాపసూచకంగా ఫ్రెంచి ప్రతినిధ్యాన్ని తీసివేయడం జరిగింది.

ఈ సంఘటన వల్ల ఇరాన్, పాన్సులు మధ్య గల సంబంధాలు మరింత దెబ్బతిన గలవని భావించ బడుతోంది.

మరణించే హక్కు

న్యూయార్క్ (న్యూజెర్సీ), జులై 22 :: ఆత్మహత్య మహాపాపం అన్నాడు ప్రాచీనుడు. నాగరికత మురిసిపోతున్నకొద్దీ ఆత్మహత్యకూడా మనిషికి వున్న హక్కు అంటున్నాడు.

అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్ర న్యాయస్థానం రోగంతో బాధపడే మనిషికి మరణించే హక్కును ప్రసాదించింది.

ఈ హక్కును ఉపయోగించుకొని ముర్రేవుడ్లర్ అనే 65ఏళ్ళ వృద్ధుడు రోగ బాధనుండి శాశ్వత నిద్రలోకి జారిపోయాడు.

అతడికి 1983లో పక్షవాతం వచ్చి మంచం ఎక్కాడు. అతడ అన్నం మ్రింగ లేక పోయే వాడు. గొట్టం ద్వారా ఆహారం లోపలికి వెళ్ళేది. యాతన పడలేక భర్తదాకిరి చేయలేక భార్య ఇన్నాళ్ళు నరకం అనుభవించాడు. భార్య ఎట్టకేలకు తెగించి కోర్టు వారి నుండి అనుమతి కోరింది. కోర్టు అనుమతి లభించిన తరువాత జులై 10వ తేదిన భర్త నోటిలో నుండి ఆహారపు గొట్టాన్ని తీసివేసింది. రోగబాధ నుండి అతడు శాశ్వతంగా విముక్తి పొందాడు.

ముర్రేవుడ్లర్ శవాన్ని ఆదివారం నాడు పూడ్చివేశారు.

కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అతని మరణాన్ని వెల్లడించ లేదని అటార్నీ జేమ్స్‌టోస్కీ చెప్పాడు.

భర్తవిమోచనానికి శ్రీమతి వుడ్లర్ ముందుగా సిద్ధపడినప్పటికీ, ఆహారపు గొట్టం తీసివేయ వలసి వచ్చే టప్పటికి ఆమె హృదయం భరించ లేక పోయిందని అటార్నీ చెప్పాడు.

ఒకవ్యక్తి తనకోరికలను, అవసరికి మరణమైనాసరే, నెరవేర్చుకొనడానికి అనుమతించవలసిన సందర్భాలు వస్తాయని కోర్టు తీర్పు యిచ్చినట్లుఅటార్నీ తెలిపారు.

"ఇది దుస్సంప్రదాయానికి నాంది" అని కోర్టు తీర్పును వ్యతిరేకించిన జాన్ టామిల్కి అన్నాడు. ఈయన న్యూజెర్సీలోని "జీవించేహక్కు" సంఘానికి అధ్యక్షుడు.

కోర్టు తీర్పుపై స్టేయివ్వని సుప్రీం కోర్టు న్యాయమూర్తి దొరకనిపక్షంలో 32సంవత్సరాల క్రితం ఆహారం అందిస్తున్న గొట్టాన్ని తొలగించే నిలువునా ప్రాణం హరించే ప్రమాదం వుందని మరొక కేసులో జస్టిస్ రాబర్ట్‌క్లిఫర్డ్ పేర్కొన్నాడు.

ప్రధాని ప్రాసిక్యూషన్‌కు అనుమతించవచ్చునా? వెంకట్రామన్ సందిగ్ధం

న్యూఢిల్లీ, జులై 22 : అవినీతి ఆరోపణలపై ప్రధానమంత్రిని ప్రాసిక్యూట్ చేసేందుకు ఒక ప్రైవేటు వ్యక్తికి అనుమతి యిచ్చే అధికారం రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతికి వుందా అనే విషయంలో రాష్ట్రపతిగా ఎన్నికైన శ్రీఆర్. వెంకట్రామన్ సందిగ్ధంగా వున్నాడు.

"రాజ్యాంగంలో ఈ విషయం గురించి ఏమీ లేదు అని శ్రీ వెంకట్రామన్ "వీక్" పత్రిక ప్రతినిధి శ్రీ కె. గోపాల కృష్ణన్‌కు యిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు.

ప్రశ్న: అవినీతి ఆరోపణలకి సంబంధించి ప్రధానిపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి యివ్వవలసిందిగా ఇటీవల పత్రికా రచయిత రాజేందర్ పూరి జనతా నాయకుడు భార్జి ఫెర్నాండెజ్ న్యాయవాది రామ్ జెఠ్మలాని కోరాడు. అటువంటి అనుమతి రాష్ట్రపతి యివ్వవచ్చునని మీరు భావిస్తున్నారా?

శ్రీ వెంకట్రామన్: రాష్ట్రపతికి ఆ అధికారం వుందేమో మొదట పరిశీలించవలసివుంటుంది. నాకుతెలియదు. రాజ్యాంగంలో ఏమీ చెప్పలేదు. అందువల్ల న్యాయనిపుణుల చేత, రాజ్యాంగ నిపుణుల చేత ఈ విషయాన్ని పరిశీలించవలసియుంది.

ఇక రెండవ విషయం నేరారోపణకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యధారాలు అనబడున్నాయా అన్నది పరిశీలించారి. ఎవరో ఏదో విషయం ప్రానినంత మాత్రం చేత ఆమోదించడానికి వీలులేదు. ప్రానిన విషయానికి కొంతసాక్ష్యాధారం చూపాలి. అదంతా రాజ్యాంగ న్యాయనిపుణుల సలహాను కోరేముందు జరగ వలసిన పని.

ప్రశ్న: ఈ విషయానికి సంబంధించి రాష్ట్రపతికి అధికారాలు వున్నాయని అంటూలే కేసులో తేలిపోయిందని కొందరు న్యాయవాదులు అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం చెబుతారా?

శ్రీ వెంకట్రామన్: అంటూలే కేసు రాష్ట్రపతి అధికారాలు ఒకే రకమైనవి కాకపోవచ్చు. రాష్ట్రానికి వర్తించిన



అంశం కంద్రానికి వర్తించకపోవచ్చు. రెండూ సమానం కావు. ఉదాహరణకు కేంద్రానికి సంబంధించి మంత్రిమండలి వుండాలని రాజ్యాంగం చెబుతున్నది. రాష్ట్రాల విషయంలో రాజ్యాంగం ఈ మాదిరిగా చెప్పడం లేదు. గవర్నర్ అధికారాలు స్వీకరించవచ్చు. రాష్ట్రపతి నిబంధన కావచ్చునని భీతి రాజ్యాంగ నిర్మాతల మనసులో వుండివుండవచ్చు.

40 ఏళ్ళ అనంతరం రాజ్యాంగాన్ని మీరు చూస్తున్నారు. రాజ్యాంగం రూపు దిద్దుకున్న కాలాన్ని చూడాలి. అప్పుడు దాని దేశాలలో నియంతలు పుట్టుకొస్తున్నారు. రాజ్యాంగ నిర్మాతలు అప్పటి విషయాన్ని మనసులో వుంచుకున్నారు.

ఇంగ్లండు రాజు లేదా రాణికి వుండే అధికారాలే రాష్ట్రపతికి వుంటాయని డాక్టర్ అంబేద్కర్ పదేపదే ఎందుకు చెప్పాడు: దేశాధినేతగా వుంటాడేగాని పరిపాలన చేయడని ఎందుకుచెప్పాడు: పాలకులు నియంతలుగా మారుతున్న పరిస్థితులు అని. మన రాజ్యాంగం వికృత రూపం కలించడం రాజ్యాంగ నిర్మాతలకు యిష్టంలేదు. ఈ అధికారం రాష్ట్రపతికి వుండనేవాడు అధ్యక్ష తరహాపద్ధతిని కోరుతున్నారనుకోవాలి.

ప్రశ్న: మీకేమీ సమస్యలు వుండవని భావిస్తున్నారా?

శ్రీ వెంకట్రామన్: లేదు,ఏ పదవిలో వున్నా నాకెట్టి సమస్యాలేదు, ఇప్పుడు కూడా వుండుండనుకోను.

ప్రశ్న: రాష్ట్రపతి, ప్రధాని మధ్య ప్రస్తుతం వున్న మర్షణలు వ్యక్తిగతమైనవా?

శ్రీ వెంకట్రామన్: అభిప్రాయ విభేదాలేగాని మర్షణలు కావు.

వివాదాస్పదమైన పెండింగులోని తరోలాలిల్లు విషయం ప్రస్తావిస్తూ,దీనిపై న్యాయాధికారులను, అటార్నీ జనరల్‌ను సంప్రదిస్తామని, స్వయంగా బిల్లును పరిశీలిస్తానని శ్రీ వెంకట్రామన్ చెప్పాడు.

రాజ్యాంగం ప్రకారం బిల్లును రాష్ట్రపతి పార్లమెంటుకు తిప్పి పంపవచ్చునని, మంత్రి వర్గానికి పంపారాదని ఆయన చెప్పాడు.

రాజ్యాంగం 78వ అధికరణానికి సంబంధించి వివాదమేమీ లేదని ఆయన అభిప్రాయపడ్డాడు.

"సమాచారం కోరేహక్కు రాష్ట్రపతికి వుంది. ప్రధాన మంత్రి ఆ సమాచారాన్ని వీలయినంతవరకు యిచ్చితీరాలి. ప్రతి విషయం రాష్ట్రపతి అడిగి తెలుసుకోవాలనిలేదు. ప్రధానమంత్రి రాష్ట్రపతి కోరిన సమాచారాన్ని పరిశీలించి పాద్యమయినంత ఎక్కువ సమాచారాన్ని అందివ్వడానికి ప్రయత్నించాలి అని శ్రీ వెంకట్రామన్ తెలిపాడు.

ప్రశ్న: ప్రధానికో ఏవైనా అభిప్రాయ భేదాలువస్తే వాటిని గురించి ప్రధానితో మాట్లాడకారా? లేక ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకారా?

శ్రీ వెంకట్రామన్: విభేదాలు వస్తాయని అనుకోను. సలహాలిచ్చి మార్గదర్శనం చేయడం రాష్ట్రపతి కర్తవ్యం.

ప్రేలేనక్షత్రం సూపర్‌నోవా తెచ్చిన సమస్య

నిర్మ, జులై 22 : ప్రేలే నక్షత్రాన్ని పరిశీలించటానికి ప్రపంచంలోని వివిధ విదేశాలనుంచి శాస్త్రజ్ఞులు ఆస్ట్రేలియా వస్తున్నారుగాని, ఆస్ట్రేలియాలో అదిమ నివాసులు మాత్రం యీ శాస్త్రజ్ఞుల పరిశోధనాన్ని వ్యతిరేకిస్తున్నారు.

ప్రేలుతున్న యీ నక్షత్రం "సూపర్నోవా-87 ఏ" అని వ్యవహరిస్తున్నారు.

ఇది నక్షత్ర చరిత్రలో చాలా అపూరూపం, అరుదైన సంఘటన గనుక యీ పన్నివేళాన్ని అధ్యయనం చేసేందుకు చాలా దోహదం అయ్యేట్లు, ఖగోళ శాస్త్రజ్ఞులు అంతరక్షంలోకి రాకెట్లను ప్రేలుస్తున్నారు. కాని వారికి దిగువనే పెద్ద సమస్య ఎదురయింది.

ఈ సమస్య చెప్పాలంటే కేవలం క్రింది, దిగువ సమస్యే కాదు భూగర్భ సమస్య అనే పేర్కొనవలసి వస్తుంది.

1950 దశకంలో బ్రిటిషు అణుపరీక్ష వలన పురాతనకాలం నుంచి వస్తున్న తమ నేలను విడిచిపోయిన "ఎబ్జంట్ ఐలజరా" ప్రజలు ఆస్ట్రేలియా, పశ్చిమ జర్మనీ, అమెరికా మొ॥ రా మూడు దేశాలుకలిసి నిర్వహిస్తున్న రోదసి పరిశోధనా ప్రాజెక్టును ప్రతిఘటించేందుకు తిరిగి వస్తున్నారు.

ఖగోళ శాస్త్రంలో భూగర్భంలో వుండే "రాకానిబల్లి"(గేబ్‌గోవాన్)ను పరిగణనలోకి తీసుకోవటం లేదని, వాడు అంటున్నాడు. దాన్ని లెపటం అ బల్లి ఇష్టపడదు అంటున్నారు.

"దాన్ని కదిలిస్తే అదిమేల్కొంటుంది, అది పెద్ద సమస్య అవుతుంది" అని దక్షిణ ఆస్ట్రేలియా రాష్ట్రంలో 150 మంది గల ఆదివాసి చెప్పిన తెగ వారి ప్రతినిధి, ఆర్నీ బార్టన్ అన్నాడు.

ఫిబ్రవరి 23న కనుగొనబడిన "సూపర్నోవా" 170 వేల ఏళ్ళ కిందట మెగెల్లాన్ మేఘాలలో మదూరు ప్రాంతంలో దద్దరిల్లి చేసిన సంఘటన. తయారయిపోతున్నయీ నక్షత్రం విజ్ఞానశాస్త్రరంగం వారికి అరుదైన అవకాశం అందిస్తున్నది. ఈ నక్షత్రం "మేగెలానిక్ క్లౌడ్" (లేదా మేఘమండలం) అనబడే ప్రక్కనే వున్న "పాంపుంత"లో ఇది దృశ్యమానం అవుతుంది.

అమెరికా అంతరిక్షసంస్థ నాసా 10 సంవత్సరాల కార్యక్రమం పరిశీలిస్తున్నది. అక్టోబరు మధ్యభాగంలో ఒక రాకెట్ ప్రయోగిస్తుంది. తర్వాత మరో 5 రాకెట్లను ప్రయోగిస్తుంది.

ప్రయోగించే వివిధ రాకెట్ల నుంచి రెండేసి బూస్టర్ రాకెట్లు తిరిగి భూమికి చేరతాయి. శాస్త్రీయ అంశాలతోకూడిన "పే లో డ్" "పారాషూట్" ద్వారా క్రిందికి చేరుతుంది, ఇదే ఆదిమ నివాసులకు సమస్య అనివాడు అంటున్నాడు.

3 సంవత్సరాల కిందటే తమ నేలకురావ్వ ప్రభుత్వంతూ మిహక్కుల చట్టంద్వారా తిరిగివచ్చినవి,అందుచే మళ్ళీ తమనేలపై వైజ్ఞానిక పాదపాము గ్రి నేరరించటానికి దక్షణాశాల అర్యర్థన తమకుగిట్టదని, యీ ఆదివాసులు, రక్షణశాలవారి కోర్కెను త్రోసిపుచ్చారు. అయితే యీ తగాదాలో ఆదివాసులు గెలిచే అవకాశం చాల తక్కువఅని వారి న్యాయవాది దార్బీ బస్సీ పేర్కొన్నాడు.

వాషింగ్టన్, జులై 22 :
భారతదేశాన్ని మరి కొన్ని దేశాలను మినహాయిస్తే 1988 ఆఖరువరకు అభివృద్ధి అయాలు బాగా తక్కువగా ఉన్నట్లు ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొన్నది.

మినహాయించిన దేశాలలో చైనా, దక్షిణకొరియా, బ్రెజిల్ కూడాఉన్నాయి.

42 ఏండ్లక్రితం "చనిపోయిన" రష్యన్ సైనికుడు సజీవుడే!

మాస్కో, జులై 22 :
ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో జర్మన్లకు చిక్కి యుద్ధం అయిపోగానే స్వగృహానికివచ్చి "చనిపోయినట్లు"గా ప్రచారం చేయించుకున్న ఒక రష్యన్ సైనికుని వుదంతం 'నెడెల్యా' అనే సోవియట్ పత్రిక ప్రచురించింది.

"జర్మన్లతో పోరాడలేక లొంగిపోయాను. నిర్బంధ శిబిరంలోగడిపాను. తిరిగి స్వరాష్ట్రం యుక్రెయిన్ చేరుకున్నాను. అలా లొంగిపోయినందుకు నన్ను సైబీరియాకు ప్రవాసం పంపిస్తారని భయపడ్డాను. అందుకే నా భార్యతోను కొడుకుతోను చనిపోయినట్లు ప్రచారం చేయమని చెప్పగా వారలాగే చేశారు" అని అధికారులకు చెప్పాడు.

అతని పేరు కస్పా వంచెంకో. వయస్సు 79 ఏండ్లు. సుమారు 42 ఏండ్లు వంట యింట్లోనే గడిపాడు. ప్రపంచమంతా అతను మరణించారని నమ్మింది. పైగా విచిత్ర ఏమంటే అతని భార్య ప్రతి ఆదివారం యుద్ధవీరుల సమాధిని దర్శించి భక్తుల "శ్రద్ధాంజలి" ఘటించేది.

రిలయన్స్ వరల్డ్ కప్‌కు వెస్ట్ ఇండీస్ జట్టు

కింగ్‌స్టన్, జులై 22 :
అక్టోబరులో భారత-పాకిస్తాన్ దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్న రిలయన్స్ వరల్డ్ కప్ క్రికెట్ పోటీలో పాల్గొనే ఈ క్రింది 14 మంది సభ్యులతో కూడిన వెస్ట్ ఇండీస్ క్రికెట్ కంట్రోలు బోర్డు ప్రకటించింది. వివియన్ రిచర్డ్స్ (కెప్టెన్), గార్డెన్ గ్రీనిడ్జి, డెస్మాండ్ హేయన్స్, రిచీరిచర్డసన్, కార్ల్‌హూపర్, జెఫ్ డూజాన్, గన్‌లోగే, కార్ల్‌టిలెబెస్ట్ విన్‌స్టన్ బెంజామిన్, రోజర్ హార్పర్, ఎల్లీబాప్టిస్టు, కర్టిలీవాల్స్, టో నీ గ్రే, జోయల్ గార్నర్, వీరుగాకా మరో అయిదు మందిని రిజర్వులో ఉంచారు.



గుంటూరులో ఈ 20న జరిగిన ఘోరఅగ్నిప్రమాదంలో మరణించిన 60 సంవత్సరాల వృద్ధుడు పొట్టాళం వెంకటేశ్వర్లు (ఫైలోటో), నాలుగేళ్ళ నాలుగు కోడె మర్లి శాస్త్రనరావు (కెందిఫోటో)లం మృతదేహాలున్న దృశ్యం.

భూగర్భ జల వినియోగంపై అదుపు

గాంధీనగర్, జులై 22 : భూగర్భ జలాలను విచక్షణారహితంగా బయటకు తీసి వాడటాన్ని అదుపుచేయటకు తగిన చట్టాన్ని రూపొందించవలసిందిగా కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి శ్రీ రామానంద్‌యాదవ్ సంకల్పించారు.

కేంద్రపాలిత ప్రాంతాలు, దక్షిణాది రాష్ట్రాలు మొట్టమొదటి ప్రాంతీయ సదస్సును ఆయన ప్రారంభిస్తూ, నేడు మనం తీస్తున్న నీరు వేలాది సంవత్సరాల పురాతనమైనదన్నారు.

భూగర్భజలం వనరులు తక్కువగా ఉంటగా, వాటిని వాడుకోవడం మాత్రం విపరీతంగా ఉందని ఆయన అన్నాడు.

అదుపు లేకుండా విచక్షణారహితంగా భూగర్భ జలాలను వాడుతూ ఉంటే, నీటి వనరుల త్వరలోనే ఎండిపోతాయని ఆయన హెచ్చరించారు. ఎవరైనాఇబనుక తప్పుకుంటే పన్ను చెల్లించాలి. అదే నీటి విషయంలో అయితే ఏమి చెల్లించ నక్కర్లేదని ఆయన అన్నాడు.

సాంప్రదాయంగా ఉన్న వర్షపునీటి సేద్యాన్ని తిరిగి చేపట్టాలని, భూగర్భజల రక్షిత జల సదుపాయంకై నీటిని పంపిణీ చేసే ఆధునిక సాంకేతిక విద్యానాన్ని ఉపయోగించాలని శ్రీ యాదవ్ చెప్పాడు.

వ్యవసాయం గూర్చి చెప్పుతూ ఇదిమరొక సమస్యఅని, ముఖ్యంగా నీరు ఉన్న ప్రాంతాల్లో కూడ నీటికి కొరతఉంటుందని అన్నాడు. రైతులకు వ్యవసాయంలో సాగునీటి విషయమై వివరంగాచెప్పననాడు నీటిని పొదుపుగా వాడుకొంటారని చెప్పాడు.

మంచినీటి సౌకర్యం

ఏడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో దేశంలోని ప్రతి గ్రామానికిమంచి నీటి వసతికై రూ. 7700 కోట్లు కావాలని అంచనా చేయగా కేవలం, రూ. 3400 కోట్లు మాత్రమే కేటాయించారని, రూ. 4 వేల కోట్లు లేదా పుందని అన్నాడు.

నీటి వసతిలేనిగ్రామాలుగా ప్రభుత్వం 2 లక్షల 27 వేల గ్రామాలను గుర్తించిందని, మొదటి దశలోనే 93 వేల గ్రామాలకు మంచినీటివసతి కల్పించడం ఆనందంగా ఉందని, మిగతా లక్ష 34 వేల గ్రామాలకు 1990 నాటికి మంచి నీటి వసతి కల్పించబడుతుందన్నాడు.

డిసెంబరు ఆఖరుకు కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)
న్యూఢిల్లీ, జులై 22 : డిసెంబరు ఆఖరి నాటికి అన్ని రాష్ట్రాలలో పార్టీ ఎన్నికలు పూర్తి అవుతాయన్న విషయంలో ఎ.ఐ.సి.సి.(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీదాజీయాకు ఎలాంటి సందేహం ఉన్నట్టు లేదు. జనవరిలో ఎ.ఐ.సి.సి. కార్యవర్గం ఎన్నుకోవడానికి సహకరిస్తుందని కూడా అన్నారు.

వచ్చే నెల ఎ.ఐ.సి.సి. (ఐ) సమావేశం తరువాత సంస్థాపరమైనఎన్నికలు జరుగుతాయన్నారు.

నాయకత్వం సమస్యపై లోగడ పార్టీ ఎన్నికలు వాయిదా పడితాయన్నారు.

నాయకత్వాని విగ్గుతేల్చే సంఘం నివేదికలు రాకపోయినా ఈసంవత్సరం ఎన్నికలు జరుగుతాయన్నారు వివిధముఖ్యమైన విధానాలకు సంబంధించి సమీక్షించడానికి పార్టీ ఎన్నికలలో పరాజయానికి గల కారణాలను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన సంఘం నివేదిక రాగానే పార్టీ వ్యవస్థలో మార్పులు సాధ్యం కాగలవు.

కాజీసాన్‌లోను తదితర రాష్ట్రాలలో జరుగుతున్న వాదం కార్యకలాపాలను ప్రస్తావిస్తూ కాంగ్రెసు పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ వంటిది కాదని, అభిప్రాయభేదం వల్ల నాయకుని భర్తరఫ్ చేయనవసరం లేదని శ్రీ ఛాటియా అన్నారు.

హోంశాఖమంత్రి శ్రీ వి.పి.సింగ్‌పై క్రమశిక్షణాచర్య తీసుకునే యోచనను పార్టీ నాయకత్వం చేయడం లేదని ఎ.ఐ.సి.సి.(ఐ) కోశాధికారి చెప్పారు.

కాంగ్రెసు సిద్ధాంతాల పట్ల శ్రీ రాజీవ్ గాంధీ నాయకత్వం పట్ల శ్రీ వి.పి.సింగ్ పదేపదే తన విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తున్నారని శ్రీ కేసరి అన్నాడు. అలాంటి సందర్భంలో శ్రీ వి.పి.సింగ్‌పై చర్య తీసుకునే ప్రసక్తి ఏముందన్నాడు.

వి.పి.సింగ్‌పై ప్రస్తుతపరిస్థితిలో ఎలాంటి చర్య తీసుకున్నా అతనికి రాజకీయంగా ఉపయోగపడుతుందని భావించే వర్గం ఒకటి ఉంది.

డా॥ లక్ష్మీప్రసాద్ విదేశ పర్యటన

విశాఖపట్నం, జులై 22 : హిందీ సాహిత్యంలో బహుముఖ ప్రతిభ గ్రహీత,ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీ విభాగపు అధ్యాపకుడు డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఉత్తర అమెరికా లెదాగ సంఘం వారి ఆహ్వానంపై సెయింట్ లూయిస్‌లో జరుగుతున్న 6వ తెలుగు మహాసభల్లో పాల్గొనుటకు ఈనెల 9వ తేదీన బొంబాయి నుండి బయలుదేరి అమెరికా వెళ్ళారు. ఈసందర్భంగా ఆయన నెల రోజులు ఫ్రాన్స్, ఇటలీ, ఇంగ్లాండ్ తదితర యూరప్ దేశాలలో పర్యటించి, అక్కడి విశ్వవిద్యాలయాలను సందర్శించి అక్కడి విద్యావిధానం గురించి అధ్యయనం చేస్తారు. డా॥ లక్ష్మీప్రసాద్ 10 హిందీ, తెలుగు గ్రంథాలను, వందలాది వ్యాసాలను ప్రచురించారు.

రక్షణ మంత్రిత్వ శాఖ

డిఫెన్స్ వైండింగ్, ఆంధ్రా రోలర్ ఫ్లోర్‌మిల్స్, 9-4-80, టిర్‌పాస్, సెకండ్‌లాన్సర్ రోడ్, హైదరాబాద్-500008 వద్ద ప్రోగుపడి వుంచులో వుంచిన సుమారు 200 మెట్రిక్ టన్నుల పనికిరాని గోధుమను ఫీల్డ్ డైరెక్టర్ ఆఫ్ పర్చేజ్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్, ఆర్మీ పర్చేజ్ ఆర్గనైజేషన్, న్యూఢిల్లీ వారిచేతన్న తోటనే వున్నవిధంగానే అను వద్దతిమీద వేలంద్వారా అమ్మబడును. ఆంధ్రా రోలర్ ఫ్లోర్ మిల్స్, 9-4-80 బెర్సన్, సెకండ్ లాన్సర్‌రోడ్, హైదరాబాద్-500008 ఆవరణలో 29-7-87నాడు ఉ॥ 11 గంటలకు యీ వేలం నిర్వహించబడును. విజయం పొందిన పాటదారు(లు) వేలం ముగిసిన వెంటనే పాట సొమ్ములో 25%ను దరావస్తు సొమ్ముగా క్రింద నగదుగా చెల్లించవలెను. మిగిలిన సొమ్మును వేలం జరిగిన తేదీనుండి అట పనిరోజులలో చెల్లించవలెను. విజయం పొందిన పాటదారు(లు) నడుపను వేలం జరిగిన తేదీనుండి పద్దెనిమిది పని రోజులలోగా పూర్తి మొత్తం చెల్లించి తీసికొనిపోవలెను. ఇతర నియమనిబంధనలు వేలం సమయంలో తెలియజేయబడును.

davp 686 (119) 87

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం. 10/87-88/Const

భాడేపేట రైల్వే స్టేషన్‌వద్ద క్వార్టరింగ్ యూనిట్ నకు హైటెన్షన్ మరియు లోటెన్షన్ పవర్ - సప్లయి ఏర్పాట్లు కొరకు యీ క్రింది పంతకందారులనుండి కోరబడుచున్నవి.

1) సుమారు ఖరీదు : రూ 146000/-
2) దరావస్తు సొమ్ము : రూ. 3700
3) టెండరు డాక్యుమెంటు ఖరీదు రూ. 53-05 (టెండరు డాక్యుమెంటు ఖరీదు రూ. 50/- + 5¾% ఎస్. టి రూ. 2-75/- ఎస్‌టి మీద 10% వంతున సర్ ఛార్జి రూ. 0-28) + పోస్టు ద్వారా టెండరు డాక్యు

స్కూలు బిల్డింగుకు పగుళ్ళు

రంగనపలం, జులై 22 :

రంగనపలం మండలం పరిధిలో తరిమెలకు సమీపాన నున్న "చింతమేరుపల్లె" గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనానికి పగుళ్ళు ఏర్పడటంతో విద్యార్థులు భయపడుతున్నారు.

ఈ భవనమునందు 19-11-71న పాఠశాలను ప్రారంభించారు. ఈభవన నిర్మాణం జరిగి సుమారు 16 సంవత్సరాలు అయింది. అయితే భవనంలోని రెండు గోడలకు పగుళ్ళు ఏర్పడ్డాయి.

ఈ పాఠశాల యందు సుమారు 40 మంది దాకా విద్యార్థులు చదువుకుంటున్నారు.

అధికారులు యీ భవన విషయమై తగు చర్యలు తైకొని, పాఠశాలను మరొక భవనంలోనికి మార్చాలని పలువురు కాంక్షిస్తున్నారు.

అనంతపురం డి.సి.సి. బాంకు ఎన్నికలు

అనంతపురం, జులై 22 :

అనంతపురంజిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షునిగా శ్రీ జి. రామన్న చౌదరి, ఉపాధ్యక్షునిగా శ్రీ నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఇద్దరినీ తెలుగుదేశం పార్టీ బలపరిచింది

రాధాకృష్ణయ్య శ్రేష్ఠి దంపతులకు సన్మానం

అనంతపురం, జులై 22 :

రష్యా ప్రజలు శాంతిప్రియులు, దౌర్జన్యాన్ని సహించలేనివారు అని ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీ కె. రాధాకృష్ణయ్యశ్రేష్ఠి ప్రశంసించారు.

మాస్కోలో జరుగుచున్న "ఫెస్టివల్ ఆఫ్ ఇండియా"లో ఆయన తన భార్య శ్రీమతి శకుంతలమ్మతో సహా పాల్గొని స్వగ్రామం కల్లూరుంటు తిరిగి వచ్చారు. వారికి నూనెమిల్లర్లు, ఐందు మ్రిదులు సన్మానం చేశారు.

ఆ సభలో మాట్లాడుతూ రష్యా ప్రజలు ఐక్యతలో, స్వాతంత్ర్యరక్షణంగా దేశ ప్రగతికి పాటుపడతారని అన్నారు. వారికి భారతప్రజలు, సంస్కృతిపట్ల విపరీతమైన గౌరవభిమానాలు వున్నాయని ఆయన చెప్పారు.

ఈ అభినందనసభలో శ్రీఎన్.రామారావు కూడా ప్రసంగించారు. శ్రీ మేడసుబ్బయ్యశ్రేష్ఠి కృతజ్ఞతలు తెలిపారు. (వి)

మహిళలందరూ విద్యావంతులు కావాలి

కడప, జులై 22 :

కులమత భేదాలులేకుండా మహిళలందరూవిద్యావంతులు కావాలని కడప జిల్లా కలెక్టర్ శ్రీమతి చందనాఖాన్ అన్నారు. బుద్ధాయిపల్లి సమీపంలోనిదారికం ఆశ్రమ పాఠశాల విద్యార్థినులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. మహిళలు విద్యావంతులైతే ఆమెతోపాటు ఆమె కుటుంబ సభ్యులందరూ విద్యావంతులవుతారని ఆమె అన్నారు. ఆశ్రమ పాఠశాల ప్రగతిని కలెక్టరు కొనియాడారు.

పదవ తరగతి పరీక్షలలో తమ పాఠశాల 97శాతం ఉత్తీర్ణత సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. కమలమ్మ తెలిపారు. మొత్తం 39 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా 29మంది ప్రథమ శ్రేణిలో, ఎనిమిది మంది ద్వితీయ శ్రేణిలో, ఒకరు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని, ఒకరు మాత్రం ఫెయిలయ్యారని చెప్పారు. ఏడవ తరగతి పరీక్షలలో పాఠశాల విద్యార్థినులు 96 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు.

వస్త్రవ్యాపారుల బంద్

తాడిపత్రి, జులై 22 :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధించిన యెంట్రి టాక్సుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ టెక్సుటైల్స్ కార్పొరేషన్ పిలుపుమేరకు తాడిపత్రి క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ సుబ్రమణ్యం అధ్యక్షతలో పట్టణ జవుళి అంగళ్లు అన్నియు 16, 17, 18 తేదీలు బంద్ పాటించాయి. (కం)

పోరాటం మాది, ప్రచారం వాళ్ళది : రాజీవ్ ధ్వజం

న్యూఢిల్లీ, జులై 22:

అవినీతిపై తన ప్రభుత్వం చేపట్టిన ముమ్మర పోరాటాన్ని కొని శక్తులు తమ ప్రైవేటు కార్యక్రమం కింద మలచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ప్రధాని శ్రీరాజీవ్‌గాంధి ఆరోపించాడు.

ఆ అవినీతిని అంతమొందించడానికి ముందుపెన్నడూ ఏ ప్రభుత్వం చేపట్టని రీతిలో తాముసాహసించి పోరాడుతుంటే కొందరు ఇదంతా తమ గొప్పేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన వివరించాడు.

ఒకవంక ఈ విధంగా ప్రచారం చేసుకుంటూ మరొకవంక వీడుదేశంలో అత్యంత అవినీతిపరులయిన వ్యక్తుల పంచన చేరుతున్నారని కూడా ప్రధాని విమర్శించాడు.

"కాంగ్రెస్‌పార్టీ గతంలో చాలా సవాళ్ళను ఎదుర్కొన్నది. దేశాన్ని బలహీనపరచడానికి అప్పుడప్పుడూ కొన్ని అవాంఛనీయశక్తులు పార్టీలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ శక్తులను విదేశీయుల అండదండలు బాగాలభిస్తున్నాయి" అని ప్రధాని తెలిపాడు.

సుస్థిర ప్రభుత్వం మాత్రమే స్వేచ్ఛను, స్వతంత్ర విధానాలను పరిరక్షించగలదని ఆయన అన్నాడు.

బుధవారం ఉదయం నుంచీ వేలాది ప్రజలు ప్రధాని నివాసంవద్ద గుమిగూడి ఆయనకు మద్దతు ప్రకటించారు. ప్రధాని వారిసమస్యలు విని ప్రసంగించటం ఆరంభించగానే చాలా పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

వివిధరాష్ట్రాలనుంచి వచ్చిన పార్లమెంట్ సభ్యులు, నాయకులు కూడా ఆయనను కలసి మద్దతు ప్రకటించారు.

కృష్ణా, గోదావరి తీరాల్లో చమురుకు రు 500 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22 :

గోదావరి, కృష్ణా నదీ తీరప్రాంతాలలో చమురు, సహజవాయువులను వెలికి తీయడానికి 1979 నుంచిఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం 500 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని చమురు సహజవాయువుల సంస్థ గోదావరికృష్ణా ప్రాజెక్టు ఉన్నతాధికారి ఒకరు పత్రికా విలేకరులకు తెలిపారు.

చమురు సహజవాయువుల నిక్షేపాలు గోదావరి కృష్ణానదీ తీర ప్రాంతాలలో అపారంగా ఉన్నదృష్ట్యా వాటిని వెలికి తీసే కార్యక్రమాన్ని ఉధృతం చేయడానికి ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో మరిన్ని నిధులు ఖర్చుచేయనున్నట్లు ఆయన చెప్పారు.

కోస్తాతీర ప్రాంతాలలోగల సహజ వనరులను వెలికితీసి రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిసంస్థ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఇందుకు సంబంధించి,రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని కూడా నియమించిందని త్వరలో ఆ కమిటీ ప్రభుత్వానికి నివేదిక కూడా సమర్పించనున్నదని ఆయన చెప్పారు.

కృష్ణా, గోదావరి తీరప్రాంతాలలో లభ్యమయ్యే సహజవాయువులో 75 మెగావాట్ల విద్యుత్‌కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. అదే విధంగా కాకినాడలో నిర్మాణం అవుతున్న గోదావరి ఎరువుల కర్మాగారంలో సహజవాయువులో డయో అమోనియం ఫాస్ఫేట్ ఉత్పత్తి చేయాలని యోచిస్తున్నట్లు ఈ అధికారి తెలిపారు.

ఈ తీర ప్రాంతంలో చమురు సహజవాయువు వెలికి తీయడానికి ఇందుకుగాను మిలియన్ క్యూబిక్ మీటర్ల త్రవ్వకానికి అత్యధిక మొత్తంలో ఖర్చు చేస్తున్నట్లు డి.ఎన్.జి.సి. అధికారి తెలిపారు. చమురు సహజవాయువులు వెలికి తీయడానికి దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందిస్తున్నామని ఆయన చెప్పారు.

చమురు బావులు త్రవ్వకానికి ప్రస్తుతం 5 రిగ్గులు పనిచేస్తున్నాయని ఎడవ పంచవర్ష ప్రణాళికాంతానికి మరో ఏడు రిగ్గులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు.

చమురు సహజవాయువుల అభివృద్ధికి అనుపుగా నిక్షేపాలు లభ్యమయ్యే ప్రాంతాలను రెండు క్షేత్రగిరీలుగా వర్గీకరించామని బొంబాయి హైదరాబాదు మొదటి క్షేత్రగిరీగాను గోదావరి, కృష్ణా, కావేరీ తీరప్రాంతాలను రెండవ క్షేత్రగిరీగాను వర్గీకరించామని ఆయన చెప్పారు.

కృష్ణా, గోదావరి తీర ప్రాంతాల నుంచి రోజుకు 1. మిలియన్ క్యూబిక్ మీటర్ల సహజవాయువును సరఫరాచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలం అంతానికి రోజుకు మూడు మిలియన్ల క్యూబిక్ మీటర్ల గ్యాసు సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

నిర్ణయించిన ఒక నిర్దిష్టమైన కేంద్రం నుంచి పరిశ్రమలకు సహజవాయువును సరఫరా చేయడానికి నర్సాపురం నుంచి కొవ్వూరు వరకు పైపులైను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

రోజుకు 63 వేల క్యూబిక్‌మీటర్ల సహజవాయువును అగ్రో ఇండస్ట్రీస్ పేపరు, చక్కెర పరిశ్రమలకు సరఫరా చేయడానికి ఈ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఆయన చెప్పారు.

ఈ సమావేశానికి ఒ.ఎన్.జి.సి అధికార్లతోపాటు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థకు చెందిన ఒక అధికారి పాల్గొన్నారు.

వరంగల్లు మునిసిపాలిటీలో ఖాళీల భర్తీ

వరంగల్లు, జులై 22 :

మునిసిపల్ సమావేశం జరుగుతుండగా కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ చెరుకు శ్రీను అసభ్యంగా మాట్లాడడంపట్ల విరసనగా తెలుగుదేశం కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. దీనిపై వివిధ అంశాలను చర్చించి ప్రతిపాదనలు చేయడం పిన సమావేశంలో అయోమయ పరిస్థితి ఏర్పడి సభ పది నిముషాలు వాయిదా పడింది.

అసభ్యకరంగా మాట్లాడిన కాంగ్రెస్ కౌన్సిలరును సస్పెండ్ చేయాలని తెలుగుదేశం కౌన్సిలర్లు పట్టుపట్టగా, దీనికి చైర్మన్ శ్రీ ప్రసాదరాజు నిరాకరించాడు. కాంగ్రెస్ కౌన్సిలర్ల వెంట సంబంధంలేని వ్యక్తులు సమావేశానికి రావడాన్నికూడా తె.దే. కౌన్సిలర్లు విమర్శించాడు.

పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది నియమకాలకు సంబంధించిన ప్రతిపాదన ప్రవేశపెట్టిన సందర్భంలో ప్రస్తుతానికి నియామకాలు చేయవద్దని, పట్టణ పారిశుధ్య పరిస్థితి సరిగాలేక పోవడానికి కారణం సిబ్బంది కొరతయే అయినప్పటికీ, కావలసిన సిబ్బంది సంఖ్య చాలా ఎక్కువ అయినందున అన్ని నియామకాలను ఒకేసారి చేయాలని, వంతులవారీగా నియామకాలు చేయరాదని కౌన్సిలర్లు తమ అభిప్రాయం వెల్లడించారు.

అయితే ప్రస్తుత నియామకాలు సంబంధిత ఉద్యోగులు ఆకస్మాత్తుగా మరణించినందున, మునిసిపల్ ఉద్యోగుల కుటుంబాల వారికి సహాయపడే ఉద్దేశంతో చేస్తున్నామని చైర్మన్ తెలియ చేయగా, సమావేశం ఈతీర్మానాన్ని ఆమోదించింది.

ఉద్యోగాల భర్తీపై విధించిన ఆంక్షలు తొలగించాలని కోడుతూ త్వరలో ఎ.పి. మునిసిపల్ ఛాంబర్స్ కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని చైర్మన్ శ్రీ ప్రసాదరాజు తెలిపారు. పట్టణపారిశుధ్య విషయంలో అధికారులు శ్రద్ధ వహించడం లేదని కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు.

తమ తమ వార్డుల విషయమై సంబంధిత కౌన్సిలర్లు శ్రద్ధవహించి కలిసికట్టుగా సమస్యను ఎదుర్కోవాలని శ్రీ ప్రసాదరాజు కోరగా, తమకు తెలుపకుండానే తమ వార్డులను సందర్శించడం కలిసికట్టుగా పనిచేయడంలో భాగమేనా అని తెలుగుదేశం కౌన్సిలర్లు ప్రశ్నించారు.

కౌన్సిలర్ల దరఖాస్తులు సమోదుచేయడానికి ఫిర్యాదు పుస్తకాన్ని ఏర్పాటు చేస్తామని, వారి ఫిర్యాదులపై మూడు రోజులలోగా తగిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలుపగా, కౌన్సిలర్ల విజ్ఞప్తులను చైర్మన్‌తో చర్చించే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీ మోహన్‌రెడ్డి కోరాడు. (కం)

తాడిపత్రికో-ఆపరేటివ్ టౌన్ బాంక్ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ ఎ. హకీం అబ్దుల్ సత్తార్

వచ్చే నెలారంభంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22:

రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ, ఆర్థిక పరిస్థితిని సమీక్షించడానికి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం వచ్చేనెల 2, 3 తేదీలలో నగరంలో జరగనున్నది. రాష్ట్రంలో పార్టీ పక్షత్వం సంస్థాగత విషయాలను చర్చించడంతో పాటు భవిష్యత్ కార్యక్రమాలను ఈ సమావేశంలో ఖరారు చేస్తామని బి.జె.పి రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆగస్టు 2,3 తేదీలలో రాష్ట్ర శాఖ అధ్యక్షుడుశ్రీబంగారులక్ష్మణ్ అధ్యక్షతన రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశం రెండురోజులపాటు జరుగుతుందని ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మహిళావిభాగం, వివిధ విభాగాలకన్వీనర్లు భారతీయ యువమోర్చా రాష్ట్రశాఖ అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి పాల్గొంటారని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దత్తాత్రేయ ఈ ప్రకటనలో తెలిపాడు.

భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షులు శ్రీయుతులు సుందర్‌సింగ్ భండారీ, జానాకృష్ణమూర్తి ప్రభృతులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ సమావేశానికి హాజరవుతారని ఈ ప్రకటనలో శ్రీదత్తాత్రేయ వివరించాడు.

హరిజనులపై దాడిచేసిన నిందితులను వెంటనే అరెస్టుచేయాలని ఈ గ్రామంలో హరిజనులకు రక్షణ భద్రతా కల్పించాలని బి.జె.పి. రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ ఈ నెల 22వ తేదిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావుకు సమర్పించిన నివేదికలో కోరాడు.

ఈ విషయంలో హరిజనులలో విశ్వాసం రెండువర్గాలలో సామరస్యం పెంపొందడానికి పూర్తిగా పోలీసులపైనే ఆధారపడకుండా వివిధ రాజకీయ పార్టీలు సాంఘిక సంస్థల సహకారాన్ని తీసుకోవాలని శ్రీ బండారుదత్తాత్రేయ ముఖ్యమంత్రికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో విజ్ఞప్తి చేశారు.

కులపరమైన ఉద్రిక్తతలను సడలించడానికి భవిష్యత్‌లో ఘర్షణలు జరగకుండా ఉండేందుకు వివిధవర్గాల మధ్య శాంతి సామరస్యాలు పెంపొందించడానికి అవసరమైన హామీలను అన్వేషించడానికి అఖిలపక్షసమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ దత్తాత్రేయముఖ్యమంత్రిని ఈ విజ్ఞాపన పత్రంలో కోరారు.

పార్టీ రాష్ట్రశాఖ కార్యదర్శి డాక్టర్ ఎం.డి. రామారావుతో పాటు తాను ఈ నెల 19వతేదీన నీడుకొండ గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించి పరిస్థితిని అవగాహనచేసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపాడు.

29 న టీచర్ల పికెటింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 22 :

సొంత రెవెన్యూ డివిజన్ నుంచి మరో డివిజన్‌కు టీచర్లను బదిలీచేసే నెం. 370 ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించకపోవటం పట్ల నిరసన తెలుపుతూ ఈనెల 29న సచివాలయం ముందు పికెటింగ్ జరపటానికి ఆం, ప్ర. ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నిర్ణయించింది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరాజు ఒక పత్రికా ప్రకటనలోపై విషయాన్ని వెల్లడించారు. ఇదే విధంగా అన్ని జిల్లా పరిషత్తు కార్యాలయాల ఎదుట ఈనెల 27న పికెటింగుల్ని జరపమనికూడా ఆయనటీచర్లను కోరారు.

వామపక్ష ప్రజాస్వామ్యమే కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం

ఆదోని, జులై 22 :

వామపక్ష ప్రజాస్వామ్యమే కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయమని సి.పి.ఐ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం పరిస్థితులు అస్తవ్యస్తంగా వున్నాయని, పెట్టుబడిదారుల వర్గంగా వుందని. కాంగ్రెస్ పతనావస్థకు చేరుకొన్నదని హిందీ మాట్లాడే ప్రాంతాలన్ని కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వున్నాయని, శ్రీ రాజీవ్‌గాంధి ప్రజలను ఆకర్షించక పోవటాన్ని సంపాదించుకొనే స్థోమత కోల్పోయారని అన్నాడు.

ప్రతిపక్షం ఐక్యత గురించి ప్రస్తావిస్తూ, అందులో హరికవిప్లవం పార్టీ నేషనల్సు, వదేశాంగనీతి ప్రస్తావన లెనందున ఉభయ కమ్యూనిస్టు పార్టీలు దానిని వ్యతిరేకించడం జరిగిందని అన్నారు. రష్యాతో మైత్రిని గురించి మాట్లాడుతూ, భారత దేశానికి రష్యాతో మైత్రి తప్పని సరని ఆయన అన్నాడు.

కాంగ్రెసు సంస్థలో కొద్దిసంవత్సరాల నుండి సంస్థాగత ఎన్నికలు లేవని అన్నారు. తెలుగు దేశం పార్టీ కూడా కాంగ్రెసు అడుగుజాడలలో నడుస్తోందని ఆయన విమర్శించాడు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పార్లమెంటరీ వ్యవస్థ పరిరక్షణకు కంకణం కట్టుకొన్నదని.ప్రస్తుతం రాజకీయాలలో అస్థిరత నెలకొన్నదని ఆయన అన్నాడు.

అస్సాం ప్రజల ఉద్యమాన్ని సమర్థిస్తూ ఈశాన్య ప్రాంతం నిర్లక్ష్యం చేయబడిందని, పారిశ్రామిక అభివృద్ధికుంటుబడిందని ఆయన అన్నాడు.

రాష్ట్ర సి.పి.ఐ కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రివర్గంనుంచి శ్రీ శివప్రసాద్ శ్రీ శివారెడ్డిని తొలగించాలని కోరినట్లు తెలిపాడు, విద్య వైద్య రంగాలలో ప్రవేటు యాజమాన్యాన్ని నిరసించాడు. ఉపాధ్యాయుల సమస్యను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించలేదన్నారు,

యన్.టి.ఆర్ హయాంలో అక్కడికక్కడే పరిష్కరించవలసిన సమస్యలో కూడ న్యాయ విచారణకు అదేశించడం దానిపలితాలు తారుమారవుతున్నాయని ఆయన విమర్శించాడు. హెల్మెట్ల విషయం ఐచ్ఛికంగా వుండాలని, బలవంతం కూడదన్నాడు. నీటి తీరువా ప్రతిఘటించామని, ఇప్పుడు ప్రవేశపెట్టిన నీటితీరువా మరింత ప్రమాదమని ప్రజలకు అర్థమవుతున్నదనిఅన్నారు. విద్యుత్ రేట్లు పెంపు, కొన్నివస్తువులపై టాక్సుహెచ్చింపు ప్రజలకు భారంగా వుందనిఅన్నారు. 2 సంవత్సరకాలంలో 550 కోట్ల పన్నులు విధించడం జరిగిందని, మరో రు. 50కోట్లపన్నులు విధించే అవకాశ ముందని ఆయన అన్నారు. క్రమబద్ధమైన ప్రజాస్వామ్యయుతమైన యన్టీఆర్ శత్రువులుగా భావిస్తున్నారని, ప్రతిపక్షవ్యతిరేక చర్యలవలన కమ్యూనిస్టులు యన్టీఆర్‌కు దూరమైనట్లు ఆయన చెప్పారు. ప్రవేశపన్నును తాము వ్యతిరేకిస్తున్నట్లు జవుళి వర్తకుల ఉద్యమాన్ని తాము బలపరుస్తున్నట్లు రాష్ట్ర సి.పి.ఐ కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాద్ విలేకరులతో చెప్పాడు,

జిల్లా కార్యదర్శి శ్రీచదువులరామయ్య కూడ చర్చలో పాల్గొన్నారు. (కం)

తెలంగాణా ఎన్జీవోల అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22 :

నగరంలోని శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు చీఫ్‌ఇంజినీర్ కార్యాలయంలో తెలంగాణా జిల్లాలోని ఇతరకార్యాలయాలకు చెందిన 8 మంది యు.డి క్లర్కులను సూపరింటెండెంట్లుగా నియమించారనీ, తద్వారా చాలా అన్యాయం జరిగినట్లుగా తాము భావిస్తున్నామని తెలంగాణా ఎన్జీవోల సంఘం నగరశాఖ కార్యదర్శి శ్రీ జి. ముత్యాలు తెలిపారు.

ఈ చర్య కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోని సిబ్బంది కనీస విద్యార్హతలేని ఆ సూపరింటెండెంట్ల పద్ధగుమాస్తాలుగా పని చేయాల్సివస్తున్నదని శ్రీ ముత్యాలు పేర్కొంటూ తక్షణమే వారిని వారివారి సొంత కార్యాలయాలకు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరాడు.

నీడుకొండ నిందితుల అరెస్టుకు వినతి

గుంటూరుజిల్లా నీడుకొండగ్రామంలో హరిజనులపై దాడిచేసిన నిందితులను వెంటనే అరెస్టుచేయాలని ఈ గ్రామంలో హరిజనులకు రక్షణ భద్రతా కల్పించాలని బి.జె.పి. రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ ఈ నెల 22వ తేదిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావుకు సమర్పించిన నివేదికలో కోరాడు.

ఈ విషయంలో హరిజనులలో విశ్వాసం రెండువర్గాలలో సామరస్యం పెంపొందడానికి పూర్తిగా పోలీసులపైనే ఆధారపడకుండా వివిధ రాజకీయ పార్టీలు సాంఘిక సంస్థల సహకారాన్ని తీసుకోవాలని శ్రీ బండారుదత్తాత్రేయ ముఖ్యమంత్రికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో విజ్ఞప్తి చేశారు.

కులపరమైన ఉద్రిక్తతలను సడలించడానికి భవిష్యత్‌లో ఘర్షణలు జరగకుండా ఉండేందుకు వివిధవర్గాల మధ్య శాంతి సామరస్యాలు పెంపొందించడానికి అవసరమైన హామీలను అన్వేషించడానికి అఖిలపక్షసమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ దత్తాత్రేయముఖ్యమంత్రిని ఈ విజ్ఞాపన పత్రంలో కోరారు.

పార్టీ రాష్ట్రశాఖ కార్యదర్శి డాక్టర్ ఎం.డి. రామారావుతో పాటు తాను ఈ నెల 19వతేదీన నీడుకొండ గ్రామాన్ని సందర్శించి బాధితులను

కాశ్మీర్‌పై పాకిస్తాన్‌కు హక్కువుంది: జియా

ఇస్లామాబాద్, జులై 22 :

కాశ్మీర్‌పై తమకు హక్కుఉందని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియా వునడబ్బాటించారు. తాము యీ సమస్యకు రాజకీయ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నాడు.



షేక్ షావలి మృతి

అనంతపురం, జులై 22 :

అనంతపురం జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ సభ్యుడు, అరబిక్, పారశీక, ఉర్దూ పండితుడు శ్రీ హజ్రత్‌వైషేక్ షావలి యిటువల మరణించాడు.

ఉర్దూభాషా ప్రచారం, వక్ఫ్ఆస్తుల పరిరక్షణ విషయాలలో యీ జిల్లాలో ఆయన సేవలను పలువురు ప్రశంసించారు. జిల్లా ముస్లిం పండితులలో సెక్యులర్ భావాలకు ప్రసిద్ధి పొందిన శ్రీ షావలి ముస్లిం సంప్రదాయంలోని బహు భార్యా తత్వాన్ని ఖండించారని జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్షుడు ప్రశంసించారు. శ్రీ షావలి వయస్సు 73 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఆరుగురు కుమారులు, అయిదుగురు కుమార్తెలు వున్నారు. (వి)

కడప డి. సి. సి. బాంకు అధ్యక్ష పదవి తె. దే. కైవసం

కడప, జులై 22 :

జిల్లా సహకార కేంద్ర బాంకు అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులు రెండూ తెలుగుదేశం పార్టీకి దక్కాయి. పాలక వర్గంలో పార్టీకి మెజారిటీవున్నది. అధ్యక్షులుగా శ్రీ ఎన్. నరసింహారెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ రాచలింగనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

ఈ నెల 9న ఎన్నికలు జరిగాయి. కాని హైకోర్టు తీర్పు మూలంగా లెక్కించడం శాస్త్రీకంగా నిలిపివేశారు. ఫలితాలునిన్నటే ప్రకటించారు. తె.దే పార్టీవారు 19 మంది ఇం.కాంవారు యిద్దరు ఎన్నికైనారు.

నీరు వాడితే జైలు శిక్ష

కె.సి. కెనాల్ పరిధిలో అనుమతి పొందిన రైతులుతప్ప, ఇతరులెవరైనా అక్రమంగా నీరువాడితే వారికి శిక్షలు విధిస్తామని కడపజిల్లా కలెక్టరు శ్రీమతి చందనాఖాన్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ ఆయకట్టు ప్రాంత అభివృద్ధిచట్టం 1984క్రింద అక్రమ వ్యవసాయదారులను మూడునెలల జైలు శిక్ష, రు.500 జరిమానా విధిస్తామని అన్నారు.

శింగనమల విండో అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ మూరాల అంజనిరెడ్డి (కాంగ్రెస్)

తె.దే. మార్క్సిస్టు కార్యకర్తల మధ్య కొట్లాట : తె.దే. నాయకుని కాళ్ళు నరికివేత

సూర్యాపేట, జులై 22 :

మోతే మండలంలోని శిరికొండ గ్రామంలో తె. దే. మార్క్సిస్టు పార్టీ కార్యకర్తల మధ్య శనివారం రాత్రి జరిగిన కొట్లాటలో తె.దే నాయకుడైన శ్రీశంకర్‌రెడ్డి రెండుకాళ్ళను సి.పి.ఎం వారు నరికివేశారు. శంకర్‌రెడ్డి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నందున ఆయనను హైదరాబాద్‌లోని ఉస్మానియాకు తరలించారు.

ఈ ఘర్షణలకు సంబంధించి 16 మంది సి.పి.ఎం కార్యకర్తలపై మోతే పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరత్నం కేసునమోదు చేశారు.

సూర్యాపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీవి.వెంకయ్యదర్యాప్తు జరుపుతున్నారు

అసలు సూర్యాపేట, తుంగతుర్తి తాలూకాలలో సి.పి.ఎం. తె. దే. పార్టీల మధ్య సభ్యత కుదరక ఘర్షణలు జరుగుతున్నాయి. ఇందుకు దాహరణగా మొన్న జరిగిన సింగల్‌విండోలో గాదిరెడ్డి గూడెం సొసైటీకి తె. దే అభ్యర్థి శ్రీగింజలనారాయణరెడ్డి పోటీ చేయగా సి.పి.ఎం. అభిమాని శ్రీ కాంతయ్య పోటీ చేయడం తె.దేపార్టీస్థానంపదవ్య సభ్యత లేనందుకు నిదర్శనంగా పేర్కొనవచ్చు.

అదే విధంగా అనపల్లి మండలం నుండి సి.పి.ఎంకు కేటాయించిన మండలం సీటును తె.దే. చదువెంకట శ్రీ తిరుమలరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి సి.పి.ఎం అభ్యర్థిని ఓడించేందుకు ప్రయత్నించాడు. అదే తిరుమలరావు తరోజు తిమ్మాపురం సింగల్ విండోకు పోటీ చేయగా తె.దే. పార్టీ వారు సస్పెండ్ చేయబడిన శ్రీ తిరుమలరావును బలపరిచారు. శిరికొండ గ్రామంలో శ్రీ శంకర్‌రెడ్డి తె.దే సింగల్ విండో ఎన్నికలలో తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వలేదని ఆరోపణ చేస్తూ ఎన్నికల తరువాత కక్ష తీర్చుకునేందుకు ఈ దాడి జరిగినట్లు భావించవచ్చు. మొత్తానికి సూర్యాపేట,సుంగుర్తి తాలూకాలో పొద్దు కుచరక ఘర్షణలకు దిగుతూ అసుపత్రుల పాలవుతున్నారు. (కం)

శింగనమల మండల విండో డైరెక్టర్లు

శింగనమల, జులై 22 :

శింగనమల మండలంలోనిశింగనమల సోదనపల్లి విండోలకు క్రిందివారు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

శింగనమల విండో అధ్యక్షులుగా శ్రీ మారాలఅంజనిరెడ్డి(కాం)ఎన్నికయ్యారు డైరెక్టర్లుగా శ్రీయుతులు హనుమంతరెడ్డి (నాగులగుడ్డం) మస్తాన్ (రోలూడు) ఎర్రప్ప (బండమీదపల్లి) కె.కాటమయ్య (గురుగుంట్ల)వెంకటనుబయ్య(పెరవలి) పెద్దసుంకన్న (శింగనమల) బి. గంపయ్య(శింగనమల) కె.ఆంజనేయులు (శింగనమల)



విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డువాడు "వసుధ, అనివాయువుల" సంస్థకి నిర్మించిన ఆఫ్‌షోర్ ఫ్లాట్‌ఫారం "బాంబే"పైకి ఎక్కించి, బొంబాయివద్ద "బాంబే హై"కి పంపడానికి సిద్ధం చేస్తున్నారు.

ఆదోని డివిజన్ ప్రభుత్వహాస్టళ్ళకువిద్యార్థులఎంపిక

ఆదోని, జులై 22:

ఆదోని డివిజనులోని ఆదోని, ఆలూరు, యమ్మిగనూరు, పత్తికొండ మండలం ప్రభుత్వ హాస్టళ్ళకు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. అర్బన్ శ్రీ వి. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించిన సమావేశానికి వివిధ మండలాల అధ్యక్షులు, కర్నూలు పార్లమెంటు సభ్యులు డిప్యూటీకలెక్టరు శ్రీ వెంకటేశ్వర్లు, జిల్లా ట్రైబల్ సంక్షేమ అధికారి శ్రీ వి. రామమూర్తి, ఆదోని యం.ఆర్.హో శ్రీ నాగస్వామి రావు హాజరయ్యారు.

నందవరం బాలుర బి.సి. వసతి గృహంలో 9 ఖాళీలుండగా 25 దరఖాస్తులు అందాయి. అందుకు బి.సి.లను ఎంపిక చేయడం జరిగింది. బాలుర యస్.సి హాస్టలులోని 25 ఖాళీలకు 27 దరఖాస్తులు రాగా, 20 యస్.యస్.టి.లను ఈ.బి.సిని ఎంపికచేసి 3 సీట్లు ఖాళీగా వుంచారు.

నాగలదిన్నె యస్.సి హాస్టలులోని 12 ఖాళీలకు 26 దరఖాస్తులువచ్చాయి. 11 యస్.సి.లను, 1 యస్.టిని ఎంపిక చేయడం జరిగింది.

కోసిగి యస్.సి బాలుర హాస్టలులో 33 ఖాళీలకు, 26 యస్.సి.లను, 3 బి.సి.లను, 1 ఈ.బి.సిని ఎంపిక చేసి 3 ఖాళీలను ఉంచారు. బి.సి హాస్టలులోని 19 ఖాళీలకు 43 దరఖాస్తులు వచ్చాయి. అందులో 11 యల్.బి.సి వారిని సెలెక్ట్‌చేసి, యస్.సి, యస్.టిల దరఖాస్తులు రానట్లు తెలిసింది.

యమ్మిగనూరు బాలుర హాస్టళ్ళలో బి.సి.లు ఖాళీలులేనందున సెలెక్షనుజరుగలేదు. కాని బాలికల యస్.సి వసతి గృహంలో 23 ఖాళీలకు 86 దరఖాస్తులు వచ్చినట్లు 20 యస్.సి, 1 యల్.బి.సి, 2 ఈ.బి.సిని ఎంపిక చేయడం జరిగింది. బాలుర యస్.సి వసతి గృహంలో 47 ఖాళీలకు 34 యస్.సి.లను, 1 యస్.టి, 3యల్.బి.సి ఎంపికచేసి 9 ఖాళీలనుంచాడు.

మంత్రాలయ బాలుర బి.సి హాస్టలులోని 4 ఖాళీలకు 4 యల్.బి.సి.లను సెలెక్ట్ చేయడంజరిగింది.

పెద్దకడబూరు బాలుర బి.సి.హాస్టలులోని 8 ఖాళీలకు 50 దరఖాస్తులు రాగా, 6 బి.సి.లను, 1 యస్.సినిఎన్నికచేసి, 1 ఖాళీగావుంచాడు.

ఆదోని బాలికల యస్.సి హాస్టలులో 20 ఖాళీలకు 27 దరఖాస్తులు రాగా యస్.సి 18, యస్.టి 1, బి.సి. 2 ఎంపిక చేశారు.

ఆదోని బి.సి హాస్టలు (బాలురు)లో 34 ఖాళీలకు 58 దరఖాస్తులు రాగా యల్.బి.సి 1, యల్.సి 1, యస్.టి 1, హరిజన కన్వర్టు 1, ఈ బి.సి.కి 1 ఎంపికయ్యాడు.

ఆదోని యస్.సిబాలుర గృహంలోని 32 ఖాళీలకు 26దరకాస్తులు వచ్చాయి. యస్.సి 23, యస్.టి 2. హరిజన కన్వర్టు 1 ఎంపిక చేశారు.

కౌతాళం బి.సిబాలుర వసతిగృహంలోని 20 ఖాళీలకు 42 దరకాస్తులు రాగా, 11 యల్.బి.సి, యస్.సి, యస్.టి. ఈ.బి.సి, హరిజన కన్వర్టు నుంచి ఒక్కొక్కరిని ఎంపికచేశారు.

గూళ్యం బి.సి బాలుర హాస్టలులోని 26 ఖాళీలకు 32 దరకాస్తులువచ్చాయి 14 బి.సి.లను, ఎంపిక చేసి మిగిలినవి ఖాళీగా వుంచాడు.

చిన్నహోతూరు బి.సి బాలుర వసతి గృహంలోని 35 ఖాళీలకు 33 దరఖాస్తులు వచ్చాయి. యస్.సి 1. యల్.బి.సి 5, ఈ.బి.సి 2 ఎంపికచేసి మిగిలినవి ఖాళీగా వుంచాడు.

అర్బన్ గేరి బాలుర యస్.సి వసతి గృహంలో 33 ఖాళీలకు 17 దరఖాస్తులు వచ్చాయి. 9 యస్.సి, 7 యల్.బి.సి.లను ఎంపిక చేసి 1 ఖాళీగా వుంచారు.

జొహరాపురం యస్.సి హాస్టలులోని 19 ఖాళీలకు సమాన సంఖ్యలో దరఖాస్తులువచ్చాయి. యస్.సి 15 బిసి 2 సెలెక్టుచేసి 2 ఖాళీలుంచారు.

అస్పరి యస్.సి హాస్టలులో 16 దరఖాస్తులు 20 ఖాళీలు వచ్చాయి. యస్.సి 6, యల్.బి.సి 1 సెలెక్టుచేసి మిగిలినవి ఖాళీగా వుంచారు.

ఆలూరు బాలికల యస్.సి హాస్టలులో 19 ఖాళీలుగాను 27 దరఖాస్తులురాగా, యస్.సి 10, యస్.టి 2. ఈ.బి.సి 2, యల్.బి.సి 1 ఎంపిక చేశారు. బాలుర వసతిగృహంలోని 32 ఖాళీలకు 27 దరఖాస్తులు వచ్చాయి, యస్.సి 23, బి.సి 3, ఈ.బి.సి 1ఫెలెక్ట్ చేశారు. యస్.టి బాలుర హాస్టలులోని 25 ఖాళీలకు 46 దరఖాస్తులువచ్చాయి. యస్.టి 21, బి.సి 1, ఓ.సి.బి3సెలెక్ట అయ్యాడు. బి.సి బాలుర హాస్టలులోని 19 ఖాళీలకు 48 దరఖాస్తులువచ్చాయి. బి.సి.లు 14, ఈ.బి.సి, యస్.టి చేరి రెండు, యస్.సికి 1 సెలెక్టుచేశారు.

పిరూరు యస్.సి హాస్టలుర హాస్టలులోని 34 ఖాళీలకు 10 దరఖాస్తులు రాగా, యస్.సి 6, యల్.బి.సి 4 ఎంపిక అయ్యారు.

నేమకల్లు యస్.టి బాలుర హాస్టలులోని 15 ఖాళీలకు 28 దరఖాస్తులు రాగా, యస్.టి 15, యస్.సి 4 ఎంపిక చేశారు.

పత్తికొండ బిసి బాలుర గృహానికి 10 ఖాళీలుగాను 28 దరఖాస్తులు వచ్చాయి. బి.సి.లు8, ఈ.బి.సి.లు 2సెలెక్ట్ అయ్యారు.

పెద్దహుల్తిలోని బిసి హాస్టలులోని 26 ఖాళీలకు 37 దరఖాస్తులువచ్చాయి. యల్.బి.సి 20, యస్.సి 2, యస్.టి1, ఈ.బి.సి 2 సెలెక్టుచేశారు.

బనగానపల్లి యస్.సి బాలుర హాస్టలుకు 40 ఖాళీలు 43 దరఖాస్తులు రాగా, యస్.సి 11, యస్.టి 1, ఈ.బి.సి 2 సెలెక్టుచేసి మిగిలినవి ఖాళీగా వుంచారు.

నందికొట్కూరు యస్.సి బాలుర హాస్టలుకు 40 ఖాళీలు 43 దరఖాస్తులు రాగా, యస్.సి 11, యస్.టి 1, ఈ.బి.సి 2 సెలెక్టుచేసి మిగిలినవి ఖాళీగా వుంచారు.

నందికొట్కూరు యస్.సి హాస్టలులోని 30 ఖాళీలకు 15 దరఖాస్తులు వచ్చాయి. యస్.సి 1, యస్.టి 6, యల్.బి.సి 1 సెలెక్టు చేశారు. యస్.సి, యస్.టిల నుండి ఎక్కువ దరఖాస్తులు లేనట్లు తెలిసింది.

సుమారు 5 కి.మీ దూరం నుంచి వచ్చేవారికి, తల్లిదండ్రులు అదాయం రు. 12000 పుండి, ప్రతిభకల వారికి, హాస్టలులో అడ్మిషను ఇవ్వడం జరిగిందని అర్డీవో శ్రీ వి. లక్ష్మీనారాయణ తెలిపారు. (కం)

వెన్నెముకనొప్పా ? కండరాల ఒత్తిడి తగ్గించండి

స్వల్పంగా వెన్నెముక నొప్పికి 80శాతం కేసులలో కండరాల ఒత్తిడి తగ్గితే కారణ మంటున్నారు. కాగా మిగిలిన శాతం అవయవాల లోపం కావచ్చునట.

గ్వాలియర్‌లోని లక్ష్మీబాయ్ నేషనల్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు చెందిన ప్రొ॥ ఎస్. ఎస్. మాల్, డా॥ ఏ. కె. పాండే జరిపిన పరిశోధనలో ఈ విషయం వెల్లడయ్యింది. పశ్చిమ ప్రాంతంలో దీర్ఘకాలమైనా, తిరిగి తిరిగి వచ్చే ఈ వెన్నెముక నొప్పి పెద్ద అవ్యవస్థ తయ్యిందని ఆ పరిశీలన తెలిపింది.

అథ్లెటిక్స్‌లో ఎప్పుడూ కూర్చుని ఉండే వారిలో బలహీనమైన పొత్తికడుపు కల్గిన వారు స్వల్ప వెన్నుపూస నొప్పికి లోనవుతున్నారు. క్రీడలకు, అథ్లెటిక్స్‌కు విస్తృతంగా శిక్షణ ఇచ్చేటప్పుడు, పొత్తికడుపును నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా స్వల్పంగా వెన్నెముక నొప్పి వెంట వస్తుంది.

వెనుక భాగంలో తీవ్రమైనఒత్తిడి వల్ల అత్యధిక భాగం వెన్నెముక నొప్పులు సంభవిస్తున్నట్లు విశ్లేషణలు తెలుపుతున్నాయి. ఈ ఒత్తిడి సహజంగా వెయిట్ లిఫ్టింగ్, బాలీబాల్, టెన్నిస్, డిస్కస్ మరియు హేమర్ త్రోల వల్ల సంభవిస్తుంది.

అనగనగనగా పోరాటాలలో
ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసే
సాహసోపేతమైన చిత్రం !

నేడే విడుదల !

కిషోర్ 70 ఎంఎం

రోజూ 4 ఆటలు
1-30 4-00 7-00 10-00

సంగీత్ 70 ఎం ఎం
రోజూ 2ఆటలుమా॥12-00&2-00గం

ఏ వయసు వారికైనా ఆనందాన్నిచ్చే చిత్రం !

అత్యంత రద్దీగా అడ్వాన్స్ బుకింగ్ జరుగుతున్నది. నిరాశపడకుండా ముందుగా బుక్ చేసికొనండి.

ఉ 11 గం. నుండి 1 గం. & సా. 4 గం. నుండి 6 గం.

విప్లవాత్మక చిత్రం సాధించింది అఖండ విజయం! గాంధార

వైహరికృష్ణ సారథ్యంలో
కృష్ణచిత్ర హైదరాబాద్

ఇదా ప్రపంచం

3 ఏప్రిల్

SREE PUBS.

ముత్యాలసుబ్బయ్య
వై.అనిల్‌బాబు

కొత్తపోకడలతో చక్రవర్తి * యం.వి.యస్.హరనాథరావు * ఆర్.రామారావు * గౌతంరాజు

సత్యమూవీక్రియేషన్స్

నేడే విడుదల!
ఉదయం ఆటతోప్రారంభం.

అక్షింతలు

కె.వి.వి.సత్యనారాయణ

మాట

K.V.మహాదేవన్
P.లక్ష్మణ్
K.వీణ్
త్రయం
వేటూరి

26న గోరా వర్ధంతి

హైదరాబాద్, జులై 22

గోరా గారి వర్ధంతి సందర్భంగా ఈనెల 26న విజయవాడ నాస్తిక కేంద్రంలో జరుగబోతున్న కులాంతర మతాంతర వివాహ దంపతుల మహాసభలో కులాంతర మతాంతరవివాహాలు చేసుకొన్నవారు అధికసంఖ్యలోపాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ కుల నిర్మూలన సంఘప్రధానకార్యదర్శి శ్రీ వి. నాగేశ్వర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేస్తున్నారు.

కులతత్వం, మతతత్వం ఒక ఉన్మాదంగా మారి సాంఘిక జీవితం దుర్భరంగా కలుషితమై పోతున్న ఈ సమయంలోకులాంతర వివాహాలు చేసుకొన్నవారు సంఘటిత శక్తిగా రూపొంది సామాజిక విప్లవాన్ని విజయవంతం చేయాలనీ విజయవాడలో జరుగబోతున్న సభలు అందుకు దోహదకరాయని శ్రీ నాగేశ్వర్ పేర్కొన్నారు.

వ్యోమ నౌక ప్రయోగం

మాస్కో, జులై 22:

సోవియట్ మధ్య ఆసియాలో బైకనూరు ప్రయోగ కేంద్రం నుంచి ముగ్గురు వ్యోమగాములు నేడు అంతరిక్ష యాత్రకు బయలుదేరారు. వారిలో ఒక సిరియన్ వున్నారు. అతని పేరు మహమద్‌ఫారిస్, వయసు 37 ఏండ్లు. ఈ ముగ్గురు మీర్!' అంతరిక్ష కేంద్రానికి చేరుకుంటారు.

1984ఏప్రిల్‌లో ఒక భారతీయుడు రష్యన్ వ్యోమగాములతో పాటు అంతరిక్ష యాత్ర సాగించాడు. ఆనిదవ మళ్ళీ ఒక విదేశీయుడు రష్యన్లతో కలసి ప్రయాణం సాగించడం యిదే ప్రథమం. జులై 30వరకు యీయాత్ర సాగుతుంది. ఇది 12వ సోవియట్ అంతరిక్షయాత్ర.



సార్ ! నాకు 34 మార్కులు వచ్చాయి. ఒక్క మార్కు కలిపారంటే 35 మార్కులౌతాయి. నేను పాసవుతాను. జీవితాంతం మీపేర చెక్క భజన చేస్తానుసార్! లేకపోతే పైనుంచి దూకేస్తాను!! ఇక్కడ్నించి దూకానంటే ఛస్తాను! నేను చచ్చానంటే నా పేరు పేపర్లో పడుతుంది! నా పేరుతోపాటు ఈ కాలేజి పేరు కూడా పేపర్లో వస్తుంది...దాంతో... ఈ కాలేజి పరువుపోతుంది! పరువున్న ఏ తల్లితండ్రులూ పరువు పోయిన ఈ కాలేజీలో తమ పిల్లల్ని చేర్పించరు!దాంతో ఈకాలేజీ మూసెయ్యాల్సి వస్తుంది! తాళం వేసేయ్యాల్సివస్తుంది !

టి.సుబ్బరామిరెడ్డి సమర్పించు
మహేశ్వరిపరమేశ్వరిప్రొడక్షన్స్
లేత మనసులు
చూడండి!
పి.శశిభూషణ్ * కె.మురళీమోహనరావు
నవయుగ

అల్లు రామలింగయ్య సమర్పించు

చిరంజీవి నటించిన

నేడే విడుదల!
ఉదయం ఆటతో.....

గీతాఆర్ట్స్
వసీవాడి తేజా

జంధ్యాల చక్రవర్తి
లోకసింగ్ బాబూరావు

ఎ.కోదండరామిరెడ్డి
అల్లుఅరవింద్

రీజెంట్: నవయుగ కైలాస్: వెంకటకృష్ణ నెల్లూరు: కళికల పిక్చర్స్ గుంటూరు: శక్తి సాయి ఫిలింస్ కృష్ణ: శ్రీలక్ష్మి పిక్చర్స్ వెస్ట్: శ్రీ చిత్ర
కర్నూల్: శాంతి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ వైజాగ్: శ్రీ క్రాంతి పిక్చర్స్ ఒరిస్సా: వీరభద్ర పిక్చర్స్

గమనిక : సుదర్శన్ 70 ఎంఎం ఏ/సి, వెంకటాద్రి 70 ఎంఎం సత్యం మరియు జ్యోతి ఏ/సి లలో నేడు 5 ఆటలుకంపు.

24-7-87 శుక్రవారం నుండి

సుదర్శన్ 70 ఎంఎం ఏ/సి ప్రతి రోజు 4 ఆటలు — లత టాకీస్ ఏ/సి నాంపల్లి ప్రతి రోజు 4 ఆటలు — వెంకటాద్రి 70 ఎంఎం ఏ/సి దిల్‌సుఖ్‌నగర్ 9-00 11-45 3-00 6.45 9-45 — ప్రశాంత్ ఏ/సి సికింద్రాబాద్ 11.30 2.15 6.00 9-00

శ్రీరమణ ఏ/సి అంబర్‌పేట 11-00 2-15 6-00 9-00 — మీరా ఏ/సి కైరతాబాద్ 11-00 2-15 6-00 9-00 — షా థియేటర్ ఏ/సి హెచ్.ఎం.టి. రోడ్ 9-00 — ఆరాధన ఏ/సి తార్నాక

సత్యం 70 ఎంఎం ఏ/సి అమీర్‌పేట్ 9-00 11-45 3-00 6-45 9-45 — రామ్ థియేటర్ ఏ/సి లాలాపేట 11-45 3-00 6-45 9-45 — శ్రీదేవి ఏ/సి చిలకలగూడ

కుమార్ 70 ఎంఎం ఏ/సి కాచిగూడా రోజూ 2 ఆటలు ఉ. 10-30 గం.& మ. 1-30 — జ్యోతి ఏ/సి రామచంద్రాపురం — జెమిని ఏ/సి వరంగల్ — రాధిక ఏ/సి కరీంనగర్ — శ్రీదేవి ఏ/సి హనుమకొండ — వినోదా డీలక్స్ ఏ/సి ఖమ్మం — లలిత మహల్ ఏ/సి నిజామాబాద్

అడ్వాన్స్ బుకింగ్ : రోజూ సుదర్శన్ 70 ఎంఎం, శ్రీదేవి, శ్రీరమణ, అరాధన, కుమార్ 70 ఎంఎం లలో ఉ. 11 నుండి మ. 1 గం. వరకు & సా. 4 నుండి 5 గం. వరకు గలదు. ప్రభాంత్‌లో ఉ. 11 నుండి మ. 1 గం. వరకు గలదు. —వైఖరి : శ్రీ వెంకట కృష్ణ